శ్రీమదిన సుభద్రయ్యమ్మగారిచే
రచియింపఁబడిన

తెలుఁగుకావ్యములు.

౧ భాగము.

వారి మేనల్లుళ్ళయిన

శ్రీ రాజా గోడే నారాయణ

గజపతిరాయనింగారు సి. ఐ. ఇ.

వారివల్ల ఎడిట్ చేయఁబడి

శ్రీపరవస్తు శ్రీనివాస భట్టనాథాచార్య
లయ్యవారలుఁగారిచే

విశాఖపట్టణమున

ఆర్యవర ముద్రాశాలలో

అచ్చువేయింపఁబడి

ప్రకటింపఁబడియె.

1893.

Printed by G. V. Jagannadhacharier at the Aryavara Press, Vizagapatam. 1893

Preface.

At the present time Hindu Girls are taught their own language in schools especially opened for them and ladies in Zananas. Also some generous European Ladies take interest in teaching Fine Arts to them. Yet it is a well known fact that the Antahpuras have furnished, both in ancient and in modern times, women of learning, who were not only Poetesses and experts in Fine Arts, but skilled in gardening also, so as to rear a plant, to facilitate blossoming and fruit-bearing and lay out an Udyanavana (a pleasure garden). This we learn not only from the poetry of Kalidasa &c. but by the Telugu Poets flourished in the Augustan age of Telugu Literature at the time of the great Krishnadevaraya, whose own daughter Mohanangi was the author of a beautiful Poem "Marichiparinayamu". About a hundred years ago Mangalagiri in Kistna District produced a Poetess by name Tarigonda Venkamma who has composed two books called Rajayogasaramu and Venkatachalamahatmyamu. There are other works may be mentioned composed by Telugu Poetesses as Molliramayanamu by Molli.

In looking into my Library, I have come across a Book of Poems written on

Palm leaves composed by an old member of my family. This Lady Sri Madina Subhadrayyamma was the eldest daughter of my grandfather. She was born in 1781 and was the mother of the famous M. Jagga Rao on whom one of the first C. S. Is. was conferred by Her Majesty for his services as a Principal Sudder Amin. He was well known to many European gentlemen of note. Like the mother of Sir William Jones this lady had brought up her son and educated him. She was well known for good works of piety and benevolence. The Poems disclose a deep reverence in Vyshnava religion and in one of her Poems she delineates upon morality. We now publish a selection of her Poems as Part 1.

They may be read with benefit by her sisters in the Telugu Country and perhaps with interest by Europeans who love to read Telugu Poetry.

Vizagapatam.
1st December 1893. } G. N. Gujputee Rao.

అవతారిక.

ప్రకృతమందు హిందూబాలికలకు ప్రత్యేకముగా వారల నిమిత్తము స్థాపింపఁబడిన పాఠశాలలయందును రాణివాసపు యువతులకు అంతఃపురములందును స్వకీయ భాష గఱపఁ బడుచున్నది. ఉదారులగు కొందఱు యూరోపియను స్త్రీలు వారలకు లలితములగు శిల్పవిద్యలను గూడఁ బ్రేమతో నేర్పుచున్నారు. కవితాశక్తియు లలిత శిల్పకౌశలంబు నేకాక ఉద్యాన వనారోపణము భూరుహంబులఁ బెంచి పూపించుట ఫలింపఁజేయుట మున్నగు దోహదక్రియలు మొదలుగాఁగల వృక్షాయుర్వేద కృత్యములయందు నైపుణ్యంబునుగల విదుషులు పూర్వకాలమునుండి నేటికిని అంతఃపురములందుఁ గలిగియుండుటయెల్లరకుఁ దెల్లంబే. ఈయంశము కాళిదాసాదికృత ప్రబంధములవల్లనేకాక కృష్ణదేవమహారాయల యాంధ్రకావ్యోచ్ఛ్రయ కాలమందుఁ బ్రకాశించిన యాంధ్రకవుల ప్రబంధములవల్లనుగూడ మనకుఁ దెలియవచ్చుచున్నది. ఆరాయలయారసపుత్రి మోహనాంగియను నామె మరీచిపరిణయమను మనోజ్ఞమైన కావ్యమును రచియించె.

దరిదాపు నూఱు సంవత్సరములక్రింద కృష్ణాజిల్లాయందలి మంగళగిరియనుపురంబునందు తరిగొండ వెంకమ్మయనుపేరఁ బ్రసిద్ధురాలగువొక కవయిత్రి రాజయోగసారము వేంకటాచలమాహాత్మ్యము నను గ్రంథ ద్వయంబు రచియించె. మొల్లయనునాబిడచే మొల్లరామాయణము రచియింపఁబడె. ఈచొప్పునసాంధ్రకవయిత్రులచే రచియింపఁబడినగ్రంథములువిననయ్యెడు.

మద్గ్రంథసంభారమును పరిశీలించునపుడుమద్వంశ జాతయగు శ్రీ మదినె సుభద్రయ్యమ్మచే రచియింపఁబడిన కావ్యములు లిఖించియున్న తాళపత్రి పుస్తకము నాకుఁ గానంబడియెను. ఈమె నా పితామహుని జ్యేష్ఠదుహిత. ఈమె 1781వ సంవత్సరమందు జనించె. ప్రిన్సిపల్ సదరమీనుగానుండి రాజకీయ కార్య నిర్వాహమునకుఁగా మునుమున్న సి. ఎస్. ఐ. అను బిరుదాంకమును శ్రీ శ్రీ శ్రీ మహారాణీగారి వలనఁ బొందినవారిలో నొకరై ప్రసిద్ధికెక్కిన మదిన జగ్గారాయలవారికి తల్లి. ఈయన విఖ్యాతులైన యనేకులగు యూరోపియనుల పరిచయముగలిగి

యుండెను. సర్ విల్లియమ్ జోన్సు గారి తల్లివలె నీమె కుమారునిఁ బెంచి విద్య గఱపెను. ఈశ్వరభక్తిని పరోపకారమును బ్రకాశింపఁ జేయు సత్కార్యములచే నీమె ప్రసిద్ధి కెక్కెను. ఈమె రచియించిన కావ్యములచే నీమెకు వైష్ణవ మతమందు భక్త్యతిశయము గలిగి యున్నట్లు స్పష్టమగుచున్నది. ఈ ప్రబంధములలో నొకదానియందు నీతి సవిస్తరముగాఁ జెప్పంబడినది. ఆ కావ్యములలో నెంచి కొన్నిఁటి నిపుడు ప్రథమ భాగముగఁ బ్రకటింపుచున్నాము. ఇది యాంధ్రదేశ మందలి స్త్రీలకు ఆత్మార్థముగాను ఆంధ్రకావ్యములు చదువ నభిరుచిగల యూరోపియనులకు వినోదముగాను చదువ నుపయోగించును.

విశాఖపట్టణము.
విజయ సం॥ కార్తీక
బ॥ శుక్రవారము.

గోడే నారాయణ
గజపతిరాయఁడు.

CONTENTS.

విషయసూచిక.

శ్రీరస్తు

శ్రీరామదండకము.

SRI RAMA DANDAKAMU.

శ్రీమైథిలీచిత్త పంకేరుహేందిందిరా- చిత్త భూసుందరా- కోసలక్ష్మాపరీ పాలకా- సూర్యవంశాబ్ధి రాకా నిశా నాయకా- యార్య సత్సేవకా- భక్తనిర్వాణ సంధాయకా- వర్ధితానేక సంసేవకా- దైత్య గోత్రాటవీ పావకా- సత్య సంకల్పకా- నిత్య సంతోషకా- దోష నిర్మూలకా- దూషణోత్సారకా- దుష్టదోత్సారకా- ధర్మ సంస్థాపకా- ఘోరసంసార నిర్మోచకా- సర్వ లోకావళీ వ్యాపకా- శర్వపత్నీ శుభ ప్రాపకా- దేవతోద్దీపకా- భావజారాతి కోదండ విధ్వంసకా- తాపవిక్షేపకా- భూపః క్షేపకా- కుంభి సంరక్షకా- కుంభినీనాయకా- వేదసంచారకా- ఖేదనిర్భేదకా- మోహవిచ్ఛేదకా- శత్రుభిత్సాయకా- చంచరీ కాలకా- మంజు వాగ్జాలకా- కోసలాధీశ సత్పుత్రికాబాలకా- వాలిసంహారకా- వానరాధ్యక్ష చింతాసముత్సారకా- వైష్ణవోద్ధారకా- రామ- ధారాధరశ్యామ- త్వ

దివ్య చారిత్ర చిత్రప్రభావంబు వాగీశ నాగేశ
భూతేశ మానీశులైనట్టి నుతుల్ సేయఁగా లే
రు నాకుం దరంబా- మహాంతాపరాధున్-గడుం
జంచలాత్మున్- శుభాచార దూరున్- కృతార్యా
పకారున్- సదా ఘోరదోషున్- మహారోష- నై
నన్- భవద్దివ్యలీలల్ - సుధాసారముల్ - సర్వ
లోకార్తి సంహారముల్ - దీన మందారముల్ -
నారదవ్యాస సంగీతముల్ - లోక విఖ్యాతముల్ -
దుష్కృత ధ్వాంతమార్తాండ సాహస్రముల్ -
కృత్స్నదుష్కర్మ సంతాప సాహిత్యముల్ - దేవ
సంస్తుత్యముల్ - నిత్యముల్ - గాన- నామాన సా
మాజ్యంబునం బోచు మార్గంబునం బూని- నానేర్పు
చందంబుగా- సార సూనస్రుపస్మాలగా- మేలు
గా- దండకం బెంతయుం గూర్చి- త్వత్పాదపద్మం
బులర్పింతు- బ్రహ్మ ప్రసాదంబునన్ గర్వదుర్వా
రసంప్రాప్త-రావణాఖ్యుండునై- కుంభకర్ణుండు- నిం
ద్రారిముఖన్ సాధులన్ బాధనొందింపు చుండం
గ- నోర్వంగ శక్యంబు గాకున్న- నిర్జరుల్
పద్మజుం గూడి- క్షీరాబ్ధి తీరంబునుం జేరి- యిం
పారఁగా సన్నుతుల్ సల్పి-త్వత్పాద రాజీవము
ల్గాంచి- జోహారుగావించి- కీనాశ లోకేశు మ

ర్వర్తనాద్యంతముల్ దెల్పి - సప్తావకీనాజ్ఞగా -
పించియున్నంతలో - రాక్షసారాతులన్ ఖ్యాతులన్
సద్గుణోపేతులన్ లోకవిఖ్యాతులన్ బ్రోవఁ
గాఁబూని - నీ వాదశస్యందనాధీశుపూఁబోఁడిగ
ర్భంబునం బుట్టి - కైకేయి పుత్రుండు సౌమిత్రి
శత్రుఘ్నులుం గొల్వఁగా - బ్రహ్మచర్యాశ్రమం
బొంది - బాల్యోచిత క్రీడ గావింపుచుంచంగ -
గాధేయుఁ డేతెంచఁగా - రాఘవుం డేగి - యె
ప్పానికిన్ మ్రొక్కి రా - తోడ్తెచ్చి - సింహాసనంబిచ్చి -
సేవించి - పూజించి - నీవేమి గాంక్షింప త్వాత్వాం
ఛితార్థంబునర్పింతు నీకన్న - మోదంబు మీరం
గ - మత్తిన్నతం బాపి మన్నించి - కతుకకృతాతంక
ముం దీర్చి - నాజన్మముం బన్నగాఁ గావు రక్షిం
ప - నాదిత్యవంశాబ్ధి రాకాసుధాధామ సిన్ రా
మునింబంపవే - యుంచు బ్రార్థింపఁ - దద్ధారణీవ
ల్లభుండుల్లముల్ రుబ్బలన్ - డిల్లపాటొంది పెం
పెల్లిదాలం గనుం జెల్లఁగాఁ దల్లడంబందుచున్
రిచ్చపాటెచ్చఁగా - పె ల్లసిత్రాగ్నులం బుద్ధి -
సందేహముల్ ఖేదముల్ మోదమున్ దెంద
మొం లేవడిన్ సందడిం దొందరం బొందఁగా - హ
స్తముల్ ఫాల భాగంబునం జేర్చుచున్ - వీలు

గా గోలనాబాలుఁ డాలంబులోఁ బ్రోడగాఁ డె
న్నఁదగ్గాత్రియున్ దిట్టమై దట్టమై యొప్ప- దస్త్రో
పదేశంబులున్ తేవుగా- తీవిగా వైరుల౯ ఖం
డనోద్దండులన్ శూరులన్ వీకదై తేయుల౯ గె
ల్వఁగాఁ జాలునే- ఘోరబీరా సురా శాగముల్
గాంచి దాఁ బెగ్గిలున్ డింభకుండయ్యయో- పాయ
ము౯ బాయ నందాఁకనే డయ్యఁగా సంతసింగం
టి- హా- రాముఁడే జ్యేష్ఠుఁడు౯ రాముఁడే కీ
ర్తి విస్తీర్ణుఁడు౯- రాముఁడే శౌర్య సంపన్నుఁ
డు౯- రాముఁడే వంశ వర్ధిష్ణుఁడు౯- రాముఁ
డే దైవమున్- రాముఁడే జీవమున్- రాముఁడే
సర్వ- మీబాలచూడామణిన్ ఘోరదైత్యాజి
కిం బంచి యేలీల నేనోర్తు- నప్రాణముల్ దేహ
మున్ బాయజే- యుంచు విలాపించి రూపంబు
నిర్జించు నారామ చంద్రున్ బ్రిభాసాంద్రు నిం
బంపి నే నిల్వఁగాఁ జాల- సంగ్రామ చాతుర్య
లన్ శౌర్య ధైర్యాది కాంచద్యశో ధుర్యులన్ జో
దులన్ బెక్కు-గా నొక్క యక్షౌహిణిం గొంచు
నేవచ్చి- సాయుక్తి చందంబునం బూని- గురాశక్తి
గాఢశక్తిగా యాగమున్ సానురాగంబుగాఁ గా
చు- నానానుఁ గారుణ్యదృష్టిన్ విలోకించి కావ

బుఁ జెల్లించి రక్షించు - మంచున్ మహాదీనతన్ వేఁ
డు భూనాథు నాలాపముల్ వీనులం జూఁడినన్ప్లై
న - గాధేయుఁడా జ్యాహుతిన్ గొన్న సప్తార్చి
చందంబుగాఁ గోపదీప్తాస్యుఁడై - నీదుసత్యోక్తి
మాధుర్యమున్ గోచరంబయ్యె, నే నేగదన్, బు
త్రురీవున్ సుఖంబుండుఁ డన్నన్ - భయభ్రాంతుఁ
డై - దేశికుం డెంతయుం దన్నుబోధింపఁగాఁ దే
రి, సందేహముం దీరి, సంతోషము న్మీర - నారా
జు నిన్నున్ సుమిత్రాసుతున్ నెయ్యమున్ దియ్య
మింపారఁగాఁ జేరి - తన్సంయమిం గూర్చి వేఁబం
పఁగా - సార్ధమా యోజనం బేగి యక్కానలోఁ
బూర్వ వృత్తాంతమున్ దెల్పుచున్ - దాటకా వృ
త్తముం జెప్పి వేదానిపైఁ గోపుగా నీకుఁ గోపం
బు దీపింపఁగాఁ జేసినన్ - చోకట మాచాపసం దె
నుసంధించి తన్మార్గ్వి మ్రోయింపవే - తన్మహో
నిస్వనంబట్ట దిక్కుంభికర్ణాంతరంబుల్ పయో
రాశి గర్భంబు రోదోంతరాళంబు నాపత్రివా
ళాది రంధ్రంబులున్నిండ - నారించి పాదాహ
తిన్ భూమి గంపింపఁ దబ్బిబ్బుగా బొబ్బలం బెట్టు
చున్వచ్చి తాటాయగాఢింపఁ హతమాయించవే - తా
టకన్ మాటగాఁ గూల్పవే - తాపసుం డెంతయున్

ఘంతసం బంధుచూసన్ దాఁ బ్రయోగోప సంహార
యుక్తంబుగా సర్వ శత్రుఘ్న శస్త్రాస్త్ర సం
ఘాతముల్ దివ్య బాణంబులర్పించఁగా- వాని
చే సన్నియుం గాంచి- తన్మార్గమందేగి తతాట-
శికా వాసమై యొప్పు సిద్ధాశ్రమస్థానమున్ జొ
చ్చి యున్నంతలో- నెక్కటా మక్కట న్మౌని
కిన్ మ్రొక్కి- యోతాపసగ్రామణీ భక్తరక్షామ
ణీ దీక్షతో నుండవే- దక్షతన్ యజ్ఞవిఘ్నంబు
గావింతు రా రాక్షసాధ్యక్షులం దత్క్షణంబం
దునే శిక్ష బొందింతు నేనంచు మీరానతీయంగ-
గాధేయుఁ డాదిన్నమున్ దిన్నగా మంత్రితం
త్రిస్థలంబాగ్నమై యేర్పడన్ దీర్చుచుండంగ-
నేవాత్రిమున్ నేత్రముల్మాయకుండంగ మీరే
పు గానోపికన్ చాపముల్లోపు గాఁ దాల్చి మూ
డున్ మఱిన్ మూడవా రాత్రిముల్ గూ
గము గ్రాగ మొప్పంగ రక్షింప- నేతెంచి దట్టం
బుగా నంతరిక్షంబు నందుండి నక్తంచరాధీశ్వ
రుల్ రక్త వర్షంబు వర్షించి యార్వంగ- నీవో
ర్వఁగాలేక- యత్యుగ్ర వాయూల బాణంబునన్
గిలని నీచుమారీచు వక్షంబునం దేయఁగా- మా
రి వాఁడంబుధిం గూలె- దోర్విహున్ సుబాహు

స్వాహుబాహాగ్రహ వోత్సాహ సంగ్రామ రం
గంబునందుంచవే- తకిట యున్నట్టి దైతేయు
లన్ దిక్కు- తేఱంచఁగా చెక్కులై వ్రక్కలై
ప్రుకటంగాఁ జేయవే. మన్నవన్ జన్నమున్
గావవే- కౌశికుం డెంతయున్ సంతసంబంది-
నీవా విదేహ క్షమాజాని గావించు యాగంబు
నీక్షింప రామన్న మాతోడ రమ్మన్న. హర్షించి
రయ్యంకురిలంగూడి యేతేరఁ-గాంతాగమార్గం
బులో శాపసంతప్తమై రాతిరూపంబుతో నున్న
యగ్గౌతమ ప్రేయసిన్ పాదపద్మోల్లసద్ధూళి
యన్ హార్ళిచేరుమర్త్యతిధ్వాంతమున్ లోకవిఖ్యా
తిగాఁ బ్రీతిగాఁ బాపిరక్షింపఁదచ్ఛాపనిర్ముక్తి చేఁ
బూతయై నాతిరైనిన్ను బూజింప-నీవంత నమ్మా
ని చేదారిలోసారసద్వారత్తలాలింపుచున్- య
జ్ఞవాటంబు ఖల్ సూటిగాఁ బాటిగా నీటుగా
నేటుగాఁ జేరఁగాఁ బోయి- యచ్చో సముద్దా
మమై భండన నోద్దండమై యొప్పు నాభీము కో
దండమున్, చండవేదండ మిత్రుపశ్రీకాండంబు
దాఖండముల్ సేయు చందంబుసం, దండిగా నిం
డుగా మెండుగా బెండుగా రెండుగాఁ దుండి
యల్ సేసి. లోకైక విఖ్యాత చంచద్గుణవ్రాత

భృంగాలకో పేతపూతన్ జగన్మాతసీతన్ మహీజా
తనుద్వాహమై- సోదరుల్ పెండ్లి కూతుళ్లతోఁ
గూడి మీ వెంటరా- నేగుచో- భవ్యవారిత్రుఁడై
రేణుకాపుత్రుఁడైయుప్పరాకుంచు రా- నమ్మ
హాపిరు చాపంబు నందెత్తి సంధించి బాణంబ
రింబూన్చి తత్పుణ్యలోకంబులన్ లావుచేఁ బో
వఁగానేసియున్- సర్వగర్వంబు వర్జింపఁగాఁజే
సియున్- శాయునూదాఁగమున్ నాయకమున్
గల్గు నీదాయలున్ గాయలున్ జోదులున్ గొ
ల్వఁగా నేగి- నీవయ్యయోధ్యాపురావాసివై
సంతతోల్లాసివై యుండఁగా- నంత రామయ్య
గన్నయ్య రామయ్య, మాయయ్య నిన్ గూరి
మిన్ జేరఁగాఁ జేరి- నేదాన ధర్మాములున్ సద్వి
రాచారమున్ చాలఁగావించి- బల్పేదదాఁ బెన్ని
ధింగన్న చందంబుగాఁ, బ్రేమచే రామ నిగ్గంటి-
నీసర్వ సర్వంసహా మండలీ భారము న్నీవు న
ర్పించెదన్, బూనవే పుత్ర- నా నేత్రముల్ చల్ల
గాఁ జూచుచున్ నిర్భరత్వంబు చే సౌఖ్యముం
జెంది నే ధన్యతన్ జెందఁ, బత్నీసమేతంబుగా
నేడు పుణ్యోత్సవ వాసంబు గావింపు- మెల్లుండి
పుణ్యాహ మోసట్టి నాఁడే భవత్పట్టమున్ గట్టె

దన్యమట్లు గానుండ వే, షోయిరత్నంచుఁబంపం
గ-మంత్రుల్లరంబొప్పఁగాఁ దత్వరం బెల్లరమ్యం
బుగావింపఁగాఁ జారులంబంపఁగా, వారునాచొ
ప్పుగానొప్పఁగాఁ జేయు చున్నంతఁ- గైకేయి
కిన్ దాసియై వాసిగానుండు నామంథరాభిఖ్య
తానొక్కట సౌధంబుపైనెక్కి, విశ్వైకవాద్యాళి
ఘోషంబులన్ వారయోషాది నాట్యాదులం
బెంపుగానొప్పనయ్యుత్సవంబెల్ల వీక్షించి- పా
దపరిహారంబుచే నైనయీర్ష్యారసం బెచ్చఁగా,
నచ్చుగా రామపట్టాభిషేకోత్సవం బంతయున్వి
ఘ్నమున్ జేతు నేనంచుఁదాఁబూని- కైకేయి
కింబట్టుగాఁ గట్టిదుర్బుద్ధిబోధింపఁ- దత్కాంత
యున్ మంతనంబందువక్రాంతునిం జేరి- యీ
రేడువర్షంబులారామునిన్ గానకుంబంచి నాసూ
నుని జ్ఞానుగా ధాత్రికిన్ రాజుగావించి, మున్నా
తుసీఁబడ్డదై మీరొసఁగన్ మద్వ్యనిత్తిత్తమై యున్న
దా నవ్వరద్వంద్వ మీవొప్పగా నొప్పు గావిం
చి, నాకోరికల్ దీర్చవేయంచు, భూనాధునిన్వేఁ
డ- నాఁడాడ మీకంతయున్ దెల్పఁగాఁ- జాల
హర్షించియున్- సర్వభూపార్హ్యా, రాగేంద్రవే
షంబులంబూని- మీతాతమాతాదులం జేరి న్వే

వింపవే- దానధర్మాదులన్ వేగఁ గావింపవే-
తండ్రిసత్యంబు పాలింపఁ, గైకేయి వాక్యంబు
చెల్లింప, సీతాసతీ సోదరుల్ గొల్వఁగా, నాగ
రుల్ రోదన ధ్వానముల్ సేయుచున్ వెంట
రాఁ. దద్రవంబెల్ల నాలింపుచుం బోవ- భూ
జానియున్మానగాఁ జేరుమీరంపఁగా- నొప్పగా
మువ్వురున్ దివ్యమౌ స్యందనం బెక్కి, యెంతే
నిఁ బెంపెక్కి, యొక్కింత దూరంబు వేంచేసి,
చొక్కాటమౌ వాటమౌ నేటితీరంబునన్ సూ
టిగా డిగ్గి- నిత్యక్రియల్ దీర్చి, సారంబులౌ నీర
ముల్ గ్రోలి యున్నంత- నెయ్యంబుతోఁ బర్ణ
ముల్ శయ్యగాఁ దీర్చి, సంసుప్తతం బొందున
ట్లుంచి- వెన్నంటనేదంటగా వచ్చు తన్నాగరుల్
జాగరూకత్వముం బాసి నిద్రింపఁగా, వారలక్ష్మి
యుపాయంబునన్ బాయఁగాఁ గోరి, ధీమంతుఁ
డౌ నాసుమంత్రున్నటాక్షించి- నీవిరథంబింక సాకే
తమార్గంబునం బోవఁగాఁ జేసి, నేర్పొప్పఁగాఁ ద
ప్పుమార్గంబునం దెచ్చి యుండేరు దాటించు శీ
ఘ్రంబుగా నన్న- నయ్యర్ధ రాత్రింబునం దాతఁ
డాజ్ఞఁ గావింప- సాయాహ్న కాలంబునన్
జాహ్నవిన్ జేరి- ధీరున్ గుహున్ భూరిపుణ్యా

వహున్ గాంచి తన్మైత్రి భావించి• యంతన్ సు
మంత్రిన్ మహీ కాంతునిం జేరఁగాఁ బంచి-
గంగన్ మహాదువభృతవ్రాతభంగన్ దగన్ దా
టనే• త్రోవలో నా భరద్వాజమౌనీంద్రు సేవిం
చి, సత్కారముల్ దీవనల్ సొంది, యమ్మౌని
రాట్ప్రమ్మితిన్ జిత్రకూటాద్రియందుండ• వైదే
హి కామాగ్రాసమున్ జేయు కాకంబుఁ జీకాకు
జెందించి శోకంబునొందింపఁగా, దీనమై నీకు
నకాక్కి మ్రొక్కఁ, దదీయాంబకంబుం బకచ్ఛిన్న
ముం జేసి రక్షింపవే• యంతమీ తండ్రి దాఁబు
త్ర శోకంబుచేఁ గాయమున్ బాయ, నన్మేది
నీసేతకున్ బోత కృత్యంబులం దీర్చి, కైకేయి
పుత్రాదులౌ శెంచి, తద్వృత్తమింతయున్ దెల్పఁ
గా• వారలం గూడి నే లౌకికాచారముల్ పిత్రి
త కార్యంబులున్ దీర్చి యున్నంత• నిన్నంత
యున్ బాత్యపామ్రాజ్యమున్ బూనవేయం
చు, త్వద్భ్రాతసంప్రీతిమీరంగఁ బ్రార్థించఁగాఁ-
బావలిప్పించియు న్నీతి యుక్తంబులౌ మాట
లన్ సూటిగా వారలం బంచి- నే దండకారణ్య
ముం జేరఁగా• దానవుం డొక్కఁడే తెంచి సీతాం
గనన్ గన్నమందుంచి కృత్సప్తిథిన్ జేరఁగా వ

చ్చి బిట్టార్వఁగా- నోర్వఁగా లేక- క్రూరాస్త్ర
మునివెంటఁ గంఫించి దేవాపరాధున్ విరాధున్
వడిన్ వక్షమున్ గాడఁగా నేయ, వాఁడంత
టన్ బోకధాత్రీసుతన్ డించి యాభీలమౌ శూల
మున్వైవఁగా దాని ఖండించి బల్దావు లైదింటిచే
మోపుగా లక్ష్మణుం డేయఁగా, నంతమీ యిద్దఱన్
మూపునన్ మోపుగాఁ దాల్చి- దైత్యాధముం డే
గ, నొక్కఁ డ్మాడిన్ నీవు నీతమ్ముఁడున్ వాని దీర్ఘ
మ్ములౌ బాహుదండంబులం దుంచి, వాటంబు
గా ధాత్రికిన్ నేటుగా దాటరే- వాఁడు భూ
మిస్థలిన్ గూలి, యచ్చేరువన్ గల్గు భూమిజ
ముల్ సుగ్గగాఁ బోర్లఁగా, మీరు వజ్రప్రహారం
బులం బోలు పెన్ గుద్దులన్ జాలనొప్పింప, దై
తేయుఁ డౌద్ధత్యమున్మాని త్వత్ప్రస్తుతిన్ సిస్త
మీరంగఁ గావింపుచున్- బూర్వమం దేను గంధ
ర్వ రాజేంద్రుఁడన్ గ్రూర కాబేర శాపంబుచే
నిట్టి రూపంబు బ్రాపించె- నీశాపనిర్ముక్తి మా
తాత నీచేతనేఁ బొందితిన్- తోయజనద్వంద్వ పీ
త్రివలో నేగ మానీశ్వరుం డొకఁ డుండుండు-
నచ్చోటికిం బోవరే- హెచ్చుగా మేలుమీ కచ్చ
నం- బంతయున్ జెప్పి- దివ్యాత్మ కావింపుచున్

రోజాచున్ జచ్చి వైయచ్చరుండై వేఁడన్ జ
న్నన్నప్పుణ్యుఁడే చొప్పగాఁజెప్పినట్లొప్పగాఁ
గానలోఁజోద్యముల్ గాంచుచున్ మానబంగొ
ల్పుచున్ బోవుచున్ గుంభజుంగాంచి సేవించ-
నత్తాపసేంద్రుండు దీవించి మోదించియాలింగ
నంబారఁగావించి సన్మానిబృందార్హ్యాషా విందు
చేఁబొందుగాఁదృప్తినొందించి,దివ్యాసియక్షీణ
తూణీరముల్ చాపమున్ బాణరాజంబులున్ వె
మ్మితో నెమ్మిగానిచ్చి, నీవాంఛితార్థంబు నేనిచ్చె
దన్ గోరవేయన్న- మీసత్కృపాలబ్ధిఁగన్నన్ మ
తేమున్నదిష్టంబు, మాకున్నివాసార్హమౌ కాన
నీవానతీయంగదే యందు మేముందు మన్నన్-
ముదంబంది గోదావరికిన్ జేరువన్ గౌతమీ
సవ్యపాంతంబునన్ మత్తవృత్తంబులైదుండు-
నందుండుఁడన్నంత- నచ్చోటికిన్ బోవుచో మ
ధ్యమార్గంబునన్- భీకరాకారమౌ గద్దనిన్ గ్రి
ద్దనన్ గాంచి- మీతండ్రికేబాలమిత్రుండ, నా
భీల శైలాటవీ దూర దేశంబులన్నీరు సంచార
ముల్ సేయఁగాఁగోరిన న్నీవునన్ మోచి గొం
పోయి మీకిష్టముల్ గల్పి భూపుత్రికిన్ గాపుగానుం
డేదన్, దుర్ఘటంబైన కార్యంబు లెంతేనియుం

జేయుదతుండ నేనన్న- నీవా ఖగాధీశ్వరున్ జా
లమన్నించి వీడ్కొల్పి- చొవ్వంచమజ్జీన్ముదంబొ
ప్పఁగాఁగాంచి- తత్పతోత్సదరుంగాంచి- యోత్క్ష
ణా పర్ణశాలం గడున్ వింతగానింపు నిర్మించు,
కాంతారమందుండు కాలంబు సర్వంబు నిచ్చో
టవర్తింతమంచున్, నిదేశింప- సౌమిత్రియున్
వాస్తుశాస్త్రోక్తమార్గంబునన్ దంటగా నందమౌ
మందిరంబుల్ వినిర్మింపఁగాఁ దమ్మునింగౌఁగిటం
జేర్చి- సీతా సమేతంబుగా నొక్కశాలన్నివా
సంబుగానున్న- సౌమిత్రి వేఱొక్కశాలన్ ది
టంబొప్పఁగా నీకుఁ గైంకర్యమున్ వేలు కా
ర్యంబులన్నాని జాగ్రద్గతిన్ సల్పుచుండంగ-నీప
జ్జనున్ నీటుగా నేటుగా గోటుగా గర్వ వాచా
టయా నొక్క నైశాటి నిర్లజ్జయై వచ్చి- నీసోయ
గంబెల్లఁదాఁగాంచి మోహించి- నీపొందుగాం
క్షించితిన్ నీదువృత్తాంతమాద్యంతమున్ దెల్పి
నన్మన్మనోజాత కేళీ వినోదంబులన్ దేల్పుమ
న్నన్- దరస్మేరవక్త్రుండవై, యింతినేనద్దశస్యం
దనేశాత్మజుండన్ రఘూత్తంసుఁడన్ రాముఁ
డన్నాఁడ, నాతమ్ముఁ డాలక్ష్మణుం, డీధరా పు
త్రి యస్మత్కళత్రంబు, నీవెవ్వరే యన్న- నే

నాదశగ్రీవుతోఁబుట్టువున్ చుప్పనాతిన్ ననున్
గూడవే, వియ్యమంచున్ ఖరుండెంతయున్నన్న
నల్ సేయు- దౌర్భాగ్య మూలంబు నన్నిన్న
గామించితిన్, రామ త్వత్ప్రియసిన్ బాసి బల్
నెయ్యముం దియ్యమున్ దోఁప నన్ గూడినీవుం
డు, మీ చేడె నీకీడుగాదింతటన్ వీడుమా, నేను
నీకున్గడున్ మంచి యీడైన జోడౌదు, నీదార
యాకారమున్ నీకునన్నీరునా గోరునం గేరునే,
యిద్దురాచార దుర్లక్షణోపేత యా మైథిలిన్
మ్రింగి నీయిచ్చకున్వచ్చు నట్లచ్చుగా గచ్చుగా
హెచ్చుగా బంధభేదంబుల న్మన్మథ క్రీడలం దే
ల్చి చొక్కింతుఁగా, నైపుణింజూపనిచ్చోటఁ జో
టెమియున్ లేదు, నీతమ్మునిందు ద్రింతునే యన్న-
హాసంబు భాసిల్ల, నత్యంత మీయింతి కేఁగూర్చె
దన్, నీవునన్బొందినన్ సౌఖ్యముం జెందఁగా లే
వు, నాపొందు కెందు, కాసుందరాకారునిన్ ధీరు
సౌమిత్రినింపొందఁగాఁ బొందవే మైత్రిచెన్నొంద
వానందమొందించు నిన్నందు బొమ్మంచునమ్మించి
నన్-సిగ్గుతోఁ జగ్గుగాఁ జేరఁగా వచ్చి-యోలక్ష్మణా
నీవునాథ గ్గవై కామసంతాపసంహర్తవై బ్రోవ
వేయన్న-యోసుందరీ మోసముంజెందెదత్వద్భ

లన్ వాని ధాత్రీస్థలిం గూర్చి- సీతాసతీలక్ష్మ
ణుల్గొల్వఁగా నెమ్మితోనుండఁగాఁ- బర్ణశాలాంతరం
డు నిండోలగంబున్నచో- శకుంతుం డొకఁడే
తెంచి దండప్రణామంబుఁ గావించి- యో దేవ రా
దండకారణ్యసీమన్, బ్రచండోగ్ర తూణీరధా
రుల్ మహోదారశూరుల్ మహామేరుధీరుల్
జటాధారులౌ రాకుమారుల్, వరారోహ యా
నొక్క నీరేజపత్రాక్షితోడన్, నిరాఘాట ధా
టిన్ బ్రవేశించి, యందిచ్చఁ గ్రీడించు నీ చెల్లె
లిన్ ఘ్రాణకర్ణంబులం జెక్కి, పేరుక్కునన్
బెట్టు నేల్ రక్కసుల్ గొల్వ త్వత్సోదరుం
డౌ ఖరుం డాజికిం బిల్చి- నవ్వీరులం దొక్కఁడే
క్కఁడుం డంగఁ జెండాడి, రిన్నేలని న్నేని వారో
ర్వఁగాఁ జాలి యున్నారు, త్వత్సన్నిధిన్ వి
న్నవింపంగ భీతావహంబౌ, నటంచున్ మఱిన్
గొన్ని దుర్బోధలం దీర్చినన్- గ్రోధతామ్రా
స్యుఁడై, కొంతసేపెంతయుం జింతతో ఖేదమో
దంబులం జెంది- తానొక్కఁడున్ సింధుతీరంబు
నన్ దాటకాపుత్రునిం జేరఁగాఁ బోయి, మా
రీచుచేఁ బూజితుండై, దురంతార్తిచేఁ దూలు
చున్, విన్నవృత్తాంత మాద్యంతమున్ దెల్పి- నీ

నేర్పు దీపింపఁగా జానుగా జానకిం గూర్పవే
యన్న- వాఁడెంతయున్ వంతచే మంతనంబుం
దు నాచింత దప్పింప, నిశ్శంకగా లంకకు న్వచ్చి
యున్నంతఁ- దన్నెంతయు న్నిందగాఁ జంపుచుం
రక్తసిక్తాంగియై భిన్ననాసాశ్రుతుల్ చూపి- నీ
కిట్టిరూపంబు గాఁ గారణం బేమి, యీదుష్క్రి
యం జేయఁగాఁ జేతు లెట్లాడెనే, యాతఁడె
వ్వాఁడు, పుల్మీసలుయ్యాల లూగంగ మాహిం
చె, వాఁడెంతవాఁడైన నేనంతకుం జేరఁ బంపిం
తు, నాద్యంతమున్ దెల్పవే యన్న- కాపట్య
మేపార, నోయన్న యాదిత్యవంశాబ్ధిసోముండు
రాముండు వైదేహియన్ భార్యయుం లక్ష్మ
ణాభిఖ్యుఁడౌ తమ్ముఁడు న్వెంటరాఁ, దండ్రి వా
క్యంబునన్ దండకారణ్య సంచారులై యుండఁ
గాఁ జూచి- యీమూడులోకంబులందున్న కాం
తాళిలో రూపరేఖా విలాసంబులం మిన్నయై
యున్నయవ్వెన్నెలాడిన్ నినుంగూర్ప నేఁగోరి
కం వారి కన్నుఁబ్రామి తోడ్తేరఁగాఁ- దమ్మునిం బం
పె నన్నిట్లు గావించెఁ నీ వైభవం బెల్ల సాఫల్య
ముం బొంద నవ్వారికం దెచ్చి కేళీగతిం గూడకే
కున్న నీ శౌర్యధైర్య దోర్వీర్యముల్ నిష్ఫలంబుల్,

త్వదీయోరు సౌభాగ్యముల్ వృద్ధి, మం చెంత
యున్ మాటలన్ గామమున్ బ్రేమయుల్ మ
త్సరం బెప్పఁగాఁ జేయ; నద్దాన వెంబ్రుండు
దాఁ గ్రమ్మరన్వప్ప- మారీచుఁ బ్రేమన్ విలోకించి,
యాత్మాభిలాషం బెఱింగించి ప్రార్థించె- మున్
రాము బాణాహతిన్ మెచ్చియున్నట్టి నేనెట్లు
దనేర్తు, నయ్యాదినారాయణుండిట్లు మర్త్యాకృ
తిన్ రాముఁడై పుట్టె, నాయాదిలక్ష్మీస్వరూపం
బె సీతామహాదేవియౌ, నీజగన్మాత నాభూతధా
త్రీతనూజాత నోతాత నిక్ష్వాకు భూపాల X నీకీర్తిఁ
గాంక్షింపఁగా నీతి గాదంచు నేలీల మల్లించి
నన్ బోక నిర్బంధమున్ జేయ- నాతండు మా
యామృగంగాకృతిన్ బూని, బంగారపున్ మేని
రంగుల్ విడంబింపఁగాఁ, బూతయా సీతకున్
దృష్టిమార్గంబులోఁ జూపట్టుల్ దంగుగా వంగు
చున్ పొంగుచున్ చంకునం దాటుచున్ నిల్వ-
వైదేహి తద్దేహ సౌందర్యమున్ భ్రాంతితోఁ జూ
చి, యుష్మత్పదాంభోజముల్ గాంచి సేవించి,
యో రాజకందర్ప నాకోరిక-ల్దీర్చు మీవేడినే
జాడనైనన్ దయం దెచ్చి యిమ్మంచు వేఁడన్, భ
నుర్బాణముల్ దాల్చి, యచ్చేటికిం దమ్మునిన్

రక్షకై యచ్చట న్నిల్పి, యా రేడి నేకాడ
లన్ గూడఁగా లేక, బల్యాదికోలన్ బడన్ ద్రే
య- వాసీత పాలక్ష్మణాయంచు నీపలుకుఁ గాఁబ
లుకుచున్, పాతకం బెల్ల దూలంగ మారీచుఁడా
నేలపైఁగూల- నీదార గూరావమాలించి తా
జాలిచే సోలి సౌమిత్రితో, మైత్రినోయన్న పి
యన్న నిచ్చెర్చి, వేయాపదల్సొందెనో, వేగ నీ
వేగి దోడ్తేగదేయంచుఁ బ్రార్థింపఁగా- నమ్మవే
యన్న- యగ్యూపదుదారకున్ బొందవే యా
పదల్, భ్రాంతవై త్రిం తెపో- యన్న- నాయం
గనాకర్ణకున్ దైవయోగంబుచే నిష్ఠురాలాప
శూలంబులన్ జాలనొప్పింపఁగా- లక్ష్మణుం డో
ర్వతేకేగినన్- దక్షిణం బందు సద్విప్రుఁడై వేషంబు
తోఁ గాలకంబోధికుండై దశగ్రీవుఁడే తెంచి, నా
రాయణా యంచు దక్షిణ్ణశాలా బహిర్ద్వార
ముం జేర- భూజాత యింపూనఁగా నర్ఘ్య
పాద్యాదులన్ గత్యపుష్పాని గానెంచి యర్పింప
సంతోషితస్వాంతుఁడై యుండి యద్దోషి దానా
స్మగామానలం బేర్చఁగానోర్వఁగా లేక, రాకేం
దుబింబాస్య నీవృత్తమాద్యంతముం దెల్ప వేయ
న్న- నేనెన్న వైదేహపుత్రిన్ దశస్యందనాఖ్యను

కోదండదీక్షాగురున్ - రామభద్రుండు మధ్వర్త్రి,
కైకేయి వాక్యానుసారంబుగా రాజ్యభారంబు
వర్జించి, తత్సోదరుండైన మా లక్ష్మణున్ నన్ను
దోడ్కొంచు కానస్థుఁ డేతెంచి, యిక్కాన
నిందుండి వారిద్దఱున్ వేఁటకై యేగి, రాక్కిం
తకాలంబులో వత్తు రందాఁక నిందుండి తత్పా
జుం ద్రుష్టిఁనొందంగ మీరర్షులన్నంత- దుర్మోహి
తై నిజకరదోర్ది హా రేయిశౌమ్మ యామానవాధీ
శుతోడన్ దరిద్రంబులం బొంద నీ కేటికే, న
న్ను గామించినన్ భాగ్య సంపన్నఁగాఁ జేతు
నన్నంతలో- వీరులన్ హాస్యముల్ చేస్పి- యా
రీ దురాత్మా నినున్ గూటసన్యాసివేషున్ మదీ
యాధినాథుండిదేవచ్చి తీక్ష్ణేషు పాతంబు చేఁ
దుంవఁ గామించెదన్ భాగ్య సంపన్నవై యే
ననన్- చాన నన్ హీనుఁగానెంచి యిట్లంటివే,
పఙ్క్తికంఠుండ రక్షోధినాథుండ నంచున్ నిజా
కారమున్ జూపినన్- వేపమానాంగియై మూర్ఛ
తో భూమిపై వ్రాలఁగాఁ- బాపియై లోకకం
టాపియై పొందుగా జానకిన్ పెందొడన్ జేర్చి
యా దారమారంబుగాఁ దేరుపై నెక్కి పొంపె
క్కి వే మిన్నునన్ జెన్నుగాఁ బన్నుగా సన్న

గాఁ బోవుచుండన్ - జగన్మాతయా సీతయున్,
శోకసంతప్తయై - నేనిదేహోత్థజాతన్, దశస్యం
దనాఖ్యాననీజానికిన్ గోడలన్, రాఘవేంద్రుం
డు మద్భర్త, యేయుమర్త్య లోకేశులారా యమ
ర్త్యేశులారా ననన్ బ్రోవరే యంచు నెల్లెత్తి
శోకింపఁగా- నాజటాయుండు నాలించి పాలిం
చ నేతెంచి. తీవ్రప్రతాపంబు దీపింపఁ- గో
పంబు తాపంబెదన్ గ్రమ్మఁగా యమ్ముగా తీవిగా
రావణుం దాకి-పాదంబులన్ దన్నుచున్ గోరు
లన్ జీరుచున్ ముక్కునం జెక్కుచున్, పక్షవి
క్షేప వాతాహతిన్ దూలఁగాఁ దోలుచున్,
బోరు ఘోరంబుగాఁ జేయ- దోషాచరేంద్రుం
డు రోషంబుతోఁ దీక్ష్ణకౌక్షేయమున్ బక్షముల్
ద్రుంగఁగా నేయ- నావ్రేటునన్ గ్రక్కునన్
వ్రక్కలై, ముక్కునన్నెత్తురుల్ గ్ర
క్కుచున్, బ్రాణమాత్రావశిష్టంబుగా ధాత్రి
పైఁ బక్షినాథుండు గూలన్ - ఘనస్యందనం బెక్కి
సీతాసతింగొంచు నాకాశ మార్గంబునం బోవ-
నాతోవలోఁ బుశ్యమూకాద్రి శృంగంబునం దేవు
రిం గ్రీడగావించు కీశేశులం గాంచి, వైదేహి పైఁ
బుట్టమున్ మట్టుగాఁ జించి నెమ్మేని భూషావ

ళిన్ గట్టిగాఁ గట్టి శాఖామృగాధీశ మధ్యంబున
న్నెవ్వ- వేవేగ నక్తంచరాధీశుఁ డా లంకకున్
జాగి- తత్పట్టణాంతఃపురాశోక వన్యంతరాత్యం
త రమ్యస్థలిన్ డించి- భూజాతకున్ రక్షగాఁ బిం
ప దైత్యాంగనారాజి నుండన్ నియోగించి- య
త్యంత చింతా పరీతాంతరంగంబు తోడన్ మ
జారంబునం జేరి- యయ్యుక్కటీవుం డకుట్కారం
గాక్షిచే ధిక్కృతుల్ గాంచుచున్ బోకుట
చండంగ- నీవంతటన్ దమ్మావిం గాంచి- హాలక్ష్మ
ణా బుద్ధిమంతుండవై యుండి కాంతన్ వనా
న్తంబునం దొంటిగా నుంచి రా వచ్చినా య
న్న-యన్నా విపన్నావనాశన్న నన్నార్తిచేఁ బి
ల్చు నీ వాక్యమున్ బోలె శబ్దంబు వీతేర, నత్త
న్వ్య శోకాతురాలై యున్న- నేనెమ్మి దీపింపఁగా,
నన్ను మాయన్న వాక్యంబుగా మాఁగటన్ జెందు
మన్నన్- భవత్సన్నిధిం దెల్పఁగా రాని దుర్వా
క్యముల్ బల్కఁగా, వీనులన్ సోఁకఁగా, నిల్వఁ
గా లేక, నేవచ్చినానంచు, నా రాక తప్పించుఁ-
డా నెంతయున్ జింతతో విన్నవించంగ- స్త్రీవా
క్యముల్ నిక్కముల్ గా మదిన్నమ్మి రాఁగూడ
నా యంచు, దావిన్నవై కన్నులన్ బాష్పము

క్లిష్టుఁగా, దైన్య మిరీతి సీతావియోగార్తి పా
ల్చేసె నన్నంచు, నీవిట్టురా నొంటిసెట్లున్నదో
యంచు, నుల్లంబులోఁ దల్లడం బందుచున్, బె
క్కు సందేహముల్ దోఁచినన్ మల్లడిం బొం
దుచున్ మెల్లనే వచ్చి- తత్పర్ణశాలాంతరంబం
తయున్ వంతతోఁ గాంచి- వైదేహి లేకున్న- న
శ్రునలో నెల్లెడన్ రోసి- విల్వ్యేసటం జెంది-
ధాత్రీసుతన్ గానఁగా లేక- నయ్యంగనా రత్న
మాసక్తిగాఁ బెంచఁ బెంపొంది యున్నట్టి సా
రంగపోతంబు శోకించు మార్గంబులోఁ గొం
తదవ్వేగి- తానందు దివ్యంబులౌ పుష్పమా
ల్యంబులం దారహారంబులం దెల్పి కీర్ణంబులై
యుండ నాడాడ నాజాడ నీక్షించి శోకాబ్ధిలో
మున్గుచున్- దానవుం డెవ్వఁడో యింతినీ త్రో
వఁ జౌర్యంబుగాఁ గొంచుఁ బోఁబోలు, నిం
కేటికీ పౌరుషంబంచు, భూమిస్థలిన్ వ్రాలి మూ
ర్ఛిల్లి, సౌమిత్రి బోధింప నమ్మూర్ఛ దెల్వొంది-
క్రూరాత్ముఁ డా రాక్షసుండింకెఁ గొంపోవఁగా
భానుదున్ బంచ భూతంబులున్ నిదర్శయన్
శాపచేతస్కులై యూరకే చూచుచున్నట్టి యా
కాకవరం బంతయున్ బాయఁగా వీరలందుం

చితేఁగాని కోపానలం బారనేయంచు, సత్యా
గ్రితన్ భూస్థలంబెల్ల బీటల్ వడన్, శైల వర్గం
బు లల్లల్లనాడన్, దిశల్ గంపముంజెందఁ, జు
క్కల్ ధరన్రాల, నబ్భానుసప్తాశ్వ ముద్భ్రా
న్తమైతూల, దిక్పాలకుల్ భీతులైయుండఁగా,
ఖండనోద్దండమౌ చండకోదండ మౌర్వీనినా
దంబు రోదోంతరం బెల్ల నిండన్ వడిన్ జేసి-
బ్రహ్మాస్త్రమున్ వింట సంధింపనూహింప- రౌ
ద్రాకృతింబొల్చు నీమూర్తిఁ నీక్షించి, సౌమిత్రి
మైత్రిన్- బ్రశాంతుండవయ్యున్ కృపాస్ఫూ
ర్తిఁ జాలించి యీలీల నీవిజగత్క్షోభమున్ జే
యరా, దద్దురాచారు బోరున్ బరీక్షించి తత్సా
త్రిమిత్రాది వర్గంబు తోడన్ బదభ్రష్టుఁ గా
వించి ధాత్రీసుతన్ దోడితేవచ్చు, లోకంబులం
గావవే- యంచు బ్రార్థించఁగాఁ- గోపమున్
దాపమున్ బాసి, తచ్చాపమున్ డించి- యో
లక్ష్మణా మీదటన్ జేయు కార్యంబు నా కంత
యున్ జెప్పవే, యంచు మీ రానతీయన్- వి
భో సత్యసంధుండవౌ నీవు మేతేయగున్- సం
దియం బేటి, కీజాడ నేజోడుగా నేగ నచ్చోడియం
జాడనౌ, గర్వమున్ సాధ్యమౌ నన్న- నాచో

ప్పునం దొప్పుగాఁ గొంతదవ్వేగి- యచ్చో మ
హోత్తుంగ శైలాకృతిన్ బక్షముల్ ద్రుంగి ధా
త్రీస్థలింగూలి నిట్టూర్పెగన్ దోపఁగా మూల్గు
చున్నట్టి పక్షీంద్రునిం గాంచి- కన్గొంటివే లక్ష్మ
ణా, జానకిన్ మ్రింగి యీ యద్రిగాకారముం
దాల్చి యున్నాఁడు మూఢాత్మకున్వీని సంహా
రముం జేతు నేనంచుఁ- గ్రూరాస్త్రముల్ వే
యఁ బూనంగఁ- బక్షీంద్రుఁ డామాట లాలిం
చి, యావత్స్వవృత్తాంతముం దెల్పి, దే
హంబు చాలింపఁగాఁ- జాలదుఃఖించి- మీతం
డ్రికం జేయు చందంబుగా, నాథగస్వామి కం
దగ్ని సంస్కారమున్, గౌతమీ గంగఁ జేఁదర్ప
ణాది క్రియాకాండమున్ దీర్చి- యంతన్ జన
స్థానమున్ దాఁటి యొక్కింతదూరంబు మీరే
గ- నందొక్క వైశాటి నేతెంచి, సౌమిత్రి వీ
క్షించి, హానంబు భాసిల్లఁగా సంగమాపేక్ష చే
డాయ- నానువ్రతుం డాదురాచార నాసా
స్తన శ్రోత్రముల్ గోసి మోసంబు నొందిం
చ- మీరచ్చట న్నిల్వకం జాగి- పేరొక్క చోఁ
గ్రూరకర్మానుబంధుం గబంధున్ మదాంధున్
భవ ద్భుజ చ్ఛేదవరుంధున్ సమాకర్ణనో

ద్వ్యక్త దోర్బలాంధు నేర్పాటుగాఁజూచి- తద్దీర్ఘ
బాహు ద్వయిన్ దమ్ముఁడు న్నీవునుం జెకిర-
యొకిరంత శంకించి- ఖడ్గంబులంకించి తద్బా
హువుల్ దుంచ- వాఁడక్షతంబాసి విజ్ఞానియై
వేఁడి, సౌమిత్రిచే నీదు వృత్తాంత మాలించి,
శాపముం బొందు జందంబు విన్పించి- మీ
స్వీడెదగ దానిమీ రగ్ని సంస్కారముగ జేయ
నేతొంటి దేహంబుతో నిల్చి మేల్గూర్తు నన్నంత-
నట్లొప్పుగాఁ జేసి- యద్దానవాదిష్ట మార్గం
బునన్, రాఘవుని ముక్తసూక్త్యందులోనా, మ
తంగాశ్రిమ స్థానమున్ జేరి- యందమ్ము నీం
దాక్షి మన్నట్టి యావ్మ శ్వమాలోకసేవ్యాను
షంగన్ శబర్యంగన న్గాంచి- సద్భక్తిచే నామె
గావించు పూజా విధానంబులం దృప్తులై- చం
పకాశోక పున్నాగ ముఖ్యావనీజాత జాతంబు చే
నింపు సొంపారు పంపా నదీ తీరముం జేరి- ర
మ్య ప్రదేశంబులో స్నాన సంధ్యాదులం దీర్చి
యున్నంతటన్- వాయుపుత్రిన్ కృపాపాత్రు
నింగాంచి- యాతండు సుగ్రీవుతో సంధిగావిం
చ- న య్యగ్రిదిధి తృపత్యంబును న్నిలి నన్యో
న్యవాక్యోపవాక్యంబులన్ స్థైర్యమున్ జెంది-

హస్తంబు హస్తంబునంబట్టి- గూలింగవాద్యా
దులన్ శతకృతుల్ గల్పి- యగ్నిం బ్రతిష్ఠించి
తత్సాక్షిగా ముఖ్యమౌ సఖ్యమున్ జేయ- సు
గ్రీవుఁ డవ్యగ్ర భావంబుతో నుత్తరీయాగ్ర
ఖండంబునం గట్టి యున్నట్టి భూషావళిం గట్టి
గాఁ దెచ్చి మీకియ్యఁగా- నుల్లమున్ ఝల్లనన్
బెల్లుగా బాష్పముల్ రాల మూర్ఛిల్లి- సుగ్రీ
వు నమోఘోక్తులన్ మెల్లనే దేరి, శోకంబు వో
కార్చి- ధీరత్వమే పార, దుర్గర్వశీలిన్ యశ
శ్శాలి వాలిన్ గృపావాల నీవొక్క వాలమ్ముచే
నేలపైఁ గూలఁగా నేసి- కిష్కింధ కప్పట్ట మి
త్రాత్మజున్ రాజుఁగావించి- సుగ్రీవ నీవిచ్చటన్
దారయున్ దారయున్ గోల్వ సౌఖ్యంబులం
జెందుమా- యంచు మన్నించి, కారుణ్యదృష్టి
న్విలోకించి- నేనిగ్గిరిం గానలో వానకాలంబు
వోఁబుచ్చెదన్- రాజ్యమున్ బూజ్యమై యొప్ప
నీవేలు- మంతన్ శరత్కాల మేతేర, నీ సేన
లన్ గూడి రమ్మంచు- మీ రానతియ్యంగ- నారీ
లగానేగి, యానాటికిన్ రాక, స్త్రీకూట సౌ
ఖ్యంబునం జొక్కి, యక్కూటమిం దక్కి యు
న్నన్- మహీజా వియోగార్తిచే ఖిన్నతన్ వి

స్థానై యున్న నీవంతఁ గోపంబు దీపింప సౌమి
త్రిచే మిత్రజుం బిల్వనంపింప- నీయాజ్ఞచే నా
తఁ డుగ్ర భీత చేతస్కుఁడై, యొకఁడఁ జూది
నన్ దెలఁకున్ మిక్కుటై యుకుఁడం జొకఁ
పూ మర్కటాధీశ సైన్యంబులం గూడి, యుష్మ
త్పదాంభోజముల్ గాంచి సేవించినన్, జాల
హర్షింపుచున్- భూసుతా న్వేషణార్థంబున
వ్వానరాధీశులం బంపుచో- భీతశత్రుఁ బ్రభా
విస్ఫురద్గాత్రుఁ గారుణ్య పాత్రున్ సుర స్తుత్య
చారిత్రుఁ గీశేశ సన్మిత్రు నవ్వాయుపుత్రున్ బ
విత్రుం గటాక్షించి- యేలీల నేనిన్ మహాశీలు
గా వీలుగా నీవు ధాత్రీసుతన్ గాంచి- కాకు
త్స్థ సంతానమూర్, నాదు ప్రాణంబు, రక్షిం
పవే యంచు- రత్నాంగుళీయంబు వైదేహి కి
మ్మంచు మోహంపు వారాసి యుప్పొంగ నీ వి
య్యా- నయ్యుఁగరంబున్ గరంబున్ బ్రమోదం
బుతో నుత్తమాంగంబునం దాల్చి- ని న్మానస
లోనిల్పి సేవించి కీర్తింపుచున్- గోష్పదం బ
ట్లు వారాసి లంఘించి- నిశ్శంకలంకా మనోగర్వ
మున్ సర్వముం బాపి- యాలంకలోఁ జొచ్చి-
యారామ సీమన్ గృశీభూత శీర్ణాలకోపేత

మాలిన్యయుగ్వస్త్రసంవీత నక్తంచరీభీత సీతన్
జగత్పూతదర్శించి-యో మాత త్వద్భర్తయా రామ
భూనేతకున్ దూతనై ఖ్యాతిగానుంటి నెమ్మిన్,
హనూ మాభిధానుండ నమ్మా దయం జూడవే
యంచు నమ్మించి- యో దుష్టసంహార్త, నీవా
ర్తలన్ దెల్పి- సద్భక్తితో నుంగరం బాన వాలి
చ్చి, యయ్యంగనా రత్నమున్ జాలనూరార్చి
మోదావహన్ జేయ- వైదేహి, యో యంజ
నాజాత నీవీ యభిజ్ఞానమున్ గొంచు వైదేహ
జామాత కిమ్మంచుఁ జూడామణిన్ రక్తితో నీ
య- నాసక్తితో నంది- తానప్పు డారావణా
రామముం దామసం బొప్పఁగా, నామమా
త్రావశేషంబుగాఁ జేయ నూహించి- వృక్షం
బులం గూల్చి, పూఁదీగెలం ద్రుంచి, తత్పాలక
వ్రాతమున్నొంచి, ప్రాసాదముల్ సౌధముల్
మంటపంబుల్ బడం ద్రోచి, తత్తోరణ స్తంభ
మం దెక్కఁగాఁ- బట్టి- కంఠాజ్ఞచేఁ బంచ సేనా
గ్రగుల్ మంత్రిసూనుల్ దనుం దీక్ష్ణ శస్త్రాస్త్ర
ముల్ గప్పుచుం దాఁకినన్- వారి నెల్లన్ నిరా
యాసవృత్తి న్విదారించి- యక్షున్ జయాపే
క్షు నక్షీణదోశ్శక్తిచే దక్షిణాధీశు నీక్షించఁ

గాఁ బంచి- దేవేంద్రజిన్ముక్తమైవచ్చు బ్రహ్మాస్త్ర
బద్ధుండునుం బోలెఁ దద్బంధమున్ జెంది- లో
కైక విద్రావణున్ రావణున్ గాంచి- న్యాయ
ప్రకారంబుగాఁ గొంత శిక్షించి- లంకాపురంబె
ల్ల నిశ్శంకగాఁ గాల్చి- వాలాగ్ని నంభోధిలో
నార్చి- భూపుత్రికిన్ మైత్రితో మ్రొక్కి- స
ర్వాచరుల్ సన్నుతుల్ సేయ- వాకాశమా
ర్గంబునన్ వాయువేగంబుగా జాంబవన్ముఖ్యు
లం గూడి- స్వేచ్ఛాగతిన్ వచ్చి- యవ్వాయు
సూనుండు త్వత్సన్నిధిం జేరి, జోహారుగావించి-
వీక్షించితిన్ సీత నంచచ్చుభోపేత లోకైకమా
తన్ భవద్దర్శనేచ్ఛా సమన్వీతయై లంకలోనుం
డఁగా- నమ్మహీజాత సేమంబుతోఁ బ్రేమతో
రామ నీ మోహనాకారమున్ భావమందుంచి,
త్వత్సేవకై ప్రాణముల్ నిల్పి, శ్రీరామ రా
మా యటంచెప్పుడున్ దేవ మీరాక గాంక్షింపు
చున్, ఖిన్నయై కన్నులన్ బాష్పముల్ మేను
లోఁ గార్శ్యమున్ జెక్కుటం గేలు వైవెన్మోము
లో దైన్యమున్ బాయకుండంగ, నక్తంచర స్త్రీ
ల మధ్యంబునన్ రోదనం బెప్పుడున్ మాన కా
హార నిద్రాదికం బేమియున్ లేక భూశయ్యపై

సుండి- రెండే నెలల్ నిండు సందాఁక నేజీ
వముల్ నిల్పెదన్- రాఘవుండంత రాకుండిన
న్నిల్పలేనంచు- వేగంబుగా రావణుం ద్రుంచు
యత్నంబుతో మిమ్ము నచ్చోటికిం దోడితెమ్మం
చు వాక్రుచ్చి- నా మ్రొక్కుగా మ్రొక్కవే
యంచు, నన్నంపుచో నానవా లిచ్చెనంచున్-
బ్రణామంబు గావించి, పైకొంగులో యత్న
పూర్వంబుగాఁ గట్టి యున్నట్టి యద్దివ్యరత్నం
బు నీకీయఁగా, మన్ననన్ గన్నులం జేర్చి-
యా నిస్తులంబైన సద్వస్తు చూడామణిన్ మ
స్తమం దక్కునన్ జెక్కునన్ ముక్కునన్ దాఁ
పుచో మిక్కిలిన్ దుఃఖమున్ జెంది- కీశేశుఁ
డుం దమ్ముఁడున్ నెమ్మి మారార్పఁగా శోక
మున్ వీడి- యో తమ్ముఁడా నేను నా తమ్ముఁడు న్నీ
ప్రభావంబుచేఁ గ్రమ్మరన్ నెమ్మితో నుండఁగాఁ
గల్గె- నాదిత్యవంశంబు రక్షించితీ వంచు- నే దీ
నికి న్సాటిగా నేమియున్ జేయఁగా నేర నీకున్-
బరీరంభణం బిచ్చెదన్ జేర రమ్మంచు- న న్వా
యుజుం గౌఁగిటం జేర్చి మన్నించవే- భానుసూ
ను న్నాలోకించి, నా మానసం బెంతయున్ సంత
సంబందె- నాకాశ మధ్యంబునం జెంది యు

గా్రింపుఁ డున్నాఁడు- నే డీముహూర్తంబు
లో జైత్రయాత్రన్ బ్రవర్తిల్లినన్ వైరులం గె
ల్తు మంచున్- బయోరాశి తీరంబులో సేనల
న్నిల్పఁ బంపించుమా యంచు- నగ్గంధవాహాత్మ
జున్ వాలిజు న్నీవు నీతమ్ముఁడున్ లీలఁ, దా
ర్క్ష్యోక్షరా డ్వాహులౌ కేశవేశానులం బో
లి, పెంపెక్కఁగా నెక్కి- సుగ్రీవనీలాది స
ర్వప్లవంగోత్తముల్ జాంబవన్ముఖ్య భల్లూకలో
కేశ్వరుల్ గొల్వ, దైత్యేశ్వరున్ గెల్వ, దండె
త్తి. మీరప్పయోరాశి తీరంబునన్ డిగ్గి యుం
దుండఁగాఁ- జూచి, దేవారిచారుల్ మనస్తుల్య
కంఠారులై యేగి, తద్వార్త మందోదరీ భర్త
కుం దెల్పఁగా- హైన్యదైన్యంబులం జెంది- దైవం
బదెట్లుండ నట్లయ్యెడిన్, దానిఁ దప్పింప శక్యం
బు గా దంచు, ధైర్యంబు చేయూఁతగా వచ్చి-
యాస్థానపీఠంబునన్ నిండుగొల్వుండి- ధీమంతు
లైనట్టిసామంతులన్ న్యాయ తంత్రజ్ఞులైనట్టి స
న్మంత్రులన్ గాంచి- యీ నాటి కిప్పాటికిం జే
టు వాటిల్లు నంచున్ గదున్ భీతి నానెమ్మదింబు
ల్లై- నీపింతల న్వింటిరే- స్వల్ప కాలంబులో మ
ర్కటుం డొక్కఁడే లెంచి, క్రీడావనిం బాడు

గావించి, యుద్ధ క్రియాదక్షు నక్షున్ జయా
పేక్షుఁడై యక్షతుండై యణంగూల్చి- వాతో
వివాదించి, మత్పట్టణం బంతయున్ గాల్చి- సీతా
సతిం జూచి భాషించి, యంభోనిధిం దాఁటి, ని
ర్భీతుఁడై లోకవిఖ్యాతుఁడై పోయె- ధాత్రీజకై
మానవుల్ రాఘవుల్ భూరి శాఖా మృగశ్రేణ
ప్రవీరోగ్ర సైన్యంబు లేకాగ్ర చిత్తంబులం దమ్ము
సేవింప, సుగ్రీవుతో నబ్ధి తీరంబునన్ డిగ్గి యు
న్నారు- వారాశి నేలీల నైనన్ వడిన్ దాఁటి వ
చ్చేరు:- వారిందు రాకుండ వారింప, మీబుద్ధికిం
దోఁచు మార్గంబునన్ రాజనీతి ప్రకారంబు
నం దెల్పరే యన్న- వారందఱున్, దేవరా దీని
కైకొందలం బందఁగా నేటి, కిన్నరుల్ వాన
రుల్ దైత్యులం గెల్చు వారే, భవద్భృత్యులం
దొకఁడే చాలఁడే వారలం బోరిలో గెల్వఁ
గా, నంతు దుర్వార గర్వాంధులై ప్రేలు వా
రిన్ నివారించి- హస్తద్వయిం గూర్చి ఫాలస్థ
లిం జేర్చి, యక్కుంభకర్ణానుజుం డగ్రజుం
గాంచి, యోయన్న దుర్మార్గులౌ వీరిమాటల్
మది న్నమ్మరా, దమ్మహీనాయకుం డల్పుఁడా
చూడ, సన్మాని వ్యాత్సాటకం దాటకందు్రింపఁ

డే, విద్విష ద్దుర్నిరోధున్ విరాధున్ నిరాకిం
పఁడే, పెక్కు వే లక్కసుల్ గొల్వఁపై వచ్చు
వీరాధివీరున్ ఖరున్ జంపఁడే, మాయలం బన్నఁ
గాఁ జూచు మారీచు ఘోరాస్త్రపాతంబునం
గూల్పఁడే యన్న, నమ్మేటి రామన్నతోఁ గం
టకం జేటికిన్- బ్రహ్మ వంశంబునం బుట్టి నీవన్య
దారన్ జెరంబెట్టియీనింద కిట్లోర్వఁగా నేల-
శ్రీ రామభూమీశుఁ డంభోనిధిం దాఁటి రావ
ప్పుడే, వానరుల్ యుద్ధసన్నద్ధులై యా త్రికూ
టాద్రి నుద్వృత్తితోఁ బెల్లగించే ప్రయత్నం బు
గావించ కున్నప్పుడే, లక్ష్మణాస్త్రానల జ్వా
లలన్ మేఘ నాదాదులౌ పుత్రమిత్రాదులున్
మ్రగ్గకున్నప్పుడే, వేగనో భ్రాత సీతన్ జగన్మా
తఁ గాకుత్స్థ భూనేత కర్పించవే యన్న- దో
షాచరేంద్రుండు రోషంబుతోఁ దమ్మునిం జూ
చి- హాలాహల జ్వాలలన్ గ్రాయుచున్ నాలు
కల్ గీటు కాలాహితోఁ బొందు నీపొందు మక
న్నన్ గదుమ్మేలు- నీ రేజ పత్రంబునం దంబువు
న్నట్లు నన్ జెంది యున్నావు, నా పెంపుఁ జూ
పోపఁగాలేవు, దుష్టాత్మ, మా రాడఁగా నోర్వఁ
గాలేను పొమ్మన్న- నో బంధుసంత్రాత నిన్ దా

తగాఁ జూతు నీవన్న నామీఁదటన్ రాజ వేమ
న్నవన్నావు, నాకెన్నఁగా మన్న నేకాక వేఱు
న్నదే- దివ్యరత్నంబులుం దారహారంబులున్
నవ్య చేలంబులున్ భవ్యగంధంబులుఁ సౌర
భోపేత పుష్పంబు లత్యుత్తమాశ్వంబులు న్మ
త్త మాతంగముల్ భామిజన్ గానుకల్ గా స
మర్పించి, భూజానిదర్శించి జోహారుగావించి,
మత్సుందఱున్ బ్రోవుమీ- వల్లగాకున్న శ్రీరా
మ దివ్యాస్త్రజాలంబు లేతెంచి త్వత్ప్ర పా
తాద్రి దైతేయసంఘంబు సర్వంబు ఖండించు-
నాబుద్ధి మన్నించు, నాపలుకుల్ త్వచ్చిత్తమం
దుంచు, నేజాటిపిగ్పింతు. నీవెత్తఁగాలేని పం
చాస్యచాపంబు భగ్నంబుగావించె- కారాగృ
హాబద్ధుఁగా నిన్నుఁ గావించె నేధీరుఁ, డకార్
తవీర్యార్జున క్షోణిభృద్బాహువు ల్వేయు
ఖండించె నేవీరుఁ, డాజామదగ్న్యున్ ధనుర్వే
దతత్త్వజ్ఞు నిర్జించె- వాలంబుచే వీలుగా నన్ను
బంధించి వారాశులన్ ముంచెనే కద్యశగ్యాలి,
యవ్వాలి నొక్కమ్మునన్ లీలగా నేలఁ గూలిం
చె- నీలంకనిశ్శంకతన్ గాల్చె నేనిర్జరారాతి,
యామారుతిన్ బంటుగా నేలె నేవానరాధీశుఁ,

ఢ వ్వానరాధీశు సుగ్రీవుఁ జెన్నంటుగా నేలె,
నేరాము భూనాయకుం- డాదురాంధర్మతో నీక్ష్య
సీకేల- ధాత్రీసుతన్ గాన్కగా నిచ్చి- మాంసా
పరాక్రం దయాయుగ్ధియా త్రాహి త్రాహి ప్ర
భో- యంచుఁ దత్పాద రాజీవముల్ గాంచి ప్రా
ర్థించవే యన్న- నేత్రంబులం జిత్రభాను స్ఫు
ర ద్విస్ఫులింగంబు లెంతే విచిత్రంబుగా రాలఁ
గాఁ, దమ్ముని౦ గ్రూర దృష్టి న్విలోకించి, త
ద్వక్షముఁ దన్నఁగాఁ- దక్షిణంబంచు భూమి
స్థలిన్ వ్రాలి మూర్ఛిల్లి- వాలుగ్రిన్ గేల సం
కింపుచున్ వ్రేయ సంకింపుచున్ దగ్గరం బోవు
నంతన్- బ్రహస్తంబు హస్తంబులం బట్టి ప్రా
ర్థించి సింహాసనాసీనుఁ గావించఁగాఁ- గుం
భకర్ణా నుజన్ముంతు దెల్ప్యొంది- యీలీలగాఁ
గోత్రధ మాత్సర్యముల్ నీమనస్సమలో నిండి
యుండంగ ధర్మాను కూలంబులౌ వాక్యజాలం
బులం దాదరంబుండు నే మికనన్- రాక్షసా
ధీశ్వరుం డాప్రహస్తాదులం బిల్చి, యీసంగ
రత్రిస్త్ర మద్వైరి పక్షస్థు నా స్థానముం దాఁటి
పోఁ జేయరే, యంచుఁ బంపించఁగా- రోసి య
వ్వాసవారాతి తమ్ముండు శోకాకులుండై దశ

గ్రీవునింజూచి- నీబన్నముల్ తిన్నగాఁ జూడలే
కీహితాలాపముల్ వల్కి నీవల్కినన్నింతగాఁ జే
యఁగా వచ్చునే- భాగ్యమున్ బ్రాణమున్
బాయు దుష్కాల మేతెంచ సత్కార్యముల్
దోచునే నీకుఁ- గోపంబు దీపింపఁగాఁ జేయు
నాపల్కు- ఘోరాజిలోన న్మహారాజు బాణా
ళిచే లుంఠితంబైన త్వచ్ఛత్రుకంఠబృందంబు వీక్షించు
నాఁ డేని యున్ మెచ్చవే- నేతవై యుండఁగా
నిన్ను సేవించు ప్రాప్తంబు చెల్లిందె- హా వేయు
నిం కేల, నే బోయెదన్, పుత్రమిత్రాది సంఘం
బుతో సౌఖ్యమున్ జెంద వే యంచుఁ- గన్నీరు
ముక్తామణుల్ రాలుచందంబుగా జారఁగా దీ
ర్ఘుఁడై, మానుగా వచ్చి త్వత్పాద రాజీవముల్
గాంచి, హస్తాబ్జముల్ ఫాలభాగంబునం జేర్చి-
రామా ధరాపుత్రా విపక్షేభ హర్యక్ష నీరేజ మి
త్రాన్వయాధ్యక్ష శ్రీరమ్యవక్షా సితాంభోజప
త్రాక్ష యుద్ధక్రియాదక్ష, యే నద్దశాస్యానుజుం
డన్ మహాపాతకుం డన్ భవద్దాస్యమున్ గోరి
త్వత్సన్నిధిం జేరఁగా వచ్చితిన్- నన్ను రక్షిం
చు కారుణ్యదృష్టిం గటాక్షించవే యంచుఁ,
దానంత వృత్తాంతమున్ దెల్పి ప్రార్థించఁ

గా, దిక్తునన్ దగ్గరం జేరి- మీయన్న నన్నాజిలో
మాఱొంగ నన్ భీతుఁడై, వార్ధిలోఁ జొచ్చినన్
స్వర్గమున్ జేరినన్ సర్వ లోకంబులో కేగి
నన్ వ్యోమమధ్యంబులో డాగినన్, మామకా
మోఘదివ్యాస్త్రముల్ వెంటనంటించి యారా
వణుం దుంచి- దైత్యాధిపత్యంబునీ కిచ్చెదన్-
వేయునింకేల, బ్రహ్మాదులం గూడి సన్నద్ధుఁడై వ
చ్చినన్, యుద్ధరంగంబులో నద్దురాచారు స్వా
మాత్య యుక్తంబుగా మృత్యువున్ గూర్చలే, నే
నయోధ్యా పురిన్ జూడఁగాఁ గోరి నట్లైన,
మాతండ్రి పాదాబ్జయుగ్మంబు తున్ దప్పినట్లం
చు- హస్తంబు తన్మస్తమందుంచి, నిర్భీతుఁగా
వించి- సౌమిత్రి యి కుంభకర్ణానుజున్ లంక
కున్ రాజుఁగాఁ బట్టముం గట్టవే యంచు మీరా
నతియంగ- నాచొప్పుగా నొప్పుగా నాచరింపం
గ- నీవంత నవ్వారిధిం దాఁట సర్వప్లవంగోత్త
మానీత శైలంబులన్ సేతుబంధంబు గావింప-
నా శైలముల్ గ్రుంగఁగాఁ గాంచి- కార్యేచ్ఛ వా
రాన్నిధిం గూర్చి ప్రాయోపవేశంబుగా మూ
డహోరాత్రముల్ నిష్ఠతో సుష్ఠుగా నుండఁ
గా- స్వస్వరూపంబుతోఁ గంధి గన్పించకాం

డలన్ దండిగాఁ దేల్చుచున్నన్, మదిన్ గ్రోధ
మున్జెందు- వారాన్నిధిం జూచి తే లక్ష్మణా, వీం
తగా నాభయం బెంతయున్ లేక, యుత్తుంగరంగ
త్తరంగంబు లొండొంటితోం దాఁక, మిన్నంటఁ
గా బొంగియున్నట్టి యీ బింక మింకింతు బా
ణాగ్ని చే- వేగఁ గోదండ మందీయవే- యంచు
పిల్లంది, దుర్వార నారాచ జాలంబు లావార్థి
పైనేయఁ- దత్కుంభి చాలా భయంబంది యు
న్నంతఁ- గోపాగ్ని చల్లార్చఁగా లేక, బ్రహ్మో
స్త్రము న్వింట సంధించి, వారాన్నిధిం ద్రేయ
బూనన్- స్వదేహంబు కంపింప నావాహినీనా
థుఁడే తెంచి, త్వత్పాద కంజాత యుగ్మంబు ద
ర్శించి, తాహస్తముల్ రెండు జోడించి, శ్రీ
మచ్ఛుభాకార భక్తార్తి సంహార లోకైకవీరా
సదాచార సర్వాధికారా మహోదార మో
గీంద్ర చిత్తాబ్జ సంచార మోదీనమందార బ్ర
హ్మాస్త్రపాతంబు కేనెంత వాఁడన్, దయంజూచి
నా నేరమున్ గాచి రక్షించు- నీవేమి వైపించి
నన్ నీటిలో ముంచకుండఁగాఁ దేల్చు నేనన్నఁ-
గారుణ్యదృష్టి న్విలోకించి, నా యస్త్రరాజం బ
మోఘంబు, నేదీని నెవ్వారియందన్ బ్రయో

గింతు, నీవే దగం దెల్పవే యన్న- నాయుత్తరం
బంను పాపాత్ములై సాధు సంతాపకృత్తోల్కు
లై దానవుల్ డాగియున్నారు, వారిమ్మహాస్త్రిం
బుచే రూపఱుం జేయవే, యంచు నవ్వాహినీ
భర్త విన్నవించఁగాఁ జాల హర్షించి- య
య్యుగ్రజ్వాలాస్త్రమున జ్వాల లాకూపారమై దైతేయు
లన్నిబుగాఁ జేయ నీవేయ. రాత్రించర వ్రాత
ముం జంపి, ధాత్రీస్థలిం దూటి పాతాళలోకంబు
లోనాటి, యయ్యస్త్రమే తెంచఁగా- వాహినీ
నాథుఁ డావింత సన్ సంతసంబందుచున్, రా
మ నీలాంబుదశ్యామ దేవారికాంతార దావా
నలుం డౌనలున్ ముందుగాఁ బంపి, యింపొందఁ
గాఁ బొందుగా సేతువుం గట్టఁగా నాజ్ఞఁగావిం
చి, యాకట్టపై నేగి, నీసేనలున్నీవు నీతమ్ముఁడుం
గూడి, బింకంబుతోఁ బొంకపున్ లంక సాధించి, వై
దేహిఁ జేపట్టు, మన్నన్ ముదంబంది- సుగ్రీవనీ
లాంగదాదిప్లవంగేంద్రసంఘంబులన్ జాంబ
వన్ముఖ్య భల్లూక యూథంబులం బంది, నానా
మహాశైల వృక్షాళిచే సేతువుం బ్రీతిఁ గట్టించి-
యుల్లాసివై వాసిగా వారిధిం దాఁటి- శాఖా
మృగాధీశ సైన్యంబుతో లంక కున్ లగ్గవట్టిం

చి- దుర్మార్గహాలర్ణ దేవతాద్రోహులన్ సా
ధుసంతాపకృద్దుష్కృ మోహాన్వితులన్ గోప
మాత్సర్యయుక్ కృత్రిమస్నేహయుతులన్ నీల జీ
మూతసంకాశ భీకృద్బృహద్దేహులన్ దుర్యశ
శ్ఛన్నులన్ శౌర్యసంపన్నులన్ మేఘనాదాతి
కాయాకలా సూయులన్ వీర దైతేయులంగూ
ల్చి- క్ష్వేళా నినాదాప్త దిక్కుంభి రాట్కర్ణ
నిర్భేదనోద్దీప్త నకుంభకర్ణున్ వెగన్ ద్రుంచి-
దేవేంద్రసంప్రేషితస్యందనం బెక్కి- తేజంబు
రాజిల్లఁగాఁ జాలఁ జెంపెక్కి- యందే దశాస్యా
రాతిముల్ నీవు లోకాపకారాంతి మూర్ఖావుఁడౌన
ద్దశగ్రీవుతో నాజిమున్ లీలఁగావించి బ్రహ్మాస్త్ర
పాతంబునన్ సాధు విద్రావణున్ రావణుం
గూల్చి- యమ్మారుతింగాంచి- మత్ప్రియాసన్నివు
దర్శించి, నా గెల్పు చందంబు, నప్పాప్ఠి కంఠాది
రాత్రించరుల్ లేక నిర్జీవులైనట్టి చందంబునుం,
జెప్పిరమ్మన్న- నవ్వాయుజుండట్టు లద్దేవికిం దె
ల్పి యేతెంచి, వైదేహి సందేశముం బొందుగాఁ
జెప్పినన్- నీవు నకుంభకర్ణానుజుం జూచి- సీ
తాంగనన్ రంగుగా మంగళ స్నాతఁ గావింప,
సద్వస్త్ర భూషా సుగంధానులేపాది కోపేతఁ

గావించి, రావింపుచూ యన్న. నక్తంచ రాధీ
శ్వరుండేగి, యాలీల శృంగారమున్ గాంతలం
బంచి చేయించి, త్వత్సన్నిధిం జేర్ప - వైదేహి
తా నీదు నిర్మోహవాక్యాస్త్రజాలంబుచే ఖి
న్ననై, కన్నులన్నీరు మున్నీరుగా జారి వక్షో
రుహ ద్వంద్వమున్ జారఁ - హా నాథ నన్నిట్టి యి
న్యాయముల్ బల్కుటల్ న్యాయమా నీకు, వై
దేహి పాపాత్మురాలంచు నీచిత్తమం దుంచ వద్దం
చు, నేచిద్ఘనం జొచ్చి యేతెంచఁగా మెచ్చెదీ
వంచు - దీప్తాగ్నిలోఁ జొచ్చి సంశుద్ధురాలైన
చోఁ జేరి - సీతన్ జగన్మాత నశ్రాంతమున్ పూ
తఁగా స్వాంతమం దుంచవే యంచు - బ్రహ్మాది
రుద్రాదు లేతెంచి ప్రార్థింపఁ జేపట్టి మన్నిం
చి - సాకేత సద్భక్తలోలా కృపాశీల నీ వేమి
గాంక్షించినన్ సంతసం బొప్ప నర్పించెదన్
గోర వే యన్న - నాకున్ సమస్తంబు పూర్ణం
బు, కోర్కుల్ మఱిన్ గల్గ, వల్లైన నొక్కింత
నే వేఁడెదన్, నా నిమిత్తంబుచే వానరుల్ ఘో
ర యుద్ధంబులోఁ జచ్చినా, రిత్తఱిన్ వీరిప్రాణం
బు లీవిమ్మ, శాఖామృగాధీశు లెందున్న నం
దెల్ల వృక్షంబులున్ బండ్లతో నుండఁగాఁ, గంద

మూలాదులున్ స్వాదు నీరంబునుం గల్గియుం
డంగఁ జేయంగదే యన్న - నాతండు వాలీలగా
మేలుగాఁ జేయ - దైతేయ బాణాహతిన్ గన్న కా
యంపు గాయంబులం బాసి భాసిల్లుచున్, వాన
రాధీశ్వరుల్, నిద్ర మేల్కొన్న చందంబుగా
లేవఁగా, సంతసం బందుచున్ - దశకంఠా
నుజున్ బట్టి పట్టభద్రున్ దారార్కమై యుండఁగాఁ
గట్టి - సీతాసుమిత్రాత్మజాతుం గూడి, సేనా
సమేతంబుగా, యక్షరాట్పుష్పకం బెక్కి -
భూజాతకున్ ద్రోవలో నాజివృత్తాంతముల్ దె
ల్పుచున్ - జక్కనౌ పెక్కుదేశంబులున్ వాహి
నుల్ గానలున్ గోనలున్ జూపుచున్ జాగి - వే
గన్ భరద్వాజ మౌనీంద్ర సాన్నిధ్యమున్ జే
రి, సద్భక్తిచే మ్రొక్కి - యయ్యంజనానందనుం
జూచి - మా కైకయీపుత్రు నీక్షించి, తద్భావ
ముం గాంచి, నా రాక విన్పించి రమ్మీవు పొమ్మం
చు వేఁ బంపఁగా - నాహనూమంతుఁ డమ్మేటి ద
ర్శించి, యుష్మత్కథాజాలమున్ లీలగా నంత
యున్ జెప్పఁగాఁ - జాల హర్షించి శత్రుఘ్ను
వీక్షించి, నీ వయ్యయోధ్యాపురం బెల్ల శోభిల్లఁ
జాలాపతాకాద్యలంకార సంపత్తి రంజిల్లఁ జే

యుంచుమా, యుత్సవం బెల్లెడన్ జాటఁ బంపిం
చుమా, సింధుబంధాది చిత్రంబు లెల్లన్ విచిత్రం
బుగా రాజవాగార మధ్యప్రదేశంబులన్ వే
గ వ్రాయుంచుమా, జానకీ మందిరంబెల్ల రమ్యం
బు గావించుమా- దుష్టుఁడౌ రావణుం ద్రుంచి
యేతెంచె మారాముఁ, డెల్లుండి పట్టాభిషిక్తుం
డగుంగాన మీరెల్ల రానర్హు లంచున్, సమస్తావ
నీనాథులం బోడి తెప్పించవే, యంచు బంపించఁ
గా- నాతఁడున్ వేగ సాకేతమున్ జెంది, తాన
ట్లుగావించి, సంప్రీతితో మాతలం జేరి, మీరాక
విన్పించఁగా- వారలున్ బంధు మిత్రాది భూ
మీశులున్ దోడరా, నుత్సవం బొప్ప శత్రుఘ్నుఁ
డేతెంచి, తత్సోదరుం గాంచి సేవించ- వారం
దఱుం గూడి యక్షత్పదాంభోజముల్ గాంచి-
త్వత్సోదరుల్ మ్రొక్క దీవించి, మీ యంకపీ
ఠంబునం దుంచి మన్నించి- కౌసల్యకున్ గైక
ట్లా సుమిత్రా మహాదేవికిన్ వేడ్క- సాష్టాంగ
దండ ప్రణామంబుఁ గావించి- వారెంతయున్
ప్రేమ మీరంగ దీవింప నద్దేవరల్ సెంది- తత్పు
ష్పకం బక్కడన్ డిగ్గి పూజించి యక్షేశ్వరుం
జేరఁ బోఁ బంప- తానంతగాఁ నిష్టదైవంబులౌ

పాదుకల్ గొంచు నక్కైకయీ పుత్రుఁడే
తెంచి సేవించి- నీయాజ్ఞ నేనిత్య మీపాదుకా
ద్వంద్వముం బూజగావించి సేవించి, రాజ్యా
ధికారంబు నర్పించి, ధాత్రీతలంబెల్ల నేరొప్పఁ
గాఁ దప్పకేనుండఁ బాలించినాఁ డంచుఁ- దత్పా
దుకల్ దత్పదాబ్జంబులం గూర్చి భూభారమ
ర్పించి- యీ తాపసాకారమున్ వేగ వర్జించి,
భూపాల వేషంబుతో నిటికీవేళ నంచేయవే,
యంచుఁ బల్కం- గటాక్షించి. సైదోడలంగూడి,
యభ్యంగన స్నానమున్ లీలఁగావించి- హైమాం
బట్టుపుట్టంబులొయ్యారమింపారఁగాఁ దాల్చి,
వేసిస్తుగాఁ గోవ కస్తూరిబొట్టొప్పఁగా దిద్ది, పాటీ
రపంకంబు నీటొంద నైఁ బూసి, రత్నప్రభాదీ
పితంబైన యాకల్పముల్ పొల్పమీరంగఁ గీలొ
ల్పి- సందాత్ములై యిందులందందసేవింపఁ బూ
ర్వాద్రిపై నొప్పు పూర్ణేందునిం బోలి యు
త్సన్నతంబైన తేరెక్కి- ముక్తాతపత్రంబు నై
కేయి పుత్రుండు పట్టంగ, సౌమిత్రి శత్రుఘ్ను
లత్యంత సంతోషిత స్వాంతులై భక్తితోఁ జా
మరల్ వీవఁగా- ముందఱన్ వెనుకఁ బార్శ్వ
ప్రదేశంబులన్ మానవాధీశ్వరుల్ రాతుసాధీ

శ్వరుల్ వానరాధీశ్వరుల్ గొల్వ - నస్మానులున్
బ్రహ్మవిద్వాంసులున్ వాహనారూఢులై గూడి
రా - వెంటఁ గౌసల్యతో కేకయాధీశ పుత్రి సు
మిత్రాబ్జపత్రాక్షులున్ కీశ కాంతామణుల్
వేడ్క నేతేర - సీతా సమేతుండవై బాగుగా నే
గఁగా - వాంశికుల్ వైణికుల్ గాయకుల్ పా
ఠకుల్ మాగధుల్ భూసురుల్ వందిబృందంబు
లున్ సందడిన్ మంగళధ్యానముల్ సేయ - న
త్యంత శృంగార భంగియుతాంగంబుగం బొల్చు
వారాంగనల్ నృత్యముల్ సల్పఁగాఁ బంచవా
ద్యమ్ములున్ మ్రోయఁగా - జాంబవంతుండు నీ
లుండు రంభుండు తారాదులున్ హేమ వేత్రం
బులం బూని, సొంపారఁగా భూసుర క్షత్రవి
ట్ఛూద్ర సమ్మర్దమున్ బాపుచున్ బోవ - పు
ణ్యాంగనారాజి నీరాజనంబుల్ మహాభక్తి చేక
క్తిచే నీయఁగా - రాజమార్గంబులో రాజసం
బొప్పఁగా రాజబింబాననల్ గమ్యహర్మ్యంబు
లందుండి లాజప్రసూనాక్షతల్ ముత్యముల్ చ
ల్లఁగా - సర్వసైన్యంబుతో వైభవంబొప్ప సా
కేతమున్ జెంది - పట్టాభిషేకోత్సవ శ్రీలఁ జె
న్నొంది - దుర్మార్గులం బట్టి శిక్షించి, సన్మా

కులం గాచి రక్షించి - ధాత్రీజన వ్రాతమున్
బుత్రసంఘాతమున్ గావిచారించి - వాతాగ్ని
నీరంబులున్ మీఱిరాకుండ వారించి - పృథ్వీస్థ
లిన్ స్వర్గ తుల్యంబుఁ గావించి - యాఱైదు
వేలేడు లేకాధిపత్యంబుగా భూమి పాలించవే-
దేవ సంసార వారాశిలో నీదు నన్నున్ మదీ
నే సుభద్రియ్యనానొప్పు దాసానుదాసిన్ గృ
పాదృష్టి నీక్షించి - త్వత్పాద కంజాత పోతం
బునం దుంచి - తత్కర్ణధారుండవై, నీదుమో
క్షాస్పదంబైన వైకుంఠమన్ పారముం జేర్చి-
రక్షించు రక్షించు - ధారాధరశ్యామ లోకాభి
రామా నతాబ్జాత భౌమా రమాకామ వైకుంఠ
ధామా సురారాతిభీమా రణోద్దామ భూపా
లసుత్రామ రామా నమస్తే నమస్తే నమః॥

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీరాములు.

శుభమస్తు. అవిఘ్నమస్తు.

శ్రీకోదండరామశతకము మొదలగు వానిలోని పద్యములు.

STANZAS FROM SRI KODANDARAMA SATAKAMU &c.

సీ॥ వైష్ణవాంబుధిశీతకరుండన- ధారుణిపై నవ
తారమొంది। చేతనరక్షణ సేయఁగ మదినెంచి-
శ్రీవత్స గోత్రంబు సిరులు మించ। రామానుజా
చార్య రమ్య నామముఁ బూని- దాక్షిణ్య మొ
ప్పంగ దాసులకును। గురుపరంపరయును గు
రుఁగఁ దిరుమంత్ర- రాజము ద్వయమును గ్రమ
ము గాను॥ లలిత చరమార్థ- మంతయుఁ దెలి
యఁ జేసి। వనజలోచన భక్తుల మనిచి నావు।
చారు వైశాఖపురధామ జగ్గరాయ। దాసహృ
దయాబ్ధిసోమ కోదండరామ॥ ౧ ॥

శ్రీవధూకామ రక్షితనతసుత్రామ- ధారా
ధరశ్యామ దనుజభీమ। పతితపావననామ భవ
నాశనోద్దామ- నవతులసీదామ భవుకసీమ। ని
హతఖలస్తోమ నిర్జితభృగురామ- శుభగుణారా

మ రక్షో విరామ। నిఖిలరాజలలామ నిగమస
న్నుతభూమ - యవనికన్యా హృదయాభిరామ॥
రాజ దమరావతీనాథరత్నధామ। జలజభవ ము
ఖ్య దేవతాసార్వభౌమ। చారువైశాఖపురధా
మ జగ్గరాయ। దాసహృదయాబ్ధిసోమకోదండ
రామ॥ ౨॥

దశరథేశ్వర పుత్ర దానవకులజైత్ర - భక్తా
బ్జమిత్ర పావనచరిత్ర। పాలితరవిగోత్ర పాక
శాసన మిత్ర - సీతాకళత్ర రాజీవనేత్ర। నార
దస్తుతిపాత్ర నీరదనిభగాత్ర - ధవళాంశువక్త్ర
సంతతపవిత్ర। యాచితకౌశికసత్ర యాప్తభూ
రుహచైత్ర - విద్విష తాటకావన వీతిహోత్ర॥
దారుణోదగ్ర దురితలతాలవిత్ర। భూరి ధైర్య
నిరాకృతమేరుగోత్ర। చారువైశాఖపురధామ
జగ్గరాయ। దాస హృదయాబ్ధి సోమ కోదండ
రామ॥ ౩॥

సకలశుభాచార సన్మునిమందార - జలరాశి
గంభీర ఖలవిదార। భక్తార్తిసంహారక పాపావళీ
దూర - యతిమనోహరాకార లోకైకవీర। శాంతి
గుణాగార సర్వవిద్యాధార - సుందరాకార
యానందపూర। దీనపోషవిచార దివ్యగుణోదా

ర- భూరిదయాసారపూర్ణ ధీర॥ ధీరమాకా
మినీ మణిచిత్తచోర। పంక్తిరథనామ మేదినీపతి
కుమార। చారువైశాఖపురధామజగ్గరాయ। దా
సహృదయాబ్ధిసోమ కోదండరామ॥౪॥

సీతాహితాశ్లేష సింధుభీషణరోష- కలితా
ర్యఘుశూర్రష లలిత వేష। ఘనదయాపీయూష
కౌస్తుభమణిభూష- విరచితామరతోష విగతదో
ష। కృతవిద్వ దభిలాష ఖిన్నచేతనపోష- వితత
ఖలద్వేష చతురభాష। విదితసర్వవిశేష విహి
తవిప్రోన్మేష- హాత్రసుందమోష పాపౌఘశోష॥
గురు మహిమాతిశాయి భాసురమనీష। గాఢనతమ
ర్త్య మోహాంధకారపూష। చారువైశాఖ పుర
ధామ జగ్గరాయ। దాసహృదయాబ్ధిసోమ కో
దండరామ॥౫॥

విఖండితేశ్వరచాప విజితలంకాద్వీప- రవివం
శదీప తీవ్రప్రతాప। విదితశాస్త్రకలాప విహిత
వాయసతాప- కుసుమేషురూప తామసదురా
ప। శ్రుతిమధురాలాప కృతనతార్తి విలోప- క
రుణానదీప యక్షయకలాప। సజ్జననిక్షేప శ
త్రుభీకరకోప- కుటిలప్రతీప సద్గుణకలాప పా
ప్తనరపాప హృతదానవావలేప। రాఘవత్యా

ప యంచితామోఘ రూప। చారువైశాఖ పుర
ధామ జగ్గరాయ దాస హృదయాబ్ధి సోమ కో
దండరామ॥౬॥

రావణమర్దన రాజీవలోచన- మారీచసూ
దన మహితకదన। వాలివిధ్వంసన భూలోకపా
లన- పాపవినాశన రూప మదన। వారిధిబంధన
వసుధేశనందన- సురనాయకావన సుభగవదన।
హరచాప ఖండన హరివంశమండన- వరభక్తి
వర్ధన వనధిసదన॥ శార్ఙ్గముఖదివ్యసాధన స
రసహాసన। మునిమనోనిత్య నివసనకనకవసన।
చారువైశాఖపురధామ జగ్గరాయ దాస హృద
యాబ్ధిసోమ కోదండరామ॥౭॥

దశముఖ ప్రతిపక్ష దైవతావనదక్ష- పాం
డవపక్ష శ్రీవత్సవక్ష। పరవీరమాతంగ భంజనహ
ర్యక్ష- ఖరరూక్ష సంశ్రితకల్పవృక్ష। దీనపోష
ణదీక్ష భానువంశాధ్యక్ష దళదంబుజాక్ష శీతల
కటాక్ష। ఘోరదానవశిక్ష కోపవిరూపాక్ష- ద
త్తదాసవిమోక్ష దానయక్ష॥ కలితమౌనిజనా
పేక్ష గరిజతోక్ష। విహతమకరాక్ష విహితభూ
విబుధరక్ష। చారువైశాఖపురధామ జగ్గరాయ।
దాసహృదయాబ్ధిసోమ కోదండరామ॥౮॥

దండంబు పద్మజాఖండలాది స్తుత- దండంబు దానవదర్పదమన। దండంబు కృతకరి దైన్యనివారణ- దండంబు శత కోటి తరణి తేజ। దండంబు పక్షిపన్న తాపస రక్షణ- దండంబు ప్రహ్లాదతాపహరణ। దండంబు కలశాబ్ధి తనయామనోహర- దండం బఖండ భూమండలేశ॥ వందనము నీకు సనకాది వందనీయ। మ్రొక్కుఁ గైకొని కరుణించు మోహనాంగ। చారువైశాఖపురధామ జగ్గరాయ। దాసహృదయాబ్ధిసోమ కోదండరామ॥ ౯॥

విఘ్ననాశనదక్షు విబుధారికులశిక్షు- విష్వక్సేనాధ్యక్షు విమతరూక్షు। సకలవిద్యాధుర్యు నన్యనిస్తుతచర్యు- పరమపారాశర్యుఁ బ్రస్తుతించి। యతిరమ్యగుణసాంద్రు నభినవచంద్రు- శ్రీవ్యాసబుధేంద్రుఁ జేరి మ్రొక్కి॥ రసికజనముల మనములు రంజిలంగ। నీశతకంబు వినిపింతు చిత్తగించు। చారువైశాఖపురధామ జగ్గరాయ। దాసహృదయాబ్ధి సోమ కోదండరామ॥ ౧౦॥

సీతాసతీనాథ సేవ నీకొనరింతు- నేఁ జేయఁ బూనిన నీదు కృతిని। మానుగా నవరస మాధుర్య గాంభీర్య- వాగ్భూషణంబుల వరలఁ జేయు।

వాక నీనామముల్ నాపలుకు తప్పవు. బాయం గాఁ జేయు సుపర్వతటిని। తనయందుఁ గ్రుంకు పాతకుల పాపంబుల నపుడె పాయఁగాఁ జేయు న ట్టనంత॥ బుధులు మెత్తురుగద నిన్ను భోగద నవ ని। దుర్మతులు నిందసేసిన దోసమేమి। చారు వైశాఖపురధామ జగ్గరాయ। దాసహృదయాబ్ధిసోమ కోదండరామ॥౧౧॥

గరుడ విద్యాధర గంధర్వచారణ యక్ష కి న్నరముఖ్యు లమరవరులు। సనకాది మునులును సకల సత్కవులును. నిఖిల లోకంబులు నిగమ ములును। పద్మసంభవుఁడును పార్వతీశ్వరుఁ డును సురగణగురుఁడును సురగవిభుఁడు। నిన్ను సన్నుతిసేయ నేరరుతగురీతి నాకు వశంబౌనె లోకవంద్య॥ భవభయంబెల్లఁ బాయనో భక్తవరద। తోఁచు క్రియమున నుతియింతుఁ దోయజాక్ష। చారువైశాఖపురధామ జగ్గరాయ। దాసహృదయాబ్ధిసోమ కోదండరామ॥౧౨॥

పల్లవంబులమీరు పాదయుగ్మముతీరు. భుజ గంబులను గెల్చు భుజయుగంబు। రాకేందు చెలువు నిరాకరించును మోము. కమలంబులను గేరుఁ గన్నుదోయి॥ బంధుజీవములీవిఁ బరిహసించుము

మోవి- కాంచనపుష్పంబు మించునాస। మద
ముని ధర్మంబు నదలకించును గోమల్- ముకు
రంబులనుబోలు ముద్దుచెక్కు॥ లుండమగు నీదు
రూప మెల్లపుడు నామ। మానసంబున బాయ
దు మరువవశమె। చారువైశాఖపురధామ జగ్గ
రాయ। దాసహృదయాబ్ధిసోమకోదండరామ॥

మచ్చంబవైయబ్ధిఁ జొచ్చి సోమకుఁద్రుంచి-
వేధకిచ్చితి శ్రుతుల్ సాధులీల। మందరం బం
భోధి మగ్నంబుగాఁజూచి- కూర్మమైయెత్తితిగో
పులలర। సితవరాహంబవై క్షితినుద్ధరించితి- క
నకాక్షు నాహవంబున వధించి। నరసింహ మూ
ర్తివై పరభక్తుఁ బ్రోచితి- కనకకశిపు నల్క దు
నిమివైచి। పరగ వామనతనువొంది బలిని వేఁడి।
యింద్రునకు ముజ్జగంబులనిచ్చితీవు। చారువైశా
ఖపురధామ జగ్గరాయ దాసహృదయాబ్ధిసోమ
కోదండరామ॥౧౪॥

పరశురాముఁడనంగ ధరఁబ్రసిద్ధివహించి-
పలుమారు వెదకి రాజుల వధించి। భూమిఁగశ్య
పునకుఁ బ్రేమతో నర్పించి- మునివృత్తి నుంటివి
ముదము గదుర। దశరథాత్మజుఁడవై దశకంధరు
నిగూల్చి- శ్రీదేవిఁ దెచ్చితి చెలువుమీర। బలుఁ

డవై దైత్యులఁ బలువురఁ బొలియించి- భూభార
మడఁచితి బుధులు వొగడ॥ నసురవంచన బౌద్ధుం
డవైయొనర్చి। తిఁకవధింతువు కల్కివై యెల్ల ఖ
లుల। చారువైశాఖపురధామ జగ్గరాయ। దాస
హృదయాబ్ధిసోమ కోదండరామ॥౧౫॥

తల్లియుఁ దండ్రియుఁ దాతయు దైవంబు-
సకల బాంధవులును సఖులు నీవె। నీ పదాబ్జం
బులే నేనమ్మితిని చాల- నీకన్న మఱి దిక్కు నా
కుఁ గలదె। కోరిక లెడలించి కామినన్నేలవే-
దుర్గుణంబులఁ బాపు దురితదూర। జగతి నిన్
బోలు రక్షకులెందు గలుగరు- తలఁపనన్ బో
లు పాతకులు లేరు॥ పతితపావన నీకన్న నితరు
లెవరు। నన్ను గావ సమర్థు లనాథనాథ। చా
రువైశాఖపురధామ జగ్గరాయ। దాసహృదయా
బ్ధిసోమ కోదండరామ॥౧౬॥

వరగౌడేవంశాబ్ధి పర్వశశాంకుండు- పూ
త చరిత్రుండు పుణ్యరతుఁడు। ఘన యశోనిధి
యునై యొనరు జగ్గారాయ- వలనఁ జెల్లమ గ
ర్భ తలమునందుఁ। బ్రభవించి మదినెసుభద్రి
యంచును జను- లనన్ను నీదాసినైన నేను। కను
బ్రస్తుతించితి నేచిన భంగిని- నిరతంబు కుద

మొప్ప నీవు నాదు॥ హృదయమునుండి భవ
బంధమెడలఁజేయు। తప్పులోఁగొని కరుణించి
దాస్యమొసఁగి। చారువైశాఖపుర ధామ జగ్గరా
య। దాసహృదయాబ్ధిసోమ కోదండరామ॥౧౭॥

ఘనకవీశ్వరులార కారుణ్యపరులార- పండి
తోత్తములార భవ్యులార। మీకానతులు భక్తి
మీరంగఁ గావించి- విన్నపంబొనరింతు వినయ
మొప్ప। గణవర్ణనియమ ప్రకారంబు లెఱుఁగ
ను- యతిపద్ధతియుఁ బ్రాసగతియు నెఱుఁగ।
ద్యాకృతుఁ బొగడఁ బాపము వాయుననుచును-
జేసితి నీకృతి చిత్తగించి॥ పరిహరించ కొండీ
యిందు నేరసులున్న। జక్కఁగా దిద్దుఁడీ సుప్ర
సన్నమతిని। వీరల ముఖను పారస్యనిధులఁజేయు।
వారెకవ పెద్దలెన్న నీవసుధలోన॥౧౮॥

(సీసమాలిక) సకలాగమోద్ధాన జలచ
రేంద్రుని రక్ష- కమఠాధినాథుని కలితరక్ష। పో
త్రికులాంభోధి పూర్ణ సోముని రక్ష- సింహా
ద్రిపతి నరసింహు రక్ష। వైకుంఠవాసుని వా
మనాత్ముని రక్ష- పరశురామేశుని పరమరక్ష।
రవికుల తిలకుని రామచంద్రుని రక్ష- రాజస
హాయుహాల ధరుని రక్ష। బుధజన సన్నుత బుద్ధ దే

వునిరక్ష- కమనీయ లావణ్య కలికి రక్ష। గోపికా లోలుని గోపాలకునిరక్ష- తిరువేంగడత్తాను కర మురక్ష। శేషావతారుని శ్రీధరుసంరక్ష- తామ రసాక్షు మాధవునిరక్ష। కౌస్తుభభూషణు గరు డవాహనురక్ష- భాగవతోత్తమ భవ్య రక్ష॥ ధ న్యచరితుని హరిజనార్దనుని రక్ష। పవనపరిపా లకుండు కేశవుని రక్ష। నీరజోదర వరమని నిత్య రక్ష। రాఘవునిరక్ష గొడెజగ్గరావు కెపుడు॥ ౧౯

ఈ రేడులోకముల్ ధారాళముగనుండు- భ వదాజ్ఞలోపల భక్తవరద। జనులుభవాబ్ధిలో ము నింగి తేలుచునుండఁ- గనికరించవు గదా కలితచ రిత। కనికరించకయున్న జనులబాధను గూర్చి- క లితోక్తులాడవు కమలనయన। కలితోక్తు లాడక కలుషాత్ములని వారిఁ- బరిహరించెదవేల పరమ పురుష॥ తగవుచెప్పంగనీకొరుల్ తగరుగాని। ప్ర జలఁబాలించకుండుట పాటిగాదు। దీనమందార నీకంటె దిక్కు గలదె। వర విశాఖ పురాధీశ హరి రమేశ॥౧॥

భవదాజ్ఞ లేకున్న భాసురంబుగఁ బత్రి- నై నవలించునా మధుర భావ। పరగఁ జేతనులకుఁ

పాప పుణ్యంబులు- కధికార మున్నదా యసుర
మథన। కొందఱు సౌఖ్యంబు కొందఱు దుఃఖంబు-
కొందఱు మోక్షంబు కొందఱధిక। నారకంబులఁ
జెంద నయచారివయ్యాను- వీక్షింపవేటికి విమల
చరిత॥ దీనరక్షక కరుణాసదీప యనుచు। సన్ను
తింతురునిను సురల్ జనులకెల్ల। హితవుగాము
క్తి యొసఁగని హేతువేమి। వరవిశాఖ పురా
ధీశ హరిరమేశ ॥౨॥

ఈరేడు లోకముల్ తాలుమా లొనరింపఁ-
బుట్టింపరక్షింపఁ బొలియఁజేయ। కర్త వింతి
యొకాని గాసిపాలైయున్న- సకలభూతములకు
సముచితముగ। దుర్బుద్ధిఁ దొలగించి దోషంబు
లనణంచి- యుష్మత్పదాంభోజ యుగళమందు।
సద్భక్తి గలిగించి సంసార మెడలించి- హాయి
జ్య మొనరూపఁ జాలవా కొట॥ జీవులను మా
యాపైఁగప్పి చిక్కువఱచి। మోక్షయత్నంబొ
నరఁరు మూర్ఖులనుచుఁ। బరిహరించిన దికేట
ది పరమపురుష। వరవిశాఖ పురాధీశ హరి
రమేశ॥౩॥

కాంతుండు లేకున్నఁ గడు పేదవైయున్నఁ-
బుత్రులు బాలతఁ బొంది యున్న। మిత్రులు శ

ములై మేలెఱుంగకయున్న - తిరిపెమేయూరను దొరకకున్న। దీనపోషకుఁడైన దేవచూడామణి-కనికరంబెదఁ బూని కావకున్న। తన సహోదరులకు ధనధాన్యసంపదల్ - కరము ప్రభుత్వంబు గలిగియున్న॥ భ్రాతృగృహవాస మింతికి భవ్యమగునె। వారి కుటిల వచశ్శరవ్రజము నాటి। బాధపడు కంటె దేహంబుఁ బాయుటొప్పు। హీనమైయున్న బ్రదుకేల మానినులకు ॥ ౪ ॥

పాప్యకారులఁ గొల్వక భవముదొలఁగఁ। దలచి శౌరిని భజియింప ఫలముగలదె। క్షుధకు సిద్ధాన్న మొల్లక క్షుద్రమతిని। సారవగు ధాన్యమును గోరసౌఖ్యమగునె॥ ౫ ॥

శ్రీరంగా భవదంఘ్రి నీరజములేఁ జింతింతు త్వద్దర్శనం। బేరీతిన్ ఘటియింపఁ జేసెదవొ నా కా యాత్ర సిద్ధింపఁగా। సార ద్రవ్యము ప్రాపు లావు వరదా సర్వంబు నీవేసుమీ। నేరం బెంచక నన్ను జేపట్టఁ గదవే నీ చెంత రంగేశ్వరా॥ ౧ ॥

రంగారంగ యటంచు నిర్మలముగా రాజిల్లు కావేరిలో। శృంగారంబుగ గుడింక భక్తి దన

రన్ శ్రీవైష్ణవ స్త్రీలతో। రంగుల్ మీరిన భూ
షణా వళులతో రమ్యంబు దీపింప ను।ప్పొంగ
ని న్ను భజింప వేడుకయెడున్ బూజింప రం
గేశ్వరా॥౨॥

నీకారుణ్యము గోరియుందును గదా నిన్నా
త్మ భావించెదన్। నీకంటెన్ మఱి దిక్కు వేఱే
గలదా నెయ్యంబుతో బాంధవుల్। లోకుల్
వెంట జనంగ నేగి నిను నాలోకించు భాగ్యోన్న
తిన్। సాకల్యంబుగ నా కొసంగు సుయశా స
ర్వేశ రంగేశ్వరా॥౩॥

భారాళంబుగ మత్ప్రమోదకుని చేతన్
నిన్ను దర్శింపఁగా। సారాచారముగాఁగ నా
క్షి గొని నే సంతోషిత స్వాంతనై। వారల్ తం
దర నొంద వేగిరము రా సద్భక్తి సేవింతు నా
భారంబెల్ల వహించు రంగమునకుం బంపించు
రంగేశ్వరా॥౪॥

(మత్తకోకిల) మేలుగాఁ బ్రతిమాలఁగాఁ
జలమేలరా వెత జాలురా। జాలి నొందఁగ లే
దురా నిను సన్నుతింపఁగఁ జాలరా। మేలనీవయ
రాదురా నను నేలరా వగఁ బాపరా। జాలమేల
విశాఖపట్టణ జానకీ హృదయేశ్వరా॥౫॥

(మత్తకోకిల) ఎంతవేఁడిన నూరకుందువు
యెప్పుడుం దయ చేయవో। పంతగించుట కెంత
దానను బ్రోచు నీవని నమ్మితిన్। అంత కంతకు
లావుదప్పును నాయసంబిఁక నేలనీ। చెంత నుండె
ద రంగధామముఁ జేర్చవే పరమేశ్వరా॥౬॥

దేవా నే నపరాధి నైతిఁ దొలుతన్ దేజం
బు రాజిల్లఁగాఁ। గ్రాహిణ్యంబున వైష్ణవోత్తము
లు త్వత్పాటీరమున్ బాపఁగా। నావేళన్ భ
వదీయ సుందరతనాకల్పంబు గాఁదోఁచ నీ। సే
వల్ తప్పు క్షమించి నా కొసఁగవే సింహాచ
లాధీశ్వరా॥౧॥

పిసంబైన వివేకమున్ సుగుణమున్ విజ్ఞాన
మాచారమున్। వాసిన్ బుణ్యము నేనెఱుంగ
ను మనోవాక్కాయకర్మంబులన్। దాసిన్
నన్ను దరింపఁ జేయుటకునై దాక్షిణ్యభావం
బుతో। శ్రీపారంబగు భక్తి యుక్తి నిడవే సిం
హాచలాధీశ్వరా॥౨॥

సామీ భాగవతాపచారములు నే సర్వం
బు గావించితిన్। సామాన్యంబులు గాని పా
తకములన్ సంతోషనై చేసితిన్। నా మోసం

బున కెద్దిమేర వినరన్ నాధారముల్ బూని నా।
క్షేమం బించుక చింత సేయవె దయన్ సింహా
చలాధీశ్వరా॥౩॥

నీ సామర్థ్యము మెఱుంగఁ జాలరు సురల్ నీ
తేజ గర్భాంతకులున్। నాశీలంబును విన్నవించితిఁ
గదా నాకర్మవశంబౌనె నా। యాశాపాశ
ముఁ బాపి మన్మనములో నశ్రాంతమున్ నిల్ప
వే। శ్రీశా త్వత్పదపంకజాత యుగమున్ సిం
హాచలాధీశ్వరా॥౪॥

దైవాధీనము లోకము। శ్రీవరు నాజ్ఞకును ద
ప్ప శివునకు వశమా। యేవిధిని గల్గు మోక్షము
భావజగురుఁ డివ్వకున్నఁ బ్రాజ్ఞులకైనన్॥౫॥

మునివరులకు లావకపద। వనజంబులయం
దు భక్తిఁవడి నొసఁగితి చే।తనులకుఁ గలిగించిన
వా। రెంతము వినుదలచలేరె యంబుజనాభా।

శ్రీరాములు.

శ్రీరఘునాయకశతకము.

SRI RAGHUNAYAKA SATAKAMU.

శ్రీకరుణాకరా చరణసేవకలాలస భక్త
సాదరా। లోకమనోహరా విబుధలోకవరా గు
రు రాజశేఖరా। భీకరసంసృతిద్రుమ విభేదనిశా
త లస త్కుఠారధా।రా కలుష ప్రవర్గ భిదు
రా యతినాయక దీనపోషకా॥౧॥

శ్రీరమణీకళత్ర సరసీరుహనేత్ర జగత్ప
విత్ర స। త్సారసబృంద మిత్ర సురసన్నుతిపా
త్ర నరేంద్రపుత్ర శృం। గార సమగ్రగాత్ర జ
నకగ్నవిదారణ కృచ్చరిత్ర శ్రీ। నారదమాని గీ
తచరణా రఘునాయక దీనపోషకా॥౨॥

వరకరుణానిధీ విమలవాదవిధీ గుణరత్నవా
రిధీ। నరరథసారథీ విహంగనాథరథీ విహితార్య
సన్నిధీ। పరికరితేషుధీ విపులభవ్యసుధీ గతవై
భవావధీ। స్థిరముగసన్నుతించెదను శ్రీరఘునా
యక దీనపోషకా॥౩॥

సకల గుణాభిరామ మునిసన్నుత నామ సు
రారిభీమ పావకసఖనందన ప్రమదవారిధిసో
మ ధరాలలామ ఘోరకుమద్దైత్యసంచయ
విరామ పరాక్రమ కీర్తి ధామ రామ కమల
ధామరామ పరమా రఘునాయక దీనపోషకా॥

కలుషసరిత్తరీ దనుజకుంజరకరీ శ్రితలోకహృ
ద్గరీ యలఘు దయాఝరీ హతబలాంచదరీ వి
పులోక్తిమాధురీ సలలితచాతురీ కలితసచ్ఛుభ
రీ పరతత్త్వవైఖరీ ఖలగజకేసరీ గుహసఖా ర
ఘునాయక దీనపోషకా॥౫॥

ఆగమసార చక్రధర యాదవవంశవరా ప
రాత్పరా భాగవతాదరా వినత పాపహరా
జగదేకసుందరా సాగరమందిరా సుగుణ సా
గర సేవక వజ్రపంజరా రాగమదాంధ శిక్ష
ణపరా రఘునాయక దీనపోషకా॥౬॥

సేవకరక్షకా విమత సింధుమదక్షయకారి
సాయకా భూవరనాయకా దురిత భూరుహ
పావక షట్పదాలకా భావజరూపకా దివిజపా
లక యాశ్రిత మోక్షదాయకా కావవె నన్ను
గోపకసఖా రఘునాయక దీనపోషకా॥౭॥

కదన కఠోర కామరిపు కార్ముక ఖండన స

త్యభాషణా। సదమలవాసవాది సుర సన్నుత
ఖండన దైత్యభీషణా। మదగజ సింహయాన
మణిమండన సింధుశయాన భక్తదై। న్యదళన
దక్షిణా వరగుణా రఘునాయక దీనపోషకా॥

మాధవరూప భావభవమానిత పత్రిరథే
శసంభవా। భూధవ కేశవా కుమతి భూధరవా
సవ శాంతభావనీ। క్ష్మాధవ వాసుదేవ ఖలరా
తుసశాత్రివ దేవ దేవదే।వా ధరరాజధైర్య వి
భవా రఘునాయక దీనపోషకా॥౯॥

పావన గతిలాప పరపక్ష నివారక చాప
గోపికా। భావహరానులాప ఘనపంకజ బాంధ
వవంశదీపదే। వా వన సుప్రతాప పశితాశన
భీకరరూప సింధుతా। పావహా కోప నిర్భర
కృపా రఘునాయక దీనపోషకా॥౧౦॥

నిరతము త్వత్పదాబ్జములు నెమ్మదిఁ బూను
పరాశరాత్మజున్। సురుచిర లీలఁ గొల్చెదను
సొంపమరన్ నినుఁ బ్రస్తుతింపఁగా। సరస కవి
త్వ వైఖరిని జక్రిగ నా కొనఁ గూడఁ జేయు
మో। తరణికులేశ భక్తవరదా రఘునాయక
దీనపోషకా॥౧౧॥

శ్రీవనితాశిరోమణికి సేవ యొనర్చినమునర-

రించెదన్। భావమునందు సత్కవులఁ బాయ
కనిల్పి భజింతు నాకు తత్వ। తావకనామముల్
బలుకు భాగ్యమొసంగి యనుగ్రహింపు నా। నా
విధభక్తపాపహరణా రఘునాయకదీనపోషకా॥

పసగు చంపకోత్పలము లింపుగ నూఱొన
గూర్చిన వానిచే। నీపదనీరజాతముల నిండినవే
డుకఁ బూజఁ జేసెదన్। బ్రాపుగఁ దావకీన కృ
ప భాసిల నంతయుఁ జిత్తగించుమా। న్నా పరప
క్షధైర్యహరణా రఘునాయక దీనపోషకా॥౧౩

రాకశశాంక చంద్రికల రాజితహారమరాళ
మల్లికా। స్తోకపటీరహీరముల దోపము నెంచు
సుకీర్తినొప్పరా। మా కమలాక్ష గైకొనును
మానుగ నాదుకవిత్వ మాలికన్। నాకపురాధినా
థశరణా రఘునాయక దీనపోషకా॥౧౪॥

నీరజగర్భుఁడున్ హరుఁడు నిర్జరలోకగు
రుండు శేషుఁడున్। బారముముట్టఁగాను నీసు
భాసురలీల నుతింప నేర్తురే। ధారుణిలోపల
న్నరుల దారుణకర్మను నాకు శక్యమే। నారదగీ
యమానచరణా రఘునాయక దీనపోషకా॥౧౫

అర్థయ మదీయ వాక్యనిచయంబులు తప్పు
లు గల్గి యుండినన్। వెరవుగ నీదు నామము ప

విత్రిత వానికిఁ గంగదే ఖరన్। పరగము స్తోఁకు
చో నినుము బంగరుచాయ వహించ కుండునే।
నరసఖ దైన్యదర్ప హరణా రఘునాయక దీన
పోషకా||౧౬||

దురిత పయోధిలో మునిఁగి దుర్బలనై కడ
గానలే నిఁకన్। బరువడ తావకీన పదపంకజపో
తమునందు నిల్పి నీ। వరదుఁడఁ గర్ణధారకుఁడ
వై మది మోదము మీరఁ జేర్చు మీ। పరమ ప
దాఖ్యపారము కృపన్ రఘునాయక దీనపోషకా||

అరికి భయంకరుండవును నబ్జభవాదులకుం
బ్రభుండవున్। సిరికి మనోహరుండవును సేవక
కోటుల కిష్టదుండవున్। కరికభిరక్షకుండవును గా
న పరేశుఁడ వీవె యంచు నే। దిరముగఁ జూచె
దన్ గుణనిధీ రఘునాయక దీన పోషకా||౧౮||

పేదకుఁ బెన్నిధానమును భిక్షునకింపగు నో
గిరంబును న్। పాడుగ నబ్బజేయు క్రియ సంస
రణాగ్నిఁ దపించుచున్న నా। కాదర మొప్పఁ దా
వక కథామృత మానఁగ నిచ్చితెంతయున్। నీద
య నేగణింపఁగల నే రఘునాయక దీనపోషకా||

గిరిధరుఁ డంబుజోదరుఁడు కేశవుఁ డాహరి
విశ్వరూపుఁ డా। నరహరి రామచంద్రుఁ డం

నందసుతుండు విహంగవాహుఁ డా। సిరిపతి నా
కు దైవమని చెచ్చెర నే నిను బ్రస్తుతించెదన్। న
ర వర పారిజాత హరణా రఘునాయక దీనపో
షకా ౨౦॥

ఓ కమలా మనోరమణ యో దనుజాంతక
యో మహారథా। యో కలిదోషవిధ్వంసన యో శ
రణాగత లోకరక్షకా। యో కరుణానిధీ వరద
యో పరమాత్మ మహాత్మ కావవే। యో కుజనప్ర
ణాశ హరి యో రఘునాయక దీనపోషకా॥ ౨౧

సుకృతనకర్మినన్ విడిచి సుస్థిరతన్ సురద్రుమా
పుమాడ్కి పెం పొదవ జనుల్ నినుం గొలువ
నొల్లక యన్యులం గొల్తురకటా। మదిని వరం
బు నే నెఱుఁగ మాధవ నాకభయం బొసంగవే।
సదయుఁడవై సముజ్జ్వలయశా రఘునాయక దీ
నపోషకా॥ ౨౨॥

దయ గలవాఁడవంచు మును దానవ రాజకు
మారకున్ గరిన్ రయమునఁ గాచి తంచు బుధ
రంజన శీలుఁడ వంచు నాశ్రిత। ప్రియుఁడ వటం
చు నీశరణు ప్రేమను బొందితి భక్తవత్సలా। న
యమునఁ గారవించు కృప నన్ రఘునాయక దీ
నపోషకా॥ ౨౩॥

బంధుల నెల్లఁ గన్గొని కృపాపరుఁడై నరుఁడుం
డ వానికిన్ । బొందఁగ విశ్వరూపమును ముం
దుగ గీతలు చెప్పి చూపి యిం । పొందఁగఁ దద్భ్ర
మంబుడుపు నోజను మామకీ మానసంబులోఁ ।
జెందిన భ్రాంతిఁ బావు వెస శ్రీరఘునాయక దీన
పోషకా ॥ ౨౮ ॥

అక్కట పెక్కు జన్మములయందతిబాధలు
పొందిపొంది నే । నెక్కుడఁ బ్రాపు చాలకను హీ
నత నొంది యుపాయ మెంచుచున్ । గ్రక్కున
త్వత్పదాబ్జములు గంటి కృతార్థత నొంది
తి ననున్ । మక్కువఁ జేసి యేలుకొనుమా ర
ఘునాయక దీనపోషకా ॥ ౨౯ ॥

పొల్లగు సంసృతిన్ బడలి ప్రోవ సమర్థులు
గారటంచు నే । చిల్లరవారి రోసి వెసఁ జేరితి నీ
శరణంబు గాఁగ నా । యుల్లమునందు నిల్చి కరు
ణోజ్జ్వల నన్ దయమీఱ నేలుమీ । తల్లి పితండ్రివి
వె వరదా రఘునాయక దీనపోషకా ॥ ౩౦ ॥

పక్కగ నిన్నె గొల్వవలె సౌఖ్యము నిచ్చిన
నీవె యీవలెన్ । మక్కువ నీవె సేయవలె మా
నసమిచ్చిన నీవె యీవలెన్ । చిక్కిన నీకె చిక్క
వలె సేమము నిచ్చిన నీవె యీవలెన్ । చిక్కులు

నేయునేల హరి శ్రీరఘునాయక దీనపోషకా॥

రాముఁడు రాముఁడంచు మది రంజిలఁగా భవదీయ నామమున్। బ్రేమము మీరఁ బల్కునను బెంపుగ మోక్షము నొందునే గదా। పామరవృత్తిఁ బాసి భువిఁ బంచముఁడైనను వాని యమ్మత్కినీనామము నాకు నాల్క సుగుణా రఘునాయక దీనపోషకా॥౨౮॥

రాదుశితంబణాం ప్రమదిరంజిలఁ బల్కునమా యటన్నచో। సాధుగ మోక్షమబ్బునని సన్మునులం డ్రిది నిక్కమౌఁ గదా। నీదయ నాదు భాగ్య మిఁక నేజపియింతు త్వదీయ నామమున్। మోదము మీరఁగా సతతమున్ రఘునాయక దీనపోషకా॥౨౯॥

ఘోర భవాబ్ధినావ నరకోటుల సద్గతి త్రోవ మస్త్ర రా। పారని కాంత సాంద్ర తరపాపవనంబులఁ గాల్పఁ గీలి దుర్వార దురంత మోహతిమిర ప్రకరంబు నణంప హేళి। నీ తారకనామ మెన్న వరదా రఘునాయక దీనపోషకా॥౩౦॥

కాలభట ప్రకంపనము గర్విత వైరివి నాశహేతనమున్। లాలిత వాగ్విభూషణము రాజిత ముక్తి ఫలప్రదంబు నీ। ర్న్యాలిత మోహమున్ గలి

త మోదమునై తగు నీదు నామమున్। జాల భ
జింతు నిర్మలయశా రఘునాయక దీనపోషకా॥

ఉమకును నందివాహనున కున్నతమంత్రి మ
హాల్యమున్ గజేంద్రమునకున్ రక్షకంబునగు తా
వకనామము చాల సంతసంబమరంగ నాదు జి
హ్వానిడి ప్రత్యహమున్ వచియింపఁ జేసి దు
ర్భరమ మెడలింపవే గిరిధరా రఘునాయక దీ
నపోషకా॥౩౨॥

పావన రామ నామకును భక్తిఁ బఠించిన
వారి పాదముల్। భావములోఁ దలంతు నటఁబా
రకుఁడంచుఁ గృతాంతుఁ డెంతయున్। సేవక
కోటికిన్ దెలియఁజెప్పు నటందురు పెద్ద లెన్న
నే। దైవముసాటి నీకు వరదా రఘునాయక దీ
నపోషకా॥౩౩॥

అంతమునందు భానుసుతుఁ డంపిన దూతలు
ఘోర రూపులై। చెంతను జేరు కాలమునఁ జిం
తయు రోగము హెచ్చఁగాన నా।కంతట నీదుసం
స్మరణ మబ్బునో యబ్బదో యిప్పుడే నినున్ వ
సంతతమున్ నుతింతు సుయశా రఘునాయక
దీన పోషకా॥౩౪॥

చెరుకు రసంబు తేనెయును జున్నును చక్కె

రసాయనకంబునన్। భరతము ద్రావఁగోరెద హర
నీరజగర్భనుతా రమేశ నీ। చెరవుగ నీదు నా
మసుధ వేఁసరు నానెద వాంఛదీర సు। స్థిర మతి
నాకొసంగు హరి శ్రీరఘునాయక దీనపోషకా॥

కోరెద నీకథామధువు గోరెద నీపదపద్మ
తోయముల్। గోరెద నీదు నామసుధ కోరిక
వావవి దీరునట్టుగాఁ। గోరెద భవ్య భాగవత
కోమల వాక్కుసుమంబు తేనెరా। మాలలి
తాబ్జనేత్ర పరమా రఘునాయక దీనపోషకా॥

పరమపదేశ నిన్ను మదిఁ బాయక యుండి
న వారి కల్మషం। బరయఁగ మందరాద్రి పొడ
వైన రయంబునఁ బోదె ధూళియై। సరసత్రము
క్తికాంత తన చారు కరాబ్జమునన్ గ్రహించదే।
నరహరి వారలన్ శుభగుణా రఘునాయక దీ
నపోషకా॥ ౩౭॥

తరణికులేశ నామనవి తాలిమిమీఱఁగ నా
లకించి నన్నరసి వినాశసంభవ జరామయ భీ
తి విహీనమైన త్వచ్చరణ సరోజయుగ్మ మణి
సౌధముఁ జేర్చవె దీనమానవా। తఱర పత్రిరత్న
గాత్ర బిరుదా రఘునాయక దీనపోషకా॥ ౩౮॥

కంపదలన్ ధరాతనయ గర్వ భయ త్రయ

మున్ సమీరజుం। డింపుగ మోహావారణము నె
వ్వడు లక్ష్మణుఁ డాతఁ నాశమున్। జెంపుగ నీ
దు నామమును బ్రీతని మోక్షము నీవు గూర్చఁగా।
రక్షింపుదు రయ్య భక్తులను శ్రీరఘునాయక దీ
నపోషకా॥ ౩౯॥

పోషణ సేయఁ దల్లివి పితృభ్రాత హితంబుల
సంఘటించి ని। ర్దోషతఁ గూర్పఁ దండ్రి వతిదు
స్తర విస్తృత మోహరోగముఁ। శేషము లేక
యంత నిరసింపఁగ వెజ్జవు గాచి యేలఁగా। శే
షివి నీవు దాసులకు శ్రీరఘునాయక దీనపోషకా॥

ఆజి భయంకరుండు వినతాదరుఁ డాతఁని
వారకుండు వి। భ్రాజిత సద్యశుండు నగు రామ
నరేంద్రుని సాటి దైవతం। బీజగమందు లేఁడను
చు నింపుగ బాహువులెత్తి పల్కెదన్। రాజి
త భక్తిచే సిరివరా రఘునాయక దీనపోషకా॥

ఉదరములోఁ బ్రపంచమిడి యున్నత లీలను
లోకజాలమున్। సదమల రీతిఁ బోషణము స
ల్పెడు నెప్పుడు నీదు పుత్రినన్। మదిఁ గనఁ బ్రే
మ మీఱ బహుధాన పుకస్వరదృష్టిఁ జూచిత్వ।
త్పదముఁ జేర్చుకొమ్ము సుయశా రఘునాయక
దీనపోషకా॥ ౪౦॥

మునిజన మానసాబ్జముల మోదము మీఱవ
సించు భృంగమా। యనయము కోసలేంద్రసు
తయారసిపెంచిన రాజకీరమా। ఘనరుచిమీర
నా నయనకైరవముల్ వికసింప నీముఖం। బను
నమృతాంశుఁ జూపవె దయన్ రఘునాయక
దీనపోషకా॥౮౩॥

సేవకులైనవారలను సేమము మీరఁగ నేలి
నావున। నెన్నివిధినైనఁ బ్రోతువని యెంతయు న
మ్మితి నయ్య నీవు నా। భావమునన్ వసించి భవ
బాధ నణంపక యుంటినాయనా। నావగఁ బా
పు వేగఁ గరుణన్ రఘునాయక దీనపోషకా॥

పాపముఁ బాపు మంటి నిఁక బాములఁ బెట్ట
కుమంటి దాపునం। బ్రాపున నీవెయంటి నను
పాలనఁ జేయవె యంటి నాకు ని। క్షేపము ని
వె యంటి కడుసేమముగాఁ గృపఁ జూపు మంటి న
నం। తాపము మాన్పుమంటి వరదా రఘునా
యక దీనపోషకా॥౮౫॥

మన్నన నేలుమంటి నినుమాని మఱెవ్వరిఁ
గొల్వనంటి నా। యన్నవు నీవెయంటి నుకు
రంటఁగ హస్తము లెత్తి నీకునే। సన్నుతిఁ జేతు
నంటి సురసన్నుత నీసరిదైవ మెకఁడున్। ది

న్నఁగ లేఁడటంటి సుమతీ రఘునాయక దీనపోషకా॥ ౭౬॥

రసనకు నీదు నామసుధ రమ్యముగాఁగ నొసంగుమంటి నా। వీనుల వేడలించి త్వత్కథలు వినులనింపుగనింపుమంటి నా। కోసరుల వీడఁజేసి మది కోరికె లెల్లను బాపుమంటి తా। మనమతిమాన్యమంటి పరమా రఘునాయక దీనపోషకా॥ ౭౭॥

చిక్కితి నంటి నింక నను జిక్కులఁ బెట్టకుమంటి నీకు నేఁ। దక్కితి నంటి త్వచ్ఛరణదాస్యము నా కొనఁగూర్పుమంటి నే। మ్రొక్కితినంటి నన్ను మది మోదము మీఱఁగ నేలుమంటి నిన్। దిక్కని నమ్మియుంటి వరధీ రఘునాయక దీనపోషకా॥ ౭౮॥

నిరతము నెట్టి వారలను నింద యొనర్చుచునుండు వాఁడ నే। తిరి భయ మొంద దెట్టిదురితంబులకున్ మన మేమి చేతు దు। స్తరము కృతాంతు దండనము తప్పదు ముందటిమార్గ మెట్టిదో। సిరివర నీవె నాకు గతి శ్రీరఘునాయక దీనపోషకా॥ ౭౯॥

పాతకదూర త్వత్కథలు పల్కవినన్ మది భక్తి లేఁదుగా। నీతికిఁ బాసి దుష్కథలు నిచ్చలు

నే [illegible] నిన్నుఁ [illegible] షించుగా। నాతరమా విధిన్ గణు
[illegible] మాధవా। ఖ్యాతిగ నన్ను
[illegible] రఘునాయక దీనపోషకా ॥౫౦॥

[illegible] తనవి నిరతంబు మొనర్చితి ఘో
ర [illegible]। నేరము లెల్లఁ ద్రుంచి కృపను నే
[illegible] నన్న నే। పారము ముట్టఁగాఁ
గల [illegible] ముక్తి నీ వెదికొని నా। భార
ము [illegible] పా రఘునాయక దీనపోషకా॥

[illegible] యొంచక నన్ను బ్రో
వఁ [illegible]। పూతచరిత్రులైన తనరు పుణ్యు
[illegible] ఖ్యాతిఁ గల్గునే। పాతకులైన దీనులను
[illegible] చేసినఁ గాక యో సుధీ। చాతక మేఘ ని
[illegible] రఘునాయక దీనపోషకా ॥౫౨॥

[illegible] వినాశమంత్రము భక్తజనావన మం
త్రము [illegible]। పాప దహాయ మంత్రము భ
వామయ భేషజ మంత్రమున్ భవ। ద్దీపిత రా
మ మంత్రము నతిప్రమదంబున నే జపించెదన్।
తాపస సన్నుతా హృన్నుతా రఘునాయక దీన
పోషకా ॥౫౩॥

వర [illegible] దయానిధీ విహగవాహా సురేశ ము
కుంద మాధవా। గిరిధర దీనపాల బుధకీర్తిత [illegible]

క్షణ రాక్షసాంతకా। పరమపదేశ భక్త భవ
పాశవినాశ మురారి కేశవా। స్థిరమతి నాకొ
సంగు హరి శ్రీరఘునాయక దీనపోషకా ॥ ౫౪

నాకమునైనఁ గోర నొకనాఁడును త్వత్పద భ
క్తిఁ గోరెదన్। నీ కరుణాసుధారసము నించినఁ
జాలు నొకింత నాపయిన్। భీకర కాలదూతలను
పంపమణంతు నణంతు మృత్యువున్। నాకిఁక నీ
పదిసుఖ సుఖదా రఘునాయక దీనపోషకా ॥

కోరికెఁ గోరఁ జేసి యతి ఘోర భవాగ్నిని
గాక్సనేల నా। భారము నీదె దేవ నను భక్తుల
సన్నిధిఁ జేర్పరాదె సంగ సారము చాలు నొక్క
నిను సన్నుతి సేయఁగ బుద్ధినీఁగదే। సారసపత్ర
నేత్ర సుయశా రఘునాయక దీనపోషకా ॥ ౫౬ ॥

నీ పదధూళిచే శిలను నిర్మలయోషను జేసి
నావు ము। న్నాపద వాయ ద్రౌపదికి నక్షయ
వస్త్రము లిచ్చినావు నా। కోపిక లేదు తాపము
లనొందఁగఁ దప్పులు సైఁచి కావవే। తాపసవం
దితా సురనుతా రఘునాయక దీనపోషకా ॥ ౫౭

శ్యామలకోమలాంగ సురసన్నుత పాదస
రోజ పూర్ణశీలమా। సోమునిఁబోలు నీ మొగము
సొంపుఁ గనుంగవ దృష్టి మీరఁగాఁ జేసుమ దలి

ర్ప నాకెప్పుడు పెంపుగఁ గన్గొను భాగ్య మబ్బు
నో। కామసమానరూప యనఘా రఘునాయక
దీనపోషకా॥౫౮॥

భాసురలీల ముజ్జగము పాలన సేసినఁ దృష్టి
పుట్టదా। యాసము నొంది కూర్చ్చ ధన మొంద
క రూకయుఁ గూడరాదటం। చాసలబాసి తావ
క పదాంబుజ దాస్య మొనర్పఁ జేరితిన్। దా
సికి నీ వెదిక్కు వరదా రఘునాయక దీనపోషకా॥

ఎన్నఁడు నిన్ను నేమఱక నెన్నఁడు నాకిత
రేచ్ఛ లేమ యీ। కన్నమ తెన్న రింక ననుఁ గావ
సమర్థులు నీవె గాక నీ। కన్నులఁజూడు నన్నెల
మిఁ గాబుని బాధ్యఁ బఱంగఁజాల నా। పన్నశర
ణ్య నిభారకృపా రఘునాయక దీనపోషకా॥

నీకథఁజలుకు పలుకులును నీకుపచారము సే
యు పాణుబున్। నీ కడఁ బాయకుండు మది
నిన్నె కనుంగొనుచుండు దృష్టియున్। నీ కమనీ
య చర్యవిన వీచ్చులుఁ గోరెదు కర్ణ యుగ్మ
మున్। నాకొనఁగూర్పఁ గ నయ్య కరుణన్ రఘు
నాయక దీనపోషకా॥౬౧॥

నందముని కాంతయందుఁ గరినాథునియందు
నహల్యయందు న:। క్రందనునందు దైత్యకులరా

జ తనూభవునంపు ద్రౌపదీ। సుందరియందుఁగ
ల్గు కృపసొంపుగ నంమకమైన నాయెడన్। జెం
దఁగఁ జేయ వేమిటికి శ్రీరఘునాయక దీనపోషకా॥

మన్ననచేసి యేలుకొనుమా యనుమానము
మాని యీక్రియం। గన్నడ నేఁ నేల కలకాల
ము నే శ్రమఁ జెందుచుండఁగా। వెన్నుఁడు సౌ
ఖ్య మిచ్చెదిఁక నెన్నుఁడు నన్ను ననుగ్రహించె
దో। యన్న మహానుభావ సదయా రఘు నా
యక దీనపోషకా॥ ౭౩॥

నేరుపుమీఱ నాహితము నెమ్మది నారసి ని
న్ను వేడఁగా। నేరను నీవె యిమ్మెఱిఁగి నీమదిఁ జిం
తయు గోచరంబెకా। కారుణికాత్మ తం త్రరుణ
గల్గిన జాలునటంచు నిన్నె నేఁ। జేరితి నేమి చేసె
దవో శ్రీరఘునాయక దీనపోషకా॥ ౭౪॥

నికరము విన్నవించెదను నీరజలోచన భ
క్తపాలనా। యకర ఆకున్ ధనంబడుగ నన్యులఁ
జేరను మోక్షమిమ్మనన్। జకరఁగఁ ద్వత్పదాబ్జ
ములు సన్నుతి చేసెద దాస్యమిచ్చినన్। జికుర
లఁబెట్టకేలు మిఁక శ్రీరఘునాయక దీనపోషకా॥

పాపముఁ బుణ్యమున్ భువన పావన నాదు
ధనంబు సర్వముం। శ్రీపతి నీకు నర్పణము చే

సెద నన్ గృపఁ జూడు సంస్మృతిన్। దాపము
నొందలేను వేసఁ దావకదాస్యము నిమ్ము ప్రా
పుర్వ। దాపునునాకు నీవె వరదా రఘునాయ
క దీనపోషకా ॥౮౮॥

పలుమఱు రామ రామ హరి పన్నగశాయి
యటంచుఁ బిల్వఁగాఁ। బలుకవు రామ దేమిటికిఁ
బాపమతిన్ దయఁ జేవొ కోపమో। కలియుగ వే
శరాంఁదగదో కల్మషవారిధి మున్గియున్న నేఁ। జ
లమున కెంతదాన సుయశా రఘునాయక దీ
నపోషకా ॥౮౯॥

దాసిని గానె నీకు మనుదాసుల నెంచఁటిఁ
బ్రోచినావు నేఁ జేసిన నేరమేమి నిను జేరఁగరా
విడనీకు నాయపా। గాసికి నోర్వలేను మఱిఁగ
ల్గదె ప్రీతియొకింతయైన నా। యాసముఁ బాపి
యేలు సదయా రఘునాయక దీనపోషకా ॥౯౦॥

పలుకులు తేనె లుట్టిపడఁ బల్కుచు నేఁటిఁ
గూర్చిరచిత్తనై। మెఁగుచు సూనృతం బనెడు మే
రకుఁ దప్పి భవాంబురాశిలోఁ। బలుమఱు మున్గి
తేలు నను బాయక తావక పాదపద్మమున్। గల
మన దాఁటజేయు మనఘా రఘునాయక దీన
పోషకా ॥౯౧॥

చెలఁగని ప్రేమివంచుఁ గజ కర్మతి దాసులఁ
గాతువంచునా। యిటఁ జటఁ దీర్ఘవంచు నిఁకన
న్యుల వేఁడఁగ లేనటంచు నన్। సరగ మఁ బా
యవంచు మది నిన్నెడఁబాయఁగఁ జాలదంచు
నిన్। మఱవఁ జేరినాను పరమా రఘునాయక
దీన పోషకా॥ ౭౦॥

కలిత సరోజ సూన వర కాముక కేతన శం
ఖ చక్రలాం। గలముఖ రేఖలన్ విమల కాంతులఁ
బొల్చు భవత్పదాంబుజం। బెలమిని నయ్యహ
ల్య నెనయించి కృతార్థను జేసి తట్లనన్। జెలఁ
గి యనుగ్రహింపు దయ శ్రీరఘునాయక దీన
పోషకా। ౭౧॥

ఆన్నరకు బుద్ధిఁ జెప్పి సుఖ మారడిఁ బో నవ
మాన మొందిన యా। పన్న శరణ్యు వేలుమని భ
క్తి నిను వేసఁ జేరి మొరలిడ నన్। విన్నప మాల
కించి కడు వింతగ లంకకు రాజుఁ జేయవే। పన్న
గ నవ్విభీషణుఁ గృపన్ రఘునాయక దీన పో
షకా॥ ౭౨॥

మకరము నగ్గజేంద్రుఁడును మానుగ ఘోర
రణం బొనర్చుచోఁ। ద్రికమ కఁబొంది నాగ మ
తి దీనత నిన్ను భజించు నంతలోఁ। బ్రకటవ వంబు

నర్బలిచి భాసుర చక్రము చేత నక్రమున్। వికల
ముగా వడిన్ దునుమవే రఘునాయక దీనపోషకా॥

మిక్కిలి లేమిఁ జిక్కి కలిమిన్ నిను వేఁడఁ గు
చేలుఁ డర్మిలిన్। జక్కఁగ నేఁగుదేరఁ గని సన్మతిఁ
బూజ యొనర్చి ముల్లియం। దక్కఁగ నిల్పి త
త్పృథుక తండులముల్ భుజియించి జన్నగ। ట్టి
క్కఱఁ దీర్చినావు గదయా రఘునాయక దీన
పోషకా॥ ౭౪॥

కర్ణములన్ భవత్కథలు గ్రీష్మక యుండఁగ
మ్రోయఘంటలన్। పూర్ణముగా ధరించిన
యపుణ్యుని సద్గతిఁ జేర్చినావు నిన్। వర్ణన సే
యువారలకు వంచన యుంచక యేమిఁ గల్గునే। య
ర్ణవశాయి భక్త సదయా రఘునాయక దీన
పోషకా॥ ౭౫॥

పాయని మోహ భారమునఁ బామరుఁడైన
యజామిళుండు దా। కాయము వాయు కాలమున
గట్టిగఁ బ్రాణ భయంబు నొంది నా। రాయణ
యంచుఁ బుత్రు ననురాగమునన్ బిలువంగ ము
క్తికిన్। ఠాయిగఁ జేసినావు వరదా రఘునా
యక దీనపోషకా॥ ౭౬॥

చిరమృత పుత్రకున్ గురుఁడు చెచ్చెరఁ దె

ష్మని పల్కి నంతటన్। సురుచిరలీల వారినిధిఁ
జొచ్చి తదర్భకుఁడందు లేమిఁ జొ। ప్పరయుచు
నాకృతాంతు నిలయంబునకున్ వడి నేగి బాలు
సు। స్థిరమతిఁ దెచ్చియిచ్చితివి శ్రీరఘునాయక దీ
నపోషకా॥ ౭౭ ॥

వాసిగ నంబరీష నరపాలునిఁ గూల్చమటం
చు నీర్ష్యఁడు। ర్వాసుఁడు కృత్తిఁ బంప వనివా
రితమైతగు చక్రరాజమున్। భాసురలీల దాని న
డఁపన్ రయ మొప్పఁగఁ బంచి కృత్యపన్। దా
సునిఁ బ్రోచినావు వరదా రఘునాయక దీన
పోషకా॥ ౭౮॥

సుధగొని దైత్యదానవులు పొక్కుచు నేగిరి
మాకు దిక్కు త్వ। త్పదములె యంచు దేవతలు
ప్రస్తుతి సేయ దయాపయోధివై। ముదమున
లోకముల్ బొదల మోహినివైతి మహాద్భుతం
బుగా। సదమలభక్తపాల సుయశా రఘునా
యక దీనపోషకా॥ ౭౯ ॥

మోహినివైన నిన్నుఁగని మోహముమీఱ సు
ధా ఘటంబు మా। కో హరిణాక్షి పంచి యిడు
మొప్పుగనంచును దైత్యులీయఁగా। స్నేహము
మీఱ వేల్పులకుఁ బెచ్చెరఁ ద్రావఁగ నిచ్చి యం

తలో। శ్రీహరిమూర్తివైన శ్రీరఘునా యక దీనపోషకా॥౮౦॥

భూసతి చేరి వేఁడ యదు భూప కులంబునఁ గృష్ణ మూర్తివై। భాసురలీలఁబుట్టి యతిపాపవ రాత్ముని కంసదానవున్। వాసిరొసంగఁ ద్రుంచి సురవైరుల నెల్లను బట్టిచంపవే। వాసవవర్ణనీయవిభవా రఘునాయక దీనపోషకా॥౮౧॥

భీకర మీనరూపమునఁ బెంపమరన్ జలరాశిసోమకున్। దీకొని పోరి త్రుంచి యతి ధీరతఁ బ్రామినుకుల్ గ్రహించి యా। నాక సదుల్ నుతింప నిజ నందనుఁడైన విరించికీయవే। శ్రీకమనీయమూర్తిహరి శ్రీరఘునాయక దీనపోషకా॥

సురలును దానవుల్ గలసి సొంపుగ వారిధి మందరాద్రిచేఁ। దరుపుగ మూడులోకములు దైన్యము నొందఁగఁ గొండ క్రుంగినన్। వెరవుగ కూర్మమై గిరిని వింతగ మీదికి నెత్తి వేల్పులన్। హరిమాయఁ బ్రోచినావు సదయా రఘు నాయక దీనపోషకా॥౮౩॥

నేరము మీఱమున్ గనక నేతుఁడు భూమి హరించి నీరధిన్। జేరి వసింపఁ గాఁ గినిసి చెన్నలరార వరాహ రూపమై। ధీరతఁ బానిఁ గూల్చి

ధరదీనతఁ బాయఁగఁ జేయవే దయన్ । కారు
ణికాత్మ ఫల్గుణసఖా రఘు నాయక దీనపోషకా॥
కరము హిరణ్యదానవుఁ డఖండ భవత్పద
పద్మదాస్యత । త్పరు నపరాధశూన్యు సుతు బా
ధనొనర్ప నృసింహమూర్తివై । బరువడి వానిఁ
ద్రుంచి పరిపాలన సేయవె యాత్మభక్తుఁ । స్థి
రమతి నప్రమేయ హరి శ్రీరఘు నాయక దీన
పోషకా॥౮౫॥

వామను మేనుఁదాల్చి కడు వంచన మూఁడ
డుగుల్ మహాబలిన్ । భూమినివేఁడి పుచ్చుకొ
ని పాల్పగనున్న మిన్నుముట్టి సు । త్రామున
కిచ్చి దాతను దిరంబుగ భోగుల ప్రోల నిల్పవే ।
సేమము వేల్పులొంద హరి శ్రీరఘునాయక దీన
పోషకా॥౮౬॥

పరశువుచే నశేష నరపాలకులన్ భృగురా
మమూర్తివై । యరుదుగఁ ద్రుంచి కశ్యపునకల్ల
న గహ్వర ధారవోసి యీ । స్థిరవసియించనం
చును ప్రతిజ్ఞ యొనర్చి ధరా నివాసమే । తరిని
దొలంగినావు వరదా రఘునాయక దీనపోషకా॥
దశరథ రామరూపమున ధారుణిపై జనియిం
చి సత్యవా । క్యుఁడగు తండ్రి యాజ్ఞవనవాటి

కంజొచ్చి వధూవియోగదు। ర్దశను స్పృశించి రా
వణుని రాక్షసులఁ గమయించి జానకి। శశిము
ఖిఁ దెచ్చినావు సుయశా రఘునాయక దీనపో
షకా॥౮౮॥

అసదృశ యాదవాన్వయమునందు లసద్బల
రామ మూర్తివై। పసులను గోపబాలకులఁ బాలన
సేయుచు రాజవేషులై। వసుధఁ జరించు దానవు
లఁ బల్వురవేమరు సంహరించి సం। తసమునఁ
జెందినావు వరదా రఘునాయక దీనపోషకా॥

సుమహిత బుద్ధరూపమున శుద్ధతరంబయి
మించు స్వర్గసా। దమఖిలలోక భోగ్యముగఁ ద
ప్పకచేసి జనాళి కన్నదా। న మహిమఁ దెల్పుచుం
గరుణ నమర్జనాళిని బోరిశఁ బూరుషో। త్తమ
భువినుండవే సురనుతా రఘునాయక దీనపోషకా॥

కలియుగవేళ మానవులు గర్వితులై కులసం
కరంబుగా। మలినతనొంది భూసురుల మాన్యు
లదీనుల బాధపర్చఁగా। నలఘుని శాతశస్త్రమున
నా ఖలకోటుల నెల్లఁ గల్కివై। దళితులఁ జేతు
వీవె వరదా రఘునాయక దీనపోషకా॥౯౧॥

సలలిత మీన కూర్మతను సంయుత కోల నృ
సింహ భార్గవా। జ్వల వర వామనాంగ ధర

భార్గవ రామ నరేంద్ర రామ శ్రీ। హాలధర రా
మ నామ వినతాదర బౌద్ధ సురారిభీమ శ్రీ। కలి
కి రమాభిరామ యనఘా రఘునాయక దీనపోషకా

తల్లియుఁ దండ్రియున్ గురుఁడు దైవము బం
ధులు నీవె యంచు నా। యుల్లమునందు నమ్మికొ
ని యుండుటఁ జేసి యనేక రీతులన్। బ్రిల్లద
ముల్ వచించితిని రక్షక తప్పులు సైఁచి యేలునే।
చిల్లర వారిఁ గొల్వనిఁక శ్రీరఘునాయక దీన
పోషకా॥౯౩॥

మదినె సుభద్రయందు నను మంజు గోడే
కుల వర్ధనుండు శ్రీ। కదనుఁడు జగ్గరాయనికి
సాధ్వికి జెల్లమకున్ తనూభవున్।ముదమునఁ జె
ప్పితిన్ శతకమున్ భవదంకితమై యొసంగఁబెం।
పొదవఁగఁ జిత్తగించు దయనో రఘునాయ
క దీనపోషకా॥౯౪॥

గణ నియమాదికంబులు వికాసపుప్రాసలు
శబ్ద సంధులున్। ఘనవిరతిక్రమం బెఱుఁగ గౌ
రవమారఁగ భక్తవత్సలున్। జనువున దుష్కృ
తం బెడల సన్నుతిఁ జేసితి సత్కవీంద్రస। జ్జన
మణులార వేఁడెదను సత్కృతిగా గ్రహింపుఁ
డీ కృతిన్ ॥౯౫॥

శుభమస్తు అవిఘ్నమస్తు.

శ్రీవేంకటేశ శతకములోని పద్యములు.

STANZAS FROM SRI VENKATESA SATAKAMU.

శ్రీకరంబగు కృప చేతనకోటులఁ - గని కరంబె
దఁబూని కావఁ దలఁచి। వరశరణ్యార్యులు గగ
ము రంజిల్లంగ - రామానుజుండన రహివహించి।
పతితపావనుఁ డంచు శ్రిత కల్పతరువంచు - దేశి
కోత్తముఁడంచు దాసజలజ। భాస్కరుండితఁ
డంచు భాసుర వైష్ణవ - సాగర పూర్ణ శశాం
కుఁడంచు॥ జనులు నుతియింప ధాత్రిపై జనన
మొంది। నతజనావళి రక్షించినావు కరుణ। దురి
తభరనాశ వైశాఖపురనివేశ। వినుతగుణ శ్రీని
వాసేశ వేంకటేశ॥ ౧॥

మంగా మనఃపద్మ మహిత లసద్భృంగ - ము
నిజనసందోహ మోహనాంగ। సన్నుత సారం
గ సామగానాసంగ - భూనుత కరుణార సాను
షంగ। పాదసంభవ గంగ, పరమశుభాపాంగ -
దేవారికులభంగ దివిజసంగ। భక్తదయారంగ

పక్షిరాజతురంగ- విమలాంతరంగ శోభితరథాం
గ॥ మారవిస్తీర్ణ తాపతనుఃపతంగ। విమతసా
రసమాతంగ వెన్నదొంగ। దురితభగనాశ వైశా
ఖపురనివేశ। వినుతసుగుణ శ్రీనివాసేశ వేంకటేశ॥

క్లేశపాశవినాశ కీశాధిపాధీశ- కల్మష దా
నవకంఠపాశ। షట్పదవరకేశ కన్నతదాసేశ-
గోసుతా హృదయేశ గుణనివేశ। లోకేశ లో
కేశ లోకదుష్కృతనాశ- భజితకీనాశ భవు
కదేశ- తారహార పటీర దరకరతారేశ- హారో
పమితకీర్తిపూరితాశ॥ రతిపతి సహస్రసం
కాశ రఘునివేశ। మానినికరేశ రదజిత మాఘ్య
కోశ। దురితభర నాశ వైశాఖపురనివేశ। విను
తగుణ శ్రీనివాసేశ వేంకటేశ॥ ౩॥

దాక్షిణ్యవిరహిత దైత్యలోకత్రాస- మా
నిమానసవాస శ్రీనివాస। కాంచనసుమనాస
కమనీయ దరహాస- పద్మాసనాభ్యాస సురవి
కాస। సౌమిత్రిసహవాస సాధుముఖోల్లాస-
మహనీయశార్ఙ్గ నామక శరాస। వైకుంఠపు
రవాస వారిదసమభాస- సతతనతవ్యాస వి
తతదాస॥ చతురమృదువాగ్విలాస కాంచనసు
వాస। బంధురతరాజవంజవ భయనిరాస। దు

రితభర నాశ వైశాఖపుర నివేశ। వినుతగుణ శ్రీనివాసేశ వేంకటేశ॥౮॥

భువనమోహనవేష భూసుర సంతోష- కౌస్తుభ మణిభూష కలితభాష। కారుణ్యాపీయూష కామిత వ్రజపోష- భృగుమౌని శుశ్రూష విగతదోష। సురధునీసంభవ చరణపద్మ విశేష- దేవారికులరోష దీనపోష। సాగరపరిశోష సదమల సంతోష- పరభక్తమానస పద్మపూష॥ సురజనోన్మేష నిర్జిత గురుమనీష। మునిమనస్తోష సాదర వినత శేష। దురితభరనాశ వైశాఖపురని వేశ। వినుత గుణ శ్రీనివాసేశ వేంకటేశ॥౯॥

హరిసూతి పోషణ హరిసూతిభూషణ- హరిసూతిభీషణ శర విహరణ। పుణ్యజన త్రాణ పుణ్యజనక్షీణ- పుణ్యవిచారణ పుణ్యచరణ। ధర్మసంరక్షణ ధర్మవిచక్షణ- ధర్మవిదారణ ధర్మసుగుణ। శాంత సంభావణ శాంతవిలక్షణ- శాంతవిహారణ శాంత శరణ॥ దురిత దూషణ దుర్మత దుష్టహరణ। సృష్టికారణ తాపస సేవ్యచరణ। దురితభరనాశ వైశాఖ పురనివేశ। వినుతగుణ శ్రీనివాసేశ వేంకటేశ॥౧౦॥

ఈశేషు లోకముల్ చారణగంధర్వ- యు

తుపిద్యాధరు లమరవరులు। సాత్యవతేయాది సన్మునీశ్వరులును- నిఖిల సత్క్రతువులును నిగమములును। పద్మసంభవుఁడును భవుఁడును సురగణ- గురుఁడును పన్నగవరుఁడు నైన। తనురీతిఁ దావకస్తవము సేయఁగ లేరు- నాకువశంబౌనె లోకవినుత॥ ఘోరసంసార బంధంబు జారిపోవ మదికిఁ దోఁచిన నుతిఁ జేతు మదనజనక। దురితభరనాశ వైశాఖపుర నివేశ। వినుతగుణ శ్రీనివాసేశ వేంకటేశ॥ ౭॥

సరసిజంబుల మీఱు చరణాబ్జముల తీరు- పల్లవంబుల నేలు పాణియుగము। పర్వేందుబింబంబు పరిహసించును మోము- కలువ రేకుల మించు కన్నుఁదోయి। బింబఫలంబును బెదరించు వాతెర- మవ్వపువ్వును లీల నవ్వు నాస। పంచేషు ధనువును వంచించు కనుబొమల్ - కనకపు తళుకుల గదును చెక్కు॥ లంసమగు నీ నిజాకారమంతనాదు। హృత్పుటావేశమై యున్న దెల్లమఱతు। దురితభరనాశ వైశాఖపురనివేశ। వినుతగుణ శ్రీనివాసేశ వేంకటేశ॥౮॥

ఘనతర దురితముల్ పనివడి గావింతు- సర్వాపరాధుఁడనై సంచరింతు। నతిచంచలాత్మనై

యవివేకనైయుండు. బుధజనసేవకుబుద్ధిసారదు।
భవదీయ మృదు పదపద్మంబు లర్చింప- భక్తి
చాలదుగాని భావమందు। పెరుమాళ్లపైనింతఁ
బ్రేమ లేదేమని- చింతింతు నొకవేళ చెన్నుదరి
గీ॥ నీకుఁగృప యింత నాయందు రాకయున్న।
దాసురాలికి ముక్తి కాధార మేది। దురిత భర
నాశ వైశాఖపుర నివేశ। వినుతగుణ శ్రీనివాసే
శ వేంకటేశ॥౯॥

వరకరుణాకరా వంచన సేయంగ- నేనెంత
దానను నిర్మలాత్మ। నిగమసన్నుత నాకు నీభ
క్తిఁగృపచేసి- దుర్బుద్ధిఁదొలగించు దోషరహి
త। పాపవిమోచనా యోపిక చాలదు- భవబం
ధములకింక భక్తవరద। లోకేశ భవదాజ్ఞ లేకుం
డ వర్తింప- దాసికి శక్యమా తపన తేజ॥ నిక్క-
ముగ నేక మున్నది నీవె దిక్కు। కాచి రక్షిం
చు నేఁడెందఁ గరుణచేత। దురితభరనాశ వై
శాఖపురనివేశ।వినుతగుణశ్రీనివాసేశ వేంకటేశ॥

వరగోదేశుల వార్ధిఁ పరిపూర్ణచంద్రుం
డు- శ్రీరామగానుఁ డాశ్రిత ప్రియుండు। ఖ్యా
తజగ్గారాయు తరుణ చెల్లమయను. కాంతామ
గర్భజాత। మది నే సుభద్రాఖ్య ముద

మున శ్రీకరం- కందాళదేశికకలితచరణ। పంక
జ మకరంద పానభృంగము నాట- నిను బ్రస్తు
తించితి చనవుకతన॥ శతకమందున్న తప్పులు క్ష
మ యొనర్చి। నీకృపాపాత్రిగా నేలు నీరజాక్ష।
దురిత భరనాశ వైశాఖపుర నివేశ। వినుత గు
ణ శ్రీనివాసేశ వేంకటేశ॥౧౧॥

సకల సత్కవిజన సంఘుంబు గొనియాడ-
మనవి గావించెద వినయ మలర। గూఢార్థ
మెంతయు గోచరించదు నాకుఁ- బొలుపారప
దసంధి బోధపడదు। నయమైన గణవర్ణ నియ
మంబు తెలుఁగను- యతిపద్ధతియుఁ బ్రాసగతి
యు నెఱుఁగ। కరివరదుని నుతి దురితహారంబని-
చేసితి నీకృతి చిత్తగించి॥ భక్తవత్సల నుతి గా
న భావమనక। కినుకఁ జెందక నాయెడఁ గృపయు
లర్ప। పరిహాసించక నెరసులు బాసిపోవ। శాం
తమొనరించి దిద్దుఁడీ సాదరమున॥ దురిత భర
నాశ వైశాఖపురనివేశ। వినుతగుణ శ్రీనివాసే
శ వేంకటేశ॥౧౨॥

శ్రీరాములు.

శ్రీ కేశవ శతకము.

Sri Kesava Satakamu.

శ్రీనలినాథు సన్ని్భుని సేవకనీరజలోక బాంధవున్। భానుసమాన తేజు భవబంధవిమోచనుఁ బద్మలోచనున్। ధీనిధి నస్మదీయ గురు దివ్యుని ద్రావిడ వేద వేదిరామానుజభాసురాఖ్యమని నంజలిఁ జేసి భజింతు కేశవా॥ ౧॥

కారణజన్మునిన్ దళితకర్ముని దీనజనానుకంపనున్। భూరి వివేకునిన్ సుజనపూజిత పాద సరోజ యుగ్మునిన్। సార విచారునిన్ మధుర సాదర భాషుని భక్తపోషణున్। ధీరశశాంకునిన్ వరద దేశికసత్తముఁ గొల్తు కేశవా॥ ౨॥

జనకజతోడఁ గూడి యనిశంబును వాయుజ భానుజాదులున్। బనివడి సోదరుల్ బుధులు పార్థివ సత్తము లక్ష దీక్షతుల్। వినయము లొప్పఁ గొల్వఁగ నవీనవిలాస విశాఖ పట్టణంబున వసియించు రాఘవునిఁబుణ్యునినున్ భజియింతు కేశవా॥ ౩॥

కమలజు కన్నతల్లి నత కామఫలప్రద కల్పవల్లి భూ। రమణుని పెన్నురంబ నెడి రాజితసద్మ

మునందు నిచ్చలున్। బ్రమదము నొందు కల్మి
చెలి పంకజవైరి సహోదరీ మణిన్। సమర
స మొప్పఁగా మదిని సంతతమున్ వినుతింతు
కేశవా॥౮॥

దానవలోక మర్దనుని దంతిబలంబున కాధి
పత్యమున్। బూనిననేటి కబ్జజ ముఖ ప్రభు ము
ఖ్య సమస్త నిర్జరుల్। మానుగ నగ్ర భాగమున
మన్నన నర్చనలిచ్చు నట్టిసే। నానికి విఘ్నహా
రికి దినంబు నమస్కృతిఁ జేతు కేశవా॥౯॥

పరమ తపోభిరాము నతపాతకనాశను లోక
పావనున్। సురుచిర యోగ భాగ్య చయ శోభి
తు మారవికార దూరునిన్। సరసిజలోచన ప్రి
తిము సాత్త్వవతేయుఁ బరాశరాత్మజున్। గురుత
ర తత్త్వసార నిధి గోరి సదా వినుతింతు కేశవా॥

నిరుపమ వేంకటేశ పదనీరజ లోలుని భక్త
వత్సలున్। వరకరుణాలవాలు పరవస్తు కులాం
బుధిపూర్ణ సోమునిన్। పరమరహస్యవేది క
విపాలన శాలిని సర్వవిద్యలన్। వెరవరి శ్రీని
వాసగురు వేమఱు నే మతియింతు కేశవా॥౭॥

పొల్పిదలిర్పఁగాఁ దనముహూర్త రసద్గుణము
ల్ రసజ్ఞులై। వేళ నిశాంతరంబుల సవిస్మయులై

వినుతింప నేదవి। స్మాళియనందనర్చు నలిన ప్రి
భవాభుని పద్మనాభు గొం। గాళ సదన్ప్రియా
బ్ధి మిహికాకరుఁ జింతనఁజేతు కేశవా॥౮॥

రాగనివర్తనున్ విమలరాజిత కీర్తిని పుణ్య
మూర్తిని। యోగవిచారుని న్వినుతయోగి స
మాన సమాధియుక్తునా। నాగమసార తత్త్వవి
దు నంచితసోదర లోలు నాకవి వ్యాగురు సా
ర్వతీశ్వర వదాన్యుని నిచ్చఁదలంతు కేశవా॥౯॥

భూసుర మండనున్ కలితభూప వినోదనిస
తతావీశ్వరున్। భాసుర సంసత్కృతాంఘ్రిము
లఁ బ్రౌఢవచోవిభవాభిరాముని న్। దాసను
పోషకారకుని ధన్యచరిత్రుని సత్పవిత్రు రా।
మేశను సుపవిత్రాకరుని మిక్కిలి సన్నుతిఁ జేతు కే
శవా॥౧౦॥

పద్మగనార్యసత్తములఁ బ్రస్తుతిఁ జేసి మ
హాత్మ నీకు నేఁ। జెన్నుగ నంకితంబుగ రచించి
ద వృత్తశతంబు నర్మిలిం। గ్రన్నన చిత్తగించి త
నరార లసత్కృప నేలుమన్న యా। పన్నశర
ణ్య భవ్యగుణ పాతకనాశ రమేశ కేశవా॥౧౧॥

ఇష్టము లేనిచోట నొకఝుంచుక చెల్మి ఘటిం
చినంత వి। స్పష్టముగా మదింగలుగు బంధుసమ

ర్మము దెల్పఁగూడునా। సుష్టుగ భార్గవుండు గు
రుసూతికి మంత్రి మొనంగి తాను బలి। కష్టము
నొంది శిష్య తతి గాసిలఁజూడఁడె తొల్లి కేశ
వా ॥౧౨॥

మన్ననదప్పియున్నయెడ మక్కువగల్గిన వా
రనేనియుఁ। దిన్నగ మందలించినను తెల్లము
గా మదినొవ్వకుందునే। యన్నకు ధార్తరాష్ట్రు
నకునాదర మొప్ప హితోపదేశమి। ట్లెన్నఁగఁజే
సి యా విదురుఁడేమి ఫలంబును జెందె కేశ
వా ॥౧౩॥

సురుచిక సంపదుత్కరము సుందర గాత్రము
గల్గియున్న బల్। దురుసునె తోడఁబుట్టువుల దు
ర్మతి గాసి యొనర్చకుందునే। మొరపుగ శీత
భానుఁడు సహోదరియైన రమానివాసపున్। సి
రులు హరింపఁడే మదిని సిబ్బితి యింతయు లేక
కేశవా ॥౧౪॥

చతురత సద్వివేకమును సజ్జనగోష్ఠియు రా
జదర్శనం। బతిరతి నబ్బఁజేసిన యనఘుండు
తండ్రికిఁగీడు సేయు మున్। హితవుగఁగంసభూ
పతి యెంచక గొంకక యుగ్రసేనునిన్। వ్రి
తముగఁ గారయింటఁ బగవారలు నవ్వఁగ నుం

చెఁ గేశవా॥౧౫॥

అతిథి మనోహరంబునగునట్టి పదార్థ మొ
సంగలేక సన్నుతుఁడగు దాత నిష్ఠ ములనూన
ము గానిడ నిష్ఫలంబగున్। హీనమలరక్షుధా
ర్తునకు నెంతయుఁ బాపులనీను గంధమా। యత
త కృపమై నలంద ముద మందునె యాఁకలిఁ బాసి
కేశవా॥౧౬॥

ప్రాకటలీల నాప్తులను బాసి మనోవ్యథఁ జెం
దు వానికిన్। నాకములభ్యమైన నొకనాఁడును సౌ
ఖ్యము నొంద నేర్చునే। శ్రీకర వజ్ర పాన్నమును
చెల్వుదలిర్పఁగ నారగించినన్। తేకువ వారిగో్ర
లకయ తృప్తివహించునె ప్రాణి కేశవా॥౧౭॥

నిలయము దిద్ది తీర్చుటకు నేర్పు చాలనివా
రి నుంచినన్। జలువుగ తన్నివేశనము భాసిలనే
రదు యెవ్విధంబునన్। నలువుగ దోహదక్రియ
లొనర్పఁగనేరని వారిరక్షచే। ఫలితఫలద్రుపుష్ప
లతికాతతి గాంచునె సొంపు కేశవా॥౧౮॥

తులువలు సాధుసంఘమును దుర్నయవృత్తి
గ నెగ్గులాడినన్। గలఁగఁగ నేల తచ్చరితకల్మష
మొందఁగ నేర దెట్లనన్। గలయఁగ ద్రొక్కి
సైరిభము కర్దమమున్ గెరలించి పోయినన్।

గలితతటాక పూర్ణమయినఁ గాఁగ పవిత్రియ కా
దె కేశవా॥౧౯॥

దిటముగ తేమిఁదెల్పినను దీగతతోఁ బ్రతి
మాలుకొన్న హా। కఠినున కించుకైనఁ గని కార
ముపుట్ట దటెట్లకో యనన్। టటువను రాతిబొమ్మ
తన పాదములం బడి వేఁడుకొన్నను। న్నటువలె
నుండు దానికి దయారసమేగతిఁ గల్గు కేశవా॥

ఎలమిని బుద్ధిదెల్పినను హీనుఁ డసహ్యము
నొంది మిక్కిలిన్। చలము దలిర్ప వానికి నశ
కృపు కీడొనరించ దుండునే। చెలిమిగ నవ్విభీష
ణుఁడు సీతను రాముని కిమ్మటన్నఁ డాఁ। బలు
వుగనగ్గి రావణుఁడు పారఁగదోలఁడెవాని కేశవా॥

సగుని వాక్సుధారసము సారవిచారముగ
ల్గు వానికిన్। శరము రుచించుఁగాని యది గా
థ పుమూర్ఖునకున్ రుచించునే। నిరుపమగా
న మాధురికి నెమ్మదిఁ జొక్కు ఫణీంద్రు రీతిని
ద్ధరణిని దుందుభాములు ముదంబును జెందునె
య్యెంము కేశవా॥౨౨॥

అవసరమున్న వేళఁ బ్రభు వల్లని పేరు వ
చించి సంతనే। వితరము లేక వాఁడు తనవిందుని
ముట్టుచు నీళ్ళు నెట్టినన్। జవమున వేఁటలోపల

ను జాగిలము న్మ్రగయుండు బిల్వను। త్సవము
న దూరయాన జనితశ్రమ నూననిరీతిఁ గేశవా॥

ఘనతరమైన లోభమునఁ గాసును వీసము
నీయఁ జాలకన్। పనివడి ఘాతలాడి తన బంధు
లఖిల వెతసేయు దుర్జనుం। డనయము పొం
డవేయులకు హస్తిపురాధిపుఁ డెగ్గుసేయుటల్।
ధనమును గూర్చి కాదె మురదానవదర్ప వినాశ
కేశవా॥౨౮॥

ముష్కరుఁ డెందునైన తన మోసము దోష
మెఱుంగలేకయు। న్నిష్కరసమృద్ధి నొందికడు
నేర్పున వంచనసేయు నాప్తులన్। శుష్కమనీ
షుఁడై మధువుఁ జొక్కుచుఁ గ్రోలిమదించిమి
త్రులన్। నిష్కరుణాతిరేకమున నిర్ణయ మర్ద
నసేయు కేశవా॥౨౯॥

నిస్తుల సుచరితాచరణ నిష్ఠగలట్టి వధూటితో
టివ్య। త్యస్తపునీతులం జరపునట్టి దురాత్ముని జెం
డుహాని వి। ధ్వస్తముగాదు భూసుతను రావణుఁ
డెంతయుఁ దూలనాడి తాఁ। బ్రస్తుతిమందుఁ దత్ఫ
లము ప్రాకటలీల భజించె కేశవా॥౩౦॥

కనలును బొంది పలుకునెడఁ గల్మష దూరు
ని కిల్బిషాత్మునిన్। ఘనతర శేముషీయుతుఁడు

గ్రీష్మ న నిర్ణయ మాచరించుఁగా। వనమున
నొక్క రూపమున వర్తిలు వాయస కోకిలంబు
లన్। ధ్వనివిని నంతలోనె గుణవంతుఁడు పో
ల్చిన రీతిఁ గేశవా॥ ౨౭॥

నరపతి నీతి దెల్పుమని నన్ గుణహీనుఁడు
దెల్పఁబోవునే। సరసగుణప్రపూర్ణుఁ డది సయ్య
నఁ దేటగఁ దెల్పునట్లుగా। సారదిగ లోష్టమందుఁ
గనఁ జొప్పడునే ముఖశోభ యేర్పడన్। సురు
చిర దర్పణంబునను జూడఁ గనంబడు మాడ్కిఁ
గేశవా॥ ౨౮॥

మృదువగు భావసోత్కరము మిక్కిలి గా
త్రింణ ప్రియంబు దు। మందపరుషోక్తి జాలము
నిరాదరమై తగు సజ్జనాళికిన్। సదమల కోకిల
స్వనము సమ్మతితో వినినట్లు నూగకిన్। నదికిని
వాయసధ్వని విరందగియుండు నెఱుంగు కేశవా॥

నరహరి భక్తి లేని నరనాథుని పుణ్యముశ్రీ
విలాసమున్। సరసత సర్వవిద్యలును శాంతివి
హారము నిష్ఫలంబగున్। కరగున దంత ధావన
ము సల్పకనే యుపవాసముండి సు। స్థిరముగ
సువ్రతం బలరఁ జేసిన చందమునొంది కేశవా॥

చల్లని రాఘవ ప్రభుని సన్నుతి ముక్తిఫలప్ర

దాయియా। చిల్లర దేవతాభజన చెన్నుగ వేగ త్రమెసంగ వింపు సం। ధిల్ల ధనాఢ్యమాని క డుదీనత వేఁడ దరిద్రు లిత్తురే। కొల్లగ వాంఛి తార్థములను గోపవధూహృదయేశ కేశవా॥

రసికుఁ డెఱుంగు నారసికరాజశిఖామణి మ ర్మకర్మముం। పెసఁగఁగ మధురార్థముఁడు నించుకయేని గ్రహింపనోపు నా। పస గల పద్మ గంధమును బంభరమానఁగ నేర్చినట్లు కం। తస ముసదర్దురం బెఱుఁగునా సహవాసము గ ల్గి కేశవా॥ ౯౭॥

ఘనమగు లేమి చేనొగిలి కాపును పాపును లేకదీనతన్। ధనబల దుర్మదాంధునకు దాస్యమొ నర్చినవాఁడు వారలన్। కనలుసఁగీడు సేయును బికంబులు నీడముఁ జేరి యాశ్రయిం। చినఁగని కాకముల్ బెదరుజెందఁగఁ దన్నునగాదె కేశవా॥

కార్యవశంబుచేత నపకారిని ధీయుతుఁడైన వాఁడు సొ। కర్యముగాను దెల్పినను కాని ప్ర యోజనమాను నీచమే। యార్యులు మెచ్చుచం దమున నానక దుంకుభి నేర్పు మీఱఁగా। భార్య ను వర్త్మలిన్ మృతికిఁ బొందెడి కంసుని వేఁడి కేశవా॥ ౯౮॥

అవసర సక్తుఁడైన నృపుఁడల్ప కులోద్భవుఁడై
న వారిఁ బ్రాభవమునఁ జెల్మి చేసినను వంచన
గాదది మంచి చేయఁగున్। రవికుల వార్ధిచంద్రుఁ
డగు రాముఁడు రావణ నాశ నార్థమై। ప్లవ
గుల తోడ మైత్రి ననపాయతఁ జేసెను గాదె
కేశవా॥ ౩౫॥

కరము మనంబులోఁ బ్రియము గల్గిన నెచ్చ
టనున్న నేస్తముల్। నిరతము సఖ్యముల్ విడు
వనేరవు నీరజముల్ దివాకరుం। డరమరలేక దూ
రముల యందు వసించియు నుల్లసిల్లుచున్। మ
రువక చెల్మి సల్పు గతి మా రమణీ హృదయేశ
కేశవా॥ ౩౬॥

యత్నము సేయ నెంత పని కైనఁ బ్రయోజ
కుఁడైన వాఁడు స। ద్రత్నము వంటి కార్యమును అ
న్యముగా సమకూర్చు నాతఁడున్। నూత్నము
గాఁగ వారిధి నమానజవంబున దాఁటి యంగనా
రత్నముఁ గాంచి వాయుజుఁడు రామునకీయఁ
డె వార్త కేశవా॥ ౩౭॥

భగ్న మనస్కుఁడై జనుఁడు భావిశుభార్థ
ము వైన్నవార్థము। దిఁగ్నతి కొన్నన్నోర్చుచుఁ
త వేయు భవంబులఁ బోదు నాశముఁ। మగ్న

ము నొందఁ జేయు నను మానుగ మీఁట నంచు
వెఱ్ఱివాఁ। డగ్నిపటంబునన్ ముడిచినట్లుగ దా
నవనాశ కేశవా॥ ౩౮॥

తరుణి కుయుక్తి నమ్మి పతి దండన సేయఁగ
రాను మొఱ్ఱగిన్। పరగఁగ రాజరాజనరపాలుఁడు
చిత్రశరీరి పల్కఁగా। తిరముగ నెంచి పుత్త్రకుని
ధీరవిచారుఁ సురంగధారునిన్। కరపదహీనుఁ జే
సి కులకాలము దుర్యశమొందె కేశవా॥ ౩౯॥

స్త్రీకథ సత్యవర్తనఁ జరించుచుఁ గోరుగా
లోసంగు భర్త దా। లోక విరోధియౌను తుది
రూఢిగఁ బ్రాణముఁ గోలుపోయెడిన్। కైకవ
రంబు గాదనక కానకు రామునిఁ బంపి సత్వ
రన్। నాకముఁ జెందెఁ బంక్తిరథనాముఁడు శో
కముచేతఁ గేశవా॥ ౪౦॥

చెంగటి వారలు న్యాగవ నిద్బ్రతి శీలము డక్కి
యున్నఁ జా। రాంగన వస్తుసంచయము నన్యుల
కిచ్చును బ్రోవుమంచుఁ డ। న్యంగల వెనుక బం
ధువులు మూగి విలాపమొనర్ప దుర్జనుం। డంగ
ముఁ బాయుచోఁ బరుల కర్థము వ్యర్థముసే
యుఁ గేశవా॥ ౪౧॥

తేలికబుద్ధి వానికి నదృష్టవశంబునఁ గల్మి గ

గ్గినన్। మూలఁగ నాకు సజ్జనుల దోషము లెం
చుచు మాటిమాటికిన్। చాలఁగఁ గుర్కురంబున
కు షడ్రస భోజన మిచ్చి పెంచినన్। దాలిమి
దక్కియున్ మెఱుఁగు దంతిచయంబును జూచి
కేశవా॥ ౭౨॥

బలియుని నాశ్రయించినను బౌరుష హీనత
లేదు దక్ష్యమున్। గలిగిన లేక పోయినను గష్ట
పు నీచుని బ్రాపు మాఱగున్। జెలువగు నా
మ్రవాటిని వసించిన మెత్తురు శాఖభూజవా। టి
ల వసియించు నాతఁ డెపుడుంగడు నింద్యుఁడు
గాఁడె కేశవా॥ ౭౩॥

కలిమి గలట్టి కాలమున గ్రుక్కనఁ బొమ్మనఁ
జేరవత్తురా। కలిమి వినాశకాలమున గ్రక్కున న
మ్మనఁ బాసిపోదురు। జ్వలముగ భూమిభృత్తటాచ
నుజాడల జేత్రము లాడఁగా జనుల్। పొలుపు
గఁ జూడనోపుదురు పూర్ణ దురాగ్రహ మెత్తి
యాత్రఁడే। బలమునఁ దోఁచఁబోయినను పార
రె భీతిలి వారు కేశవా॥ ౭౪॥

ధనువు బలంబునుం గలుగు సాధులు గొందఱ
అ మూలభృత్యులన్। ధనము నొసంగలేక వసు
ధాపతి పొమ్మనఁ గార్యహానియా। ఘనతరభా

రమోర్వ్రశను ఘంటముఁ బట్టుటపూని యాకులం। గొన కొని గ్రంథ మేగతిని గోవిదుఁడైనను వ్రా యుఁ గేశవా॥౪౫॥

సర్వ విశేష కార్యవిమ సన్నపు దోషము గాంచి కిన్కచే। గర్వముమీఱఁగా విభుఁడు క న్నులఁ జేసినఁ దాని గాసి యా। సుర్వనిపా క శాఖనుఁ జక్కంఠిత లీలఁ బరాభవించి తాఁ। బూర్వము ఘోర దానవులు పోరికిరా భయ మందెఁ గేశవా॥౪౬॥

ఒకఁడె చాలు తల్లికి గుణోజ్జ్వలుఁడౌ సు తుఁ డింపొనర్పఁగా। రకసు లట్టి వారస్తు దు రాత్ములనేకులు పుట్టనేటికిన్। చొక్కపుమా ఘ్యమాల సికఁ జుట్టినఁ దావియు సోయగంబగున్। చిగిరి ని ఘనపుష్పములచేరులు వేయును నేఁ గేశవా॥౪౭॥

పలినవాని సన్నిధిని వ్యాద్యముగా సకలో పచారముల్। తాలిమితో ఘటించు నొక దా సుఁడె చాలును వెంద తేల భూ। పాలుని శాలి వేస్రిల నొక బంగరురత్నపు మట్టెఁ బూనఁగాఁ। జాల పికాస మాను పని సత్తువి యిత్తడి వేలఁ గేశవా॥౪౮॥

కరము దురాత్ముఁడైన శకుని మంత్రి వచించి
నలీల కార్యముల్ | జరిపిన రాజు మోసపడు స
ద్వినయంబున దుస్ససేనుఁడున్ | మరువక కర్ణ
సౌబలులు మాటలచేతనె కౌరవేశ్వరుం | జెరి
పిరి పాండుపుత్రులకు సిద్ధవిరోధిని జేసి కేశవా॥

తనయులు సోదరుల్ సఖులు తల్లి పితామ
హుఁడాదిబంధువుల్ | జనని పురాకృతంబున
ను శత్రువైనను నిందకర్హులే| ఘనముగ భ
ర్తృరాజుఁ గొని గర్భము దుఃఖవహించు నాతఁ
డున్ | మునుతను దిన్నవస్తువుల మూల్గుచుఁ దిట్టి
నయట్లు కేశవా॥ ౫౦॥

పూనిక మీరఁ దీవ్రముగఁ బొల్యాగ నర్థికిఁ
గూర్చిరుఁ డెంతయున్ | మానుగ నర్థమిచ్చి పలు
మాఱును జింతిలు దీనవస్త్రుఁడై| స్నానము చే
సి చేసియును స్వాద మొప్పఁగ సత్వరంబుగా|
నేనుఁగు పాంసు జాలమున హీనత బ్రుంగిన
భంగిఁ గేశవా॥ ౫౧॥

వరగుణుఁడైనఁగాని నరపాల శిఖామణి
యైనఁగాని యున్ | హరికృప లేకయున్న గతి న
ల్ప సమాజముతోటి వాఁడగున్ | అరయఁగ నే
క చక్రపురమందున ధీయుతులైన పాండవుల్ |

తిరిపెము దండి రేవురుమ దీనులైపడి డస్సి
కేశవా ॥ ౫౨ ॥

వగగుచు నీకునొక్కతతి వంచన సేయుతలం
పు పుట్టినన్। బరులకు భృత్యులై జనలు పౌరు
షహీనత నొందకుందురే। పరమవిరాజమాను
లగు పాండుకుమారకు లావిరాటునిం। దిరము
గ నొక్కయేడు కడు దీనతఁ గొల్వరె తొల్లి
కేశవా ॥ ౫౩ ॥

సంతసమొప్పఁగాఁ గుమతి సాధ్వి నెలుం
గళ మానసంబు న। త్యంత పరాభవంబునను
దాప మొనర్చిన హానిఁబొందు మున్। దంతిపురా
ధినాయకుఁడు ద్రౌపది వస్త్రవితానహారియై।
యెంతయు నిందఁబొందె మదినేమివికాసముఁ
జెందెఁ గేశవా ॥ ౫౪ ॥

అలసటఁ జెందియైనఁ గడు నేర్పు గలుంపు విశి
ష్టకార్యమున్। సలుపఁగ నోపునే ఘనుఁడు గ
ద మొప్పఁగఁ దీర్చు శర్వునిం। ల్లలిత శరాసనంబు
గని రాజులు మోపిడలేక పోవఁగాఁ। జెలువుగ
రాఘవేశ్వరుఁడు శీఘ్రమె యెక్కిడి త్రుంచెఁ
గేశవా ॥ ౫౫ ॥

కుదేని వృథంబులేని యనుమాన మనుష్య

కంబట్టి కార్యమింపాదవంగఁ జేయఁబూనిన సు
పూరుషుఁ డార్తిని జెందకుండునే! యదనునవ
వర్ణముల్ గురియునంచును మేఘుని నమ్మి చేని
తన్ ।బుధినడిపాడి కర్షకుఁడు దుర్దశఁ బొందఁడె
యరీతిఁ గేశవా॥౫౮॥

దూర్తులతో నొకప్పుడును గూరిమి సేయఁ
గఁ రాదు. చేసినన్! హారము మాట్ల నేఁ దని బా
ధకరంబును బ్రాణహాని యగు। భారుగ నెవ్వఁడే
నియును వన్నఁగ మైత్రి ఘటించియున్నచో! నో
తిమి సేయునే యసువులూడఁగఁ గర్వకయున్నె
కేశవా॥౫౯॥

అనఘుఁడు ఘోరపాతకుని నాదర మొప్పఁ
గఁ జెల్మిచేసినన్। ఘనముగ తద్గుణం బతని గ్ర
క్కునఁ జెందు నదెట్లనో యనఁగ। వనిత కరాం
బుజంబు వగభాసిల కజ్జలమందు నుంచునం। త
వె తనవర్ణమున్ దొలఁగి తద్గతిఁ జెందక యు
న్నె కేశవా॥౬౦॥

పారము గాఁ బ్రియోజనము కల్గను సర్గ
ణాపాంచ్రిఁడే దురా। చారుఁడొనర్పనోపఁ ద
ది జాగొనరించు బెట్టకాని యొప్పునన్। క్షీరమును
త మేర్పరచు క్షిప్రమె హంసము కొంగ కాగ

కన్। నేరుపు చాల జెన్నుఁటికి నిర్జరవైరివినా
శ కేశవా॥౫౯॥

చోరవగ నీప్సితార్థము త్రిశుద్ధిఁ గోరు
మనీష యేర్పరిం। దిరుగు నెన్నిఖండములను ది
ట్టము గాఁ జపియించు నీరనున్। స్థిరముగ ని
మ్మదేశమునఁ జేరక యుండఁగ నిల్పనిశ్చమే। శ
రముబలంబు నైపుణము గల్గినవాఁకైన కేశవా॥

ఇచ్చక మాడ నేర్చినను హెచ్చుగఁ గొండె
ముఁ జెప్ప నేర్చినన్। మచ్చిక మీఱ వారికిని మా
డలు చీరలు సొమ్ములిత్తురా। నచ్చుగ నాటకంబున
దయారస మొల్కఁగ సత్యవాదినిన్। మెచ్చి
బహూకరించి చెలిమిన్ గడుఁ బ్రీతి యొనర్చ
కేశవా॥౬౧॥

సంపదలే గతంబనుచు జల్లగఫుల్లగ వెట్టివా
రలన్। సొంపెడ లంగనాడుఁ గడు చుల్కనిమా
నిసి వాని నైజమే। యింపుగ శక్మనంబు జనియిం
పఁగ శౌరుఁడు మాటిమాటికిన్। రంకముఁ బట్టి
కోయుఁగద రాజులు దారువునైనఁ గేశవా॥౬౨

ఘనులఁ దిరస్కరించి జనకంటకు లాడినదు
ష్ప్రలాపముల్। పనివడి తత్ప్రలాపకుల బాధ
యొనర్చి నశింపఁజేయు సూ। ర్యునిపయి నుత్త

మోహత్తమ విరోధులు క్రోధులు భూతివైవఁగాఁ। గొనకొని వైఁచు వారి కవి గొప్పగఁ బైఁబడకున్నె కేశవా॥౮౩॥

పలినవల్లభుండు తన కెంతయుఁ దర్జన భర్జనాదులన్। శీలము దాఁపెనంచు మదిఁ జింత వహించఁగ రాము వానికిన్। మేలిది వీలుగా నురిని మేఘుఁడు వర్షముఁ సర్వసస్యమున్। జాల సమృద్ధిఁ బొంది జన సన్నుతిగా ఫలియించుఁ గేశవా॥౮౪॥

కలఁతనుఁ జెంద విక్రుటమౌ కాని విధాత్ర్యుఁడు ఘోరమౌ మనన్। దొలఁతలిఖించి నంతయును దుఃఖము సౌఖ్యము సంక్రమించుఁ బ్రాణులన్। వెలితిగ లోకమంతయును వీరడిగాఁ గలహాశను ండనే। సలతనుఁ బొందఁ జేసెఁ గద నారదమౌని నిపింత కేశవా॥౮౫॥

తులువలు నిందసేయ మఱిఁ దోఁచక సౌఖ్యము భాగ్యయోగ్యమున్। గలిత మనోహరంబున గు కార్యము మాననుయుత్తమోత్తముల్। వెలమి మణుంగు పేరకును నిందము నీలపు రంగు పోఁక నా। వలువ దహించునే నెలత వంత్ర మొకింతయు లేక కేశవా॥౮౬॥

ఒప్పుగ నామికంబులను నోగిరమున్ దవిలి
నాకగించి తా। మత్తరి సత్ప్రయోగనము మా
న్యులఁ జేరక చేయవచ్చునా। యుక్తముయజ్ఞవా
టిక సుగ్రీవఁ బిల్వని దక్షు యాగమున్। వెం
త్తఁ గొంచి యారెఁడను మేషముఖంబును జెం
దె కేశవా॥ ౮౪॥

సదమల నీతిశాలియును సత్ప్రతిభుండిన లీల
వతిగాలున్। కదిలముగాఁ బరీక్షిసాఁకు పన్నగ
రాజశకంబుఁ దెచ్చి తా। కదలని యా శమీక
ముని కంఠమున్ ధరించి శృంగి। వగలని
శాసనోంచిన వంచ్యుఁడు దేహముఁ బాసె
కేశవా॥ ౮౫॥

కనను ప్రసిద్ధుఁడై గురునిగహిఁగల భార్య
ముఁ బూనుటంగమన్। బరహితుఁ డాత్రిశంకు
నరపాలుఁడు జన్నము సేయవేఁడిని। గ్రురులు
వసిష్ఠసూను లది వల్లన మానగశాపయుక్తుఁడై।
బసవడి తత్క్షణంబునను పంచముఁడై విలపించె
కేశవా॥ ౮౬॥

భాసుర వైష్ణవోత్తముల బాధయొనర్పఁ బ్రి
యాసమొందుచు। ర్వాసుఁడు నంబరీషుఁ డా
మరాజు దహింపఁగఁ గృత్తినంపిన। దాసుఁడ

బోరిన మాధవుఁడు తాను సుదర్శనతీక్ష్ణధార
చే। వాసిగ దానిద్రుంచి మునివర్యుని గర్వమణం
చె కేశవా॥ ౭౦॥

ధనము ఋణానుబంధమున తప్పిన భాతృలఁ
జెంద కన్యులన్। గొనకొని చేరు సత్యజనకుండు
విభాకరుఁ గొల్వనాతఁడే। ధ్వనమణికై గదారణ
ము చేసెలు చింతిల నా శమంతమున్। గొనుమని
యా ధరాధిపతి కూర్మి విమారునకిచ్చె కేశవా।

అన్నిగ నెంత వాఁడును దురాశను జెందిన
హానిఁ బొందు రా। ఒచ్చిసమస్తమున్ దనకు రా
వలెనంచు నిసేకమూర్ఖుఁడై। హెచ్చుగఁ బొందు
మాన్యుఁతో నెంతయు ఘోరరణంబొనర్పఁగా।
తెచ్చినుఁ దాసుయోధనుఁడు గూలెను యూరు
లునగ్గి కేశవా॥ ౭౨॥

పావనశీలుని స్వవరి పార్థివరత్నముమం
తనంబునన్। గౌరవు నన్నరాధమునిఁ గట్టడి
సేయఁగ రాదు పూర్వబల్। వివనమ్మాని పాంచ
వుగు వేషకాలమునందు వెట్టనై। తీవర మొప్ప
కూర్పమును బ్రసిద్ధిన నేమిసుఖంబు కేశవా॥ ౭౩

వీరు లనేక ధర్మములను విఘ్నము సేయఁగ
బూనివచ్చినన్। ధీరుఁడు మాన్యతవ్రతుఁడు ధీ

ర్పఁ బ్రతిజ్ఞ జయద్రథుణ మహాహవా। వాదు
లు ద్రోణభీష్ములును ధైర్యసమగ్రులు కర్ణశల్యు
లున్। బోరునఁ గావఁ గైకొనక పొల్పుగఁ ద్రుంచె
కిరీటి కేశవా॥ ౯౪॥

పండుగనైన సన్నిహిత బంధులఁ జీరక దు
ర్నయుండు తా। నొండొకవారి గలపి యుత్స
వ మొప్పఁగఁ జేయు నెట్లనన్। గించపసంబుతో
స్వకుల నిర్ణయవృత్తిఁ జరింప మానివే। ఱొం
డొక వర్ణకృత్యములు నొందిన పోలిక గాదె
కేశవా॥ ౯౫॥

చెలిమియె బాంధవంబునకుఁ జెన్నగు హేతు
వుఁ జూచిచూచినన్। గలుగక పాండుసూనులను
గానకుఁ బంపఁ డెఱుంగఁ జూచె కేశుఁడు। యాదవులనుఁ
బాయనోపక ధరానుతుఁ డిట్టి ద్వాదశాబ్దము
ల్। గలితసుఖంబులన్వదరి గ్రక్కున వెంబడిపో
రె కేశవా॥ ౯౬॥

ధనపతి గాక యుండిన యుదారప్రవృత్తి నే
రచించినన్। ఘనపతిస్థమైన మానవుఁ గొప్ప
గఁ జూతురు కోవిదోత్తముల్। ఘనతరభూరుహం
బు లిలఁ గల్గిన నత్తుసిగరు ప్రీతిఁ ష నెలమిఁ జేసి
పూజలనుసల్పమనుందురు గాదె కేశవా॥ ౯౭॥

బహువిధసంపదల్ చెడును భవ్యులకైన ఘటించునంతనే। నహుషునికిన్ సురల్ మునులు నాక మొసంగ శచీలతాంగిపై। సహనము మాని మోహపడి సంయమివాహనుఁడై యగస్త్యుచే। తహహహా శపింపఁబడి తానురగత్వము నొందె కేశవా॥ ౮౮॥

తేలికవాఁడు తోనయినఁ దెల్లను గాఁ బడఁబూనవచ్చునా। కాలము చేత వానికిని గౌరవయోగ్యత లేకయుండునా। లాలితసంపదల్ గలిగి రాజులు వారలు మార్తికంబులన్। నూలున కంఘటించి యెవనూ లెక్కసేఁబూనరె యెంత కేశవా॥ ౮౯॥

దగ్గిరచుట్టముల్ దనకు దప్పుద్రోహమొనర్పనోర్చుఁ దా। నెగ్గులు సేయఁబూనఁదు సుహృజ్జనుఁ డించుకయైన వారికిన్। మొగ్గడలించి తన్ భగిని మోసమొనర్చ ఖగేంద్రుమాతయున్। తగ్గక శత్రుగేహమున దాస్యముఁ జేయదె మున్ను కేశవా॥ ౯౦॥

క్షుద్రపువస్తుసంగ్రహము చాలక సయ్యంచ దిగార్చ్యకున్నయా। క్షుద్రునికైనఁ బ్రస్తుతముగాల్పగ నీచము సంభవించు హా। మాద్రికదృఢనాథ్యునకునైనను గోమయమబ్బకుండినన్। భద్రి

మగా గృహంబులను భాసిలు నేవరిశుద్ధి కేశవా।
అతిశయ భాగ్యవంతుఁ డగునట్టి తఱిన్ భ
లుఁ డెగ్గొనర్చు ని। ర్గతధనుఁడైన కాలమున గౌ
రవ భావముతోడ వర్తిలున్। ప్రతిదిన మగ్ని
వేసవులఁ బర్వత కాననముల్ దహించు పూ।
ర్ణమ్మతఁ దగి వానకాలమున సౌఖ్యమొనర్చునతండె
కేశవా॥౭౨॥

అకుటిలులౌ భవార్తుల దయారస మొల్కఁ
గఁ బ్రోచుచుందువే। మకరము చేతఁ జిక్కి కరి
నాథవ నన్నుపగావవే యనన్। చక్రటముగా
సురల్ బొగడ భాసుర చక్రము చేత నక్రమున్।
శకలమ్ములై పడందునిమి సయ్యనఁ గావవె ము
న్న కేశవా॥౭౩॥

క్రూరుని కిప్పి రాకుఁ మిడఁ గూడ దచేగతి
నమ్మఁ గొల్చినన్। జేరి వృకుండు మున్న తనచే
యొరు మస్తకమందు నిల్పినన్। బోరున విశ్రా
లైపడ శివున్ గని వేఁడిన యట్లనానవన్। దా
రుణ నమ్మవాస్మ తఁ దానిడఁ బోవఁడె చేయి
కేశవా॥౭౪॥

చిన్నని బుద్ధిలేని కడు దీనుని బ్రోచినఁ గీ
ర్తి యందుఁ బడున్। చిన్నత చార్యవతిఁ డుసుఁడు కాల

వశంబున లేమిఁ జెంది యా। పన్నగవాంఛితుఁడా
చి జనపాలుఁడు బత్తెము లెంకుప్రాకులున్। జె
న్నగఁ బిచ్చి బ్రోచి భువిఁ జెందఁగదా యపకీర్తి
కేశవా॥ ౮౫॥

మృదు మధురంబుగాఁ బలుక మిక్కిలిగర్వ
మునొందు దుర్జనం। డొడఁగి చరించుచుండుఁ
బురుషోత్తముల ధర్మన మాచరింపఁగా। వదులుగనా
రి గూర్చినను వంగు నవిల్లు బలం బెఱుఁగఁగా।
గుదురుగఁ బాణ్యంతో నాటగఁ గూర్చఁగ నేచిన
నఁ గాని కేశవా॥ ౮౬॥

మచ్చిక నచ్చటం గలుగు మార్గ మెఱుంగక
నెట్టిచోటికిన్। జెచ్చెరఁ జూడఁ బోయినను సి
ద్ధిని బొందు సుయోధనుండు తా। హెచ్చుగ
ధర్మరాజు సభ కేగి జలంబుల మున్గి భూమిపై।
వచ్చుగ మోకరిల్లఁ బడి హాస్య రసాస్పదుఁ డ
య్యెఁ గేశవా॥ ౮౭॥

ఎంతధనంబు గల్గిన నదెంత వివేకము గల్గి
యుండినన్। సంతత దుష్టబుద్ధియగువాని నభిం
చినవాఁడహో మనుష్యుఁడా। శాంతియు దాంతియున్
కృపయు సత్యజవిత్యముగల్గి మర్త్యుఁడు। హ్వాంతను
డు మంత్రియైన జనవల్లభు వందను నొంది

కేశవా॥౮౮॥

బహుతర గర్వమొందినను బాధకరంబగు నె
ట్టివారికిన్। సహనము లేక ధాత దను సర్వజగత్ప్ర
తిసంహరుఁ బల్కఁగా। విహితము మీర వాణి వ
దివేల విధంబుల స్తోత్రిచెప్పఁగా। దహననిభో
లి పెంపు శ్రీమునఁ దప్పరిఁ బాసి చరించె కేశవా॥

పూర్ణిత సద్గుణుం డగుచుఁ బొందియొకప్పు
డు సాధువైననిన్। స్వారము గాఁ గ్రించినను శాం
తవివేకహీనుఁగా దురా। చారుఁగ నెంచరా ద
తని సార సుధారస మొల్కఁ బల్కినన్। తీఁ
రముగర్వవానికిని కీడు దలంచుటమేలె కేశవా॥

సంతత దుష్టచిత్తునికి సద్గుణ మొక్కొక వే
ళఁ గల్గినన్। దొంతర చెల్మిఁ జేసినను దుర్గు
ణ మీతఁడు మానెనంచు నా। వంతయు నమ్మరా
దతని నంచితమైన భుజంగరాజమున్। జెంత
కుఁ జేర్చఁగా జనని క్షిప్రము గర్వక యున్నె
కేశవా॥౯౧॥

అనయము శత్రులై తిరిగి యక్కఱవచ్చిన
వేళ నెమ్మిగా। వెనరుగనున్న నాతనితో వెయ్య
ము సేయుదురే సురేంద్రుఁడే। తనరఁగ నబ్బలిం
గలసి తానుసుధం గని దైత్యసాధునిఁ। గొనుమనఁ

డమ్యో నిండు కయుఁ గ్రోలను వేల్పులఁ గూడి కేశ
వా॥౯౨॥

పెద్దలనొవ్వఁ బలికిననను వేగిరమేఁగమవర్తి
సద్గుమం। దొద్దిక మీరఁ జేరు దురితోద్ధతుఁడై వి
హారింపవేమనికా। బుద్ధిగనంతమంచు బహుబో
ధనొనర్చిన కంచుమీఁదుఁ బిలన్। పెద్దయుధిక్క
రించి తుదిఁ బ్రీతలంబునఁ గేగె కేశవా॥౯౩॥

ఘనతరకష్టుపుంబు మదిఁ గల్గిన శత్రువు కా
ర్యవాదియై। వినయవిధేయతల్ గలిగి వెంటను
నిచ్చలు సంచరించినన్। గనికరమైన సత్జ్ఞునిఁ గ
న్నులఁ జూడఁగరాదు దుల్కపి। నన్నను వునఁ బొంచి
పొంచి యొకనాడైనను భేకముఁ బట్టు కేశవా॥౯౪॥

పలికన స్త్రీవయోజనము హ్యాస్యముగా నవరిం
ప నేర్చునే। శాలి ప్రధానియొకండు రుడై చాలు
ను వీలుగ రాఘవత్కునా। పాలుని కార్యభాగము
ను భానుసుతుండు వహించి బుద్ధిచే। మేలుగ ని
ర్వహించి తనుమిక్కిలి సన్నుతినొందె కేశవా॥

చెలువుగఁ గాంతుపై సతికిఁ జిక్కని మోహ
ముఁ లేకయుండఁగా। బొలుపుగఁ బెండ్లి సేయుట
కుఁ బూనఁగరాదు ఘ పాండురాష్ట్రమై। యలయ

క రాజపుత్రియగు నంబను భీష్ముఁడు తోడి తెచ్చి
నన్। వలసినచోటికేగుమనఁ చిత్తగించి వెతనొం
దె కేశవా॥౯౬॥

అనుమతి దప్పియున్నఁ దన యాశను నైనను
నొవ్వఁ బలుగ్ర బల్। వనువున నయ్యయాతి కలి
శాప వశంబునన్ నైనవృద్ధతన్। గొనుమనఁగాయ
దుండు ప్రతికూలము లాడిన రాజ్యమేల నీ। త
నయులకహ్హలలౌదు రని తాననఁడే దయలేక
కేశవా॥౯౭॥

నెనరు దయారసంబు కడు నెమ్మియు నమ్మిక
గల్గువార్కికెన్। ఘనతర మైన నెమ్మనము గొకవహీ
నతనొందిపోసినం। తనె మదిహత్త దేగతిని తద్వి
ధమెట్ల న పాలుకల్మషం। బునె వికలత్వమొందు
యదిబొందు నె ముక్తిలీల కేశవా॥౯౮॥

తప్పుగసంచరించుచును దాలిమిమాలిదురా
గ్రహంబుతో। నొప్పుడుసాధువంచనము నించను
కగొంకక చేయవచ్చునా। ముప్పునఁగాలకింకరు
లు మూగిన దుర్గతి సాధ్వసంబుచే। నొప్పగ
శొంగభావమును బొందిన మొత్తరె వారు కేశవా॥

అలయికమూఖ చిత్తున గహనేశ మత్స్యభి

వృద్ధి గోరుచున్ । సొలపుగ ధాన్యమున్ గలిపి
నృకుర్చు వాఁడు నిరాకరించఁగాఁ । గలఁగుట
కంటె సజ్జనులుగాసిని జెందక వాని సన్నిధిన్ ।
మెలఁగక యెవ్వ రేమనిన మిన్నక యుండుట
లెస్స కేశవా ॥౧౦౦॥

ఇలను వ్రతోపవాసముల హీనతనొంది కృ
శించి యాఁకటన్ । మలమలమాడి దానమిడి మా
నుగఁబుట్టుటకంటె ధీయుతుల్ । దలిపిగ నన్యుల
న్వదిలి దేశికునిన్ భజియించి శౌరికిన్ । జలక
గరంజలెత్తినన జూరగ మోక్షముగల్గు కేశవా ॥

భవహర మత్స్యకూర్మ కిటిభాసుర మాన
వసింహ వర్ణిభార్గవ రఘురాము సీరధర రామ
జగద్ధితబౌద్ధ కల్కి నా । మ విశిష్ట దివ్యవైభవ సమ
న్విత దేహ ఖగేంద్రవాహన । న్నవ గుణదోష
ముల్ దొలఁగ నాదర దృష్టిని జూడు కేశవా ॥

నామము నీపదాబ్జముల నమ్మికగాన వెణంగు
వైఖరిన్ । వేమఱుఁదోఁచు రీతిగనుపిలుపిన్నవ మా
చరించితిన్ । కామితమేమి లేదు ననుగాచిన సాం
పగు నీయడుంగు కెం । దమరలే భజించెదను
దాసిని నతకృపనేలు కేశవా ॥౧౦౩॥

ముదమున శ్రీగోడేకుల సముద్రిసుధాకరుఁ
డుల్లసద్రమా। సదనుఁడు జగ్గరాయనికి సాధ్వి
కిఁ జెల్లమకుఁ దనూభవన్। మదివె సుభద్రి
సాంబరగు మానవతిన్ కృతినీకొసంగితిన్। సద
యతఁ దప్పులన్నియును సాదర లీలను సైఁపు
కేశవా॥౧౦౪॥

ఘనతర విశ్రమంబులు విశాలపు ప్రాసలు
శబ్దసంధులుం। గణనియమాదికం బెఱుఁగఁ గం
జదళాక్షుని భక్తిరతుండనిన్। జనువునఁ బ్రస్తుతిం
చితిని సత్కవులార మహాత్ములార స। జ్జనము
లార వేఁడెదను సత్కృతిగా నొనరింపుఁడీ
కృతిన్॥౧౦౫॥

ఘన పరిచర్యలందుఁ దగు కార్యములందును
ధర్మసంగరం।బున శయనించు వేళలను భోజ
నకాలమునందునన్ క్షమా।గుణమున దాసి మం
త్రియనుకూలియు రంభయుఁ దల్లి ధాత్రిలా।
గున జరియించు భార్య కులగోత్రము లెంతయు
నుద్ధరించెడిన్॥౧౦౬॥

పరగఁ గఁ బంచపర్వములప్రాయముఁ దాఁ
కను శౌరిమాలు గా। నరమరలేక నాలుగును నా

ఱను వాఁకను దాఁపు మాఱుగా। సారదికి షోడ
శాబ్దమున జొచ్చిన పుత్త్రి మిత్త్రి మాఱుగా।
సురుచిర లీలగాఁ దలఁప సూటియగున్ దలిదం
డ్రి కెంతయున్॥౧౦౬॥

నెమ్మి దలిర్పఁగూర్ర ధరణీపతిదర్శన మా
చరింపఁగా। కమ్మని తాంబులంబయిన గౌరవ మొ
ప్పన్ సంగడించు నీ। నెమ్మది నేలగుం దెదవునిర్ద
యమర్దన సేయ కీగతిన్। బొమ్మను టే మహాఫ
లము భూసుర సత్తమ వేయు నేటికిన్॥౧౦౭॥

సకలవిధంబుల న్గుమతి సఖ్యమొనర్చి వివేక
హీనతన్। బ్రికటముగాఁగ మైత్రి నెడఁబాసిన
వ్యాసుల మొంద నేల తా। నుకుటిలలీలన న్గలసి య
ధను చాగ్రిణములుండ నీకిరియన్। వికలతనొం
దుటే ఘనము వృద్ధియు మేలును సజ్జనోత్తమా॥

కలితరసాల సూనములు గల్గినచాడిఁగఁ దన్న
గంబుస। త్ఫలములు గోరి చేరి పరిపక్వఫలంబు గో
నంగఁబోవ నీ। వలమటఁజెందఁ దోలి యదివా
య సమానినఁగుంద నేలను। జ్వలనశిఖాసితుల్యఘ
నదంచు నఖంబుల చేహమెల్లఁబ్రి। ద్దలుపడఁగ
చ్చి చీరుటలు తప్పుట చాలదె కీరరాజమా॥౧౧౦॥

సరసత స్వాదుమాధురియుఁ జారు శరీరము కాంతియుక్తమున్। బరఁవను మార్గపంబు కడు భవ్యను వర్ణన కెక్కఁ జేసియు। న్విరస మొందినీహృదయ మింతగ వజ్రనిభంబుఁ జేసెనే। వర సహకారమా స్ఫలమ వారిజగర్భుఁడు నిర్దయాత్ముఁడై॥ ౧౧౧॥

సరసిజసంభవుండు మృగసంఘముదుంచఁగఁ జేసె వేలనౌ। తరుచుగఁ గుక్షిలోమృగమదం బిడి యెల్లుగఁ గొండె గాండు రిదు। స్థిర రసనాగ్రమందిడినక్షిపక్షిను వారునశింతు రాత్రిన్। సరసరతుల్ బుధోత్తములు సత్కవులున్ వినుతింపకుందురే॥ ౧౧౨॥

సరసిజపత్ర మందు వీరసంబుగఁ గర్వము నొంద నేటికే। కరము విరాజమానముగఁ గాంత లకంఠములందు నుందువో। నరపతు లెందరేని ని నునా డెపు సేయు విభూతి గాదువో। స్థిరముగ నిల్వ కెక్కఁ నప్రసిద్ధి వహింతు వె నీటిముత్తెమా॥

ఘనతర సౌరభోత్కరము గద్దని యింతవ తే పమేలవి। న్ననువగు రూపసరపదము నవ్యగమంచి తదివ్య వాసనన్। గొనకొనినీకు నెకుల వగు కోటి

మణుంగుల కప్పురంబు నీ। మనమున నిట్టి పెగట
లుమాను మిఁకైనఁ గురంగనాభమా॥౧౧౪॥

దక్షతలేనిమందిగము తథ్యము పల్కఁగలేని
సాక్ష్యమున్। పక్షము లేని బంధువును భావమె
ఱుంగనివాని చెల్మియు। న్నక్షులు లేనిజీవనము
హాళిఁ గనోగిరమబ్బనట్టిరాగా। దక్షిణ దానిరర్థక
ము గోగణపాలన కంసమర్దనా॥౧౧౫॥

సరసులులేనిరచ్చయును సామము నేరని నా
యభారమున్। సరసతలేని కూటమియు సారవి
చారము లేనిమంత్రియున్। నరపతి లేనిరాజ్యము
ను నాగరికత్వము లేని నాట్యమున్। గరము సదాని
రర్థకము కంజదళేక్షణ లోకరక్షణా॥౧౧౬॥

శ్రీ కృష్ణశతకము.

SRI KRISHNA SATAKAMU.

శ్రీకర రామానుజులనఁ । బ్రాకటముగ నవ
తరించి భక్తులఁ గరుణన్ । సాకల్యంబుగఁ బ్రో
చితి । పాకారిప్రముఖ వినుత భండన కృష్ణా ॥ ౧ ॥

చేతన సంరక్షణ సం । ప్రీతిని వరదార్యుల
నెడి పేరను ధరలో । ఖ్యాతిగ నుదయము నొంది
తి । పాతకహర దైత్యవీర భంజన కృష్ణా ॥ ౨ ॥

శ్రీరుక్మిణీ మనోహర । చారువిభూషణ శరీ
ర శాంత విహారా । మారవికార విదూరా । నా
రదవినుత ప్రచార నగధర కృష్ణా ॥ ౩ ॥

యాదవవంశ పవిత్రా । సాదరలక్ష్మీకళత్ర
పారసనేత్రా । వేదవినోద చరిత్రా । మోదా
వహ చిత్రగాత్ర మురహర కృష్ణా ॥ ౪ ॥

శ్యామల కోమల రూపా । రామావిమలాను
లాప రాజితవాపా । తామసయుతజన కోపా ।
సామజనుత గుణకలాప సాదర కృష్ణా ॥ ౫ ॥

మందార కుసుమ భాసిత । నందసుతా నం
దచరిత నతజనభరితా । కందర్పవైరి పూజిత । నం
దసునందాది ప్రణుత నరనుత కృష్ణా ॥ ౬ ॥

శరణాగత సత్పోషా। కరుణా యుత విగత దోష కౌస్తుభ భూషా। ధరణీసుర సంతోషా। వర గోపీ మోహ వేష భామా కృష్ణా॥౮॥

కరుణారసాల వాలా। నరపాల యశోదాబాల నవరసలీలా। వరచామీకర చేలా। సురనాథ సుపుత్రిఖేల శుభకర కృష్ణా॥౯॥

పాండవ మధ్యమ సారథి। యండజరథి సురవినోది యసుర విరోధి। పండిత కరుణా వారిధి। మండిత శౌర్య నిధి గుణధి మాధవ కృష్ణా॥

బృందావన సంచారీ। మందార ప్రసవ ధారి మధు సంహారీ। వందిత వేద విచారీ। మందరగిరి ధారి శౌరి మధునుత కృష్ణా॥౧౦॥

కలిహరణ కలిత భాషణ। ఖలశోషణ కమలచరణ కమలాదరణా। బలభూషణ కరిపోషణ। బలదానవనాశ బాణ బహురణ కృష్ణా॥౧౧॥

గోపాలక పరిపాలక। గోపాలక విమలకరిత గోడాలోకా। తాపస లోకాలోకా। భూపాలక జలధిచంద్ర బుధనుత కృష్ణా॥౧౨॥

నేరరు ఫణి రుద్రాదులు। నేరరు బ్రహ్మాదులైన నేరరు కవులున్। పారము ముట్ట నుతించను। ధారాధరవర్ణ నాకుఁ దరమే కృష్ణా॥౧౩

మదికిసుగోచరమగుగతి। సదయాత్మా నిన్ను భ
జింతు సదమలరీతిన్। ముదమలరఁ జిత్తగించవె।
కదన భయంకరశరీర కలిహర కృష్ణా॥౧౪॥

గొనకొని భవదీయ కృతిన్। ఘన దోషము
లున్నసైనఁ గమనీయ గతిన్। మనమున సజ్జను
లెంతురు। గుణహీనులు నెంచకున్నఁ గొదువ
యె కృష్ణా॥౧౫॥

రసయుక్తముగాకున్నను। పసదనరిన తావకీ
న భజనము వలసన్। భసితంబగుఁ బాతకమని।
పొసఁగ నిను సన్నుతింతు బుధనుత కృష్ణా॥౧౬

మేదిని వేఁడినఁ గరుణను। సాధుగ వసుదే
వునకును సజ్జను లలరన్। గాదిలి తనయుఁడవ
గుచును। మోదమున జనించినావు మోహ
నకృష్ణా॥౧౭॥

నందునిసుతుఁడన జనములు। పొందుగ రేప
ల్లెకరిగి పోషింప మహా। నందముగాఁగ యశోద
కు।మందరధర పెరిగితివుహానుగఁ గృష్ణా॥౧౮

పూతన కుచముల విషమును। వాతనుమధు
రిమను బూని వంచనమున వీ। ఖ్యాతిగఁ బాల్నీకి
చ్చిన।చైతన్యముఁబాపినావు చలమునఁగృష్ణా॥

శకటాసురుఁడను దైత్యుఁడు।నికటముగాఁ

బైసిబడిన నిర్జరులరన్ । వశీకరముగాఁ బడవాతి
చే । నికరముగాఁ గూల్చితివి వేంకట కృష్ణా ॥

తోడ్పైనిను కొని జననికి । నడిగొండగ ఖరు
వునోచ నలువు దలిర్పన్ । తడబడ నినఘాష్టలి
నిడెఁ కనుమాయలను ప్రశస్త్రఘనుఁడ కృష్ణా ॥

అస్త్రాచిఁ గంసుని యానతి । నెల్లి గడుచు దను
జుఁ జోకఁడు నిను నుడిగ్రావై । యెత్తుకొని పోవ
వానిని । కుత్తుక బిగియించి ధరను గూల్చితి కృష్ణా ॥

ఒకనాడు తల్లిపైఁ గృప । నకలేశ్వర యావు
లించి సర్వ జగంబుల్ । నికరముగా ముఖమం
దున సుకరముగాఁ జూపినావు సుదన కృష్ణా ॥

శీలుఁడు గర్గమహాముని । పాలుఁడు నిను నా
మకరణ భాసితుఁ జేసెన్ । వీలుగ వసుదేవాఖ్యు
ని । లాలిత విఖ్యాతి వలనఁ గ్రమముగఁ కృష్ణా ॥

పాడుచు ముచ్చటలాడుచు । కూడుచు గో
పాల బాలకోటికి తోడై । తోడగు హలధరుతో
డను । నాడితి బహుగతులఁ గరుణ నచ్యుత కృష్ణా ॥

గోపాలమందిరంబుల । ధూపాటక చౌర్యలీ
లఁ బొందితి మిగులన్ । గోపికలతో విహారము ।
ప్రాపుగఁ గావించినావు బహుగాఁ గృష్ణా ॥

పాలును పెరుగును వెన్నయు । చాలఁగ భ

క్షింపి మిగులఁ జనువుగఁదనరఁగన్। లాలితముగఁ
జోరత్వము। వాలాయము జారతనము వచ్చెన్
కృష్ణా॥౨౭॥

గోపాలసతులు మదిలోఁ। దాపముగొనఁ
బాలు నెయ్యి దాఁపుదువనుచన్। కోపుగఁదా
వక జననికిఁ। గోపంబునఁజెప్ప పోవఁగూడెను
కృష్ణా॥౨౮॥

మన్నారగింతు వనుచును। మన్ననతో నయ్య
శోద మానుమటన్నన్। తిన్నగనీవిడిచన్నను। మ
న్నాయ సఖులును ఘటించిరంటివి కృష్ణా॥౨౯॥

వాసన యాఘ్రాణించని। హాసంబున నోరు
దెఱవ నఖిలజగంబున్। వాసిగఁగానంబడియెను।
నాఁసతికి నీకీర్తి యొదవ నలువుగఁ కృష్ణా॥౩౦॥

జగమంతయుఁగన్నులఁగని। నగవాహనుఁడి
తఁడటంచుఁ గామిని దలపన్। నిగమార్థ విను
తరయమున। తగు మాయను గప్పినావు తల్లిని
కృష్ణా॥౩౧॥

భ్రాంతిగొని నందసుందరి। కంతుని గురుఁడ
వనుచు నిన్నుఁగానక మదిలో। నెంతయుఁ గొడు
కను ప్రేమను। సంతతమును లాలనంబు సలిపె
ను కృష్ణా॥౩౨॥

తనయింటి యింతులందఱు। పనులం దవిలియుండ నందు పడఁతుక కవ్వం। బనువుగఁ గైకొని పెరుగున్। గొనకొని తరువంగఁ జొచ్చెఁ గుదురుగఁ గృష్ణా ॥ ౩౩ ॥

నిద్దపు గజ్జెలు మ్రోయఁగ। ముద్దులు గులుకంగ నీవు మురిపెము దనరన్। తద్దయుఁ బాలిమ్మనుచును। రద్దుగ కవ్వంబువట్టిలాగితి కృష్ణా॥

నిను తనయూరుల పైనిడి। వినయముగాఁ జన్నుగుడిపి విస్మృత లీలన్। మునుగాఁచు పాలు పొంగిన। ఘనతరముగడించిపోయెఁ గ్రక్కున కృష్ణా॥

అత్తఱి దధికుంభంబును। బొత్తిగఁ బోఁగొట్టి వెన్న భుజియింపఁగఁ ద। చ్చిత్తమునఁ గినుక గొని నిను। తత్తరముగ తల్లిచూచి తరమఁగఁ గృష్ణా॥

చని వేఱొక యింటికిఁ జని। పనివడి రోటను వసించి భాసురలీలన్। దిని యుట్టిమీది వెన్నయు। ఘనముగ వనచరము కొసఁగఁ గదివెను కృష్ణా ॥ ౩౭ ॥

కనుఁగొనిన కినుక జనింపఁగ। జనువుగ నినురోటఁగట్టె సమ్మతి దనరన్। మనమున నారదవచనము। పనివడి పాలింపఁ గట్టఁబడితివి కృష్ణా॥

ఎటువంటి మనసుగలదో। పటుమతి గోపా

లవనీత భక్తుల కెందుఁ। ఇటువంటి చనువు గ
లదే। ఘటనాఘటనా సమర్థ ఘనుఁడవు కృష్ణా॥

గోత్రధర నీదు కరుణకుఁ। బాత్రులుగా రె
వరు గోప భామిని మాడ్కిన్। మిత్రాసు మధుర
సారస। పత్రాక్షికిఁ గలదె యింత భాగ్యము
కృష్ణా॥౪౦॥

గాత్రమున నుండు నిందిర। పుత్రుండగు పద్
మజుండు పుణ్యుఁడు హరుఁడున్। మిత్రుఁడు
యశోద తల్లియు। చిత్రమతీ నీకు లోక సేవిత
కృష్ణా॥౪౧॥

మద్దులఁ గూల్చుట మదిలో। సద్ధర్మంబనుచుఁ
దలఁచి సరగునఁ జనవే। పెద్దయులూఖలమీడ్చు
చు। ముద్దుగ కుజసన్నిధికిని ముదమునఁ గృష్ణా।

అర్జున యుగ్మము మధ్యకు। నర్జున సఖ
నీవు పోయి యడ్డుగఁ బైకిన్। నిర్జరనుత రోలీడ్చి
న। గర్జితగతిఁ గూలెఁ దరులు గ్రక్కున కృష్ణా॥

వృక్షంబుల నలితములుగ। యక్షులు నిద్దఱు
జనించి యాదవకులసం। రక్షక తావకపదములు।
రక్షకమని మ్రొక్కిరపుడు రతిఁ జేఁ గృష్ణా॥౪౨॥

తల్లియగు గోప కాంతకు। నెల్ల సుఖంబులు
ను గలుగ నెంతయు ముద్దుల్। కొల్లలుగాఁ గృప

సేయుచు। నుల్ల మలరఁ బ్రొద్దు జరుపుచుంటివి
కృష్ణా॥౪౫॥

బృంద్ధావనమునఁ గరిగిన। సందేహము లేక
దైత్యసంచారంబున్। జెందఁ దుహారికని నిను గో
ని। యందఱు గానందుఁ జరిగెనటకును కృష్ణా॥

గోపాలబాలకులతో। క్రేపులమేపుచును నడ
విఁ గేరుచుఁ గ్రీడల్। గోవులకు దీపెలుట్టఁగఁ।
బాపహరా కలిపితౌర బహుగాఁ గృష్ణా॥౪౬॥

నినుహింసింతునటంచును। మనమునఁ దలపో
సి దైత్యమానితుఁ డొకరుం। డనువగు లేగవిధం
బున। చనువుగనీ వెంటఁ దిరిగెఁ జలమునఁ గృష్ణా॥

మంచిదివత్సంబనుచును। వంచనమునఁ గా
ళ్ళుతోకవర బట్టితగన్। ఇంచుక వేఁగమున గొట్టితి।
కొంచెపు వత్సాసురుండు కూలెను కృష్ణా॥౪౮॥

బకమై దానవుఁ డొకరుఁడు। సకలేశ్వరు
డ్రింతుననుచు గరగుననిపై। ప్రకటముగా మా
ర్గాననను। వికలముగాఁ గూల్చితివింతగఁ గృష్ణా॥

దనుజుఁడు పెనుబామగుచును। గొనకొని గో
వత్సములను గోపాలకులన్। నినుమ్రింగినఁ గం
తంబున। ఘనకాయము పెంచి నేలఁ గలిపితి
కృష్ణా॥౫౧॥

పాపవిషంబునమ్రిగ్గిన। పాపలఁ గలను గ్ర
సనుబ్రతికించితగన్। బాపురఁ దోడ్కొని యిం
టికి। దాపుగనరిగితివి చాలదయతోఁ గృష్ణా॥౫౨

తావకమహిమలుగనితన। భావములోఁ గమ
లజుండు భ్రాంతుండగుచున్। యేవిధివత్సార్భ
కులను। చావఁగ బ్రతికించె ననుచు సరగున కృష్ణా॥

మెండుగ దూడలకొఱకై। యండజరథ నీవుపో
వనా లేఁగలతో। నిండగు బాలుర గుహలో। దం
డిగఁ బబ్జాసనుండు దాచెను కృష్ణా॥౫౪॥

క్రేపులఁ జెలులను గానక। యీపని విధిచేసె
వెంత వెడఁగతఁడనుచున్। క్రేపుల గోపుల రూప
ము। లేపుగ ధరియించి మంద కేగితి కృష్ణా॥౫౫॥

ఒకయేఁడీగతిజరిగిన। సకలమయిన గోపవత్స
సముదాయంబున్। నికరముగా నీరూపునఁ। బ్రక
టముగాఁ గానఁ బడియె బ్రహ్మకుఁ గృష్ణా॥౫౬॥

చూచి కనుమూసి భయమున। నీచపుపనిఁ జే
సితనుచు నెటి గోపకులన్। దాచిన వత్సలనిచ్చి
యు। నీచిత్తముగరుగఁ బొగడె నెమ్మినికృష్ణా॥౫౭

పావనపౌగండంబున। గోపులఁ గాచితివి సాం
టిగోపకులలరన్। సేవకులు సంతసింపఁగ। భావ
జరూపస్వరూప భవహర కృష్ణా॥౫౮॥

సుందరమగు గోవులఁ గొని । మందకునీ వేఁగ
గోపమదవతివేడ్క౯ । పొందుగ మజ్జనభోజన । చం
దనకుసుమాది విధులు గలుపుచు కృష్ణా ॥ ౫౯ ॥

ధేనుకవనమున కరిగియు । మానుగ ఖరదైత్యు
డని మొమ సలక హాలముం । బూనిన రాముఁడు నీ
వును । వాని భటులఁ జంపితౌర మఱవక కృష్ణా ॥

గోవులు గోపాలకులును । లావగు కాళిందిజ
లము రంజితమతులై । చావు చనసువులఁ బాసి
న । శ్రీవిలసిల్లంగ బ్రతుకఁ జేసితి కృష్ణా ॥ ౬౧ ॥

కాళియు సంపర్కంబునఁ । గాళిందికి నిర్మల
తయుఁ గలుగదటంచున్ । నీళాధవ కాలాహిని ।
పాలనమున వేఱు నదికిఁ బంపితి కృష్ణా ॥ ౬౨ ॥

ఆరాత్రి దావ దహనము । ఘోరముగాఁ
బైని గవయ గోపజనంబుల్ । పారామవముగ వేఁ
డిన । దారుణముగఁ గారుచిచ్చుఁ ద్రావితి కృష్ణా ॥

పొందుగఁ బ్రలంబదైత్యుని । కందుక క్రీడను
చుఁ జేసి ఘనుఁడగు హాలిచే । నందముగాఁ జం
పించితి । నందకధర యప్రమేయ నయమున
కృష్ణా ॥ ౬౪ ॥

దావానల భయమున తమఁ । గావను గోప
కులు వేఁడఁ గరుణను కన్నుల్ । సోవకుల మూ

సుకొమ్మని। పావకపానము నొనర్చి ప్రబలితికృష్ణా॥

గోపకు లాఁకటిచేఁగడు। తాపముగొని యజ్ఞ
శనమడుగ ధరణీసురులీ। దాపున నున్నా రడు
గుఁడు। పాప హరులు నిడుదురనుచుఁ బంపితి
కృష్ణా॥ ౬౬॥

చని వారలు బ్రాహ్మణులను। గని యద్వచన
ములు దెలుపఁ గలుషముతో తే। దనిరన్నము
తద్వ్రతజయు। విని మీరలు వారి సతుల వేఁ
డఁగఁ గృష్ణా॥ ౬౭॥

పంపిరి యోగిరమున్నై। సొంపారఁగ గోపు
లరిగి సుందరులారా। పెంపుగ నాఁకొని శ్రీహ
రి। పంపెను యాగమునకనిన భక్తిని కృష్ణా॥ ౬౮॥

సురుచిర సంపన్నంబై। కర మొప్పెడి బోజ
నంబు ఘటములనిడి వా। రరిగిరి బంధులు వలద
న। సరగున త్వత్సన్నిధికిని జనగకృష్ణా॥ ౬౯॥

భూసుర కాంతలు దెచ్చిన। భాసురతర భక్ష
ణములు బంధుల పఙ్క్తిన్। వాసిదలిర్ప భుజిం
చితి। దాసులయినవారియందు దయచే కృష్ణా॥

ఇంద్రు సవనంబు చారున। గేఁద్రి మునకు
నాచరింప నిందుఁడలుకన్। పొందగ్రముగ శి
లావృష్టిని। పెందా్రి వడిఁగురియఁ జేసె వినుము

ఁక కృష్ణా॥౭౧॥

గోవర్ధనగిరి యెత్తితి। గోవులు గోపాలస
తులు గోపాలకులున్। బ్రోవఁగ యమునను ముంది
రి। నీవేపరతత్త్వమనిరి నిజముగ కృష్ణా॥౭౨॥

తగనాఁడు నొక్క దినమున। పగలును రాత్రి
యును గురిసె బలువగు రాళ్లం। బిగువెడలి చేత
గాళము। వగనొంది బలారివచ్చి వలనుగ కృష్ణా॥

అపరాధిని నేపమెన్నక। కృపసేయ వేసన్న
టంచుఁ గిల్బిష మెడలన్। తపియింపుచు త్వత్ప
దములు। జపియించెను భక్తివజ్రి చనువుగ కృష్ణా

దీనతను శచీనాథుఁడు నానావిధ నతులొన
ర్చి నయమొప్పంగా। గోనాథునిగా నిన్నును।
మానుగ నభిషిక్తుఁ జేసె మన్ననఁ కృష్ణా॥౭౫॥

నంక్షఁడు హరివాసరమునఁ। బొందుగ ను
పవాసమునను బూత చరిత్రున్। నందక ధరుఁ
బూజించియు। మందమతిన్ నాటిరాత్రి మసల
క కృష్ణా॥౭౬॥

స్నానము రాత్రుసవేళను। మానుగనొనరిం
ప వరుణ మందిరమునకున్। ధీనిధి నందునిఁ గొ
నిచనె। దానవుఁ డోకఁడేగు దెంపదబ్బున కృష్ణా॥

అత్తఱిజనులెల్ల పోకడ। చిత్తంబున గోచరిం

చి చెన్నుగ మీరల్। పొత్తుగ నచటికేనరిగిన। త
త్తరముగఁ బూజచేసి తగవుగ కృష్ణా ॥౭౮॥

నందుని వరుణుఁ డొసంగిన। నందమలరఁది
రిగివచ్చి నలువుగనీవా। నందాదిగోపకులకును।
సుందరముగు బ్రహ్మపురముఁ జూపితికృష్ణా॥ ౭౯

సందాదులు జాతరచని। యందముగా భవు
భవాని నర్చించితగన్। పొందుగనుపహారంబిడి।
యందముగా నిద్రబోవ నలవుగ కృష్ణా॥౮౦॥

ఆఁకొని యురగము నందుని। ధీకొని కరచి
యును మ్రింగదివురఁగనీవా। లోకించి త్రొక్కుచ
టయు ద। ర్వీకరరూపంబువాసి పెంపుగకృష్ణా॥

సుందర విద్యాధరుఁడై। పొందుగ జోహారో
నర్చి పూరిత నుతులా। నందముగ నొనర్చియు
తను। బొందినగతి విన్నవించి పోయెను కృష్ణా॥

పీడితముగ సత్య మొదలుగు। సుదతులు నెన
మండ్రిమఱియు శుభగుణయుతలన్। పదునాఱు
వేలనూర్వుర। ముదితల నుద్వాహమైతి ముద
మునఁ గృష్ణా॥౮౩॥

ప్రద్యుమ్నాదులఁ బలువుర। ఖద్యోతప్రభల
మీరు ఘనులను గనియున్। చోద్యముగా ధార
ణిలో। మిథ్యాసంసారివగుచు మెలఁగితికృష్ణా॥

ముర నరక కంస యవనుల| శిరములు ఖండిం
చి, మించి చెలువు దలిర్పన్| సురుచిరముగ ద్వా
రకలో| నిరతమును వసించినావు నెమ్మది కృష్ణా||

శ్రీమీన కూర్మ పోత్రీ| ధీమహితా నారసిం
హా దివిజారిహరా| వామన రామా రామా|
రామా హరి బౌద్ధ కలికి రఘువర కృష్ణా||౮౬||

కృష్ణా దానవనాశన| కృష్ణా పాపండదహ
న కిల్బిషహరణా| కృష్ణా కంసవిదారణ| కృష్ణా
వసుదేవు ముద్దుకీరమ కృష్ణా||౮౭||

కృష్ణా ముద్దులకృష్ణా| కృష్ణా గోపాల బాల
కృష్ణా కృష్ణా| కృష్ణా మోహనకృష్ణా| కృష్ణాన
వనీతచోర గిరిధరకృష్ణా||౮౮||

కృష్ణా భగవద్భక్తియు| కృష్ణా భాగవత సే
వ కిల్బిష మెడలన్| కృష్ణా దేశికప్రీతియు| కృష్ణా
మ్రొక్కెద నొసంగు కృపతోఁ గృష్ణా||౮౯||

శతకంబను తులసీదళ| మతి ముదమున త్వత్ప
దాబ్జమందున నిడితిన్| హిత వెఱిఁగి చిత్తగించవె|
గతినీవే భక్తవరద ఖలహర కృష్ణా||౯౦||

మది నెను భద్రను దాసిని| సదమలముగు త్వ
చ్చరిత్ర చను విచ్చుటచే| నొదుగుచు సన్నుతి జే
సితి| మదితప్పు సహించి యేలు మాధవ కృష్ణా||

యతి ప్రాసలు గణగణములు। నతిమాత్రం
తెలుఁగ హరి నీ యాదవ కృష్ణున్। నుతియించితి భ
వహారమని। మతిమంతులు తప్పు దిద్ది మన్నించ
రయా ॥౯౨॥

శిలపైఁ గలపము నలదిన। పొలుపుగ మాజాజాల
నాథ ముక్తము దిని నన్। జలమున నరూపము జూ
చిన। యలయిందిర శ్రీకి నైన హానిజనించున్॥

గుడి మోచు ప్రతిమ వలెనే। యొడమాయను
మునిఁగి జనులు యెంత యహంభవమే। వడువున గడు
వుదు మోయని। కడు భరము వహించి యుం
డు ఘనముగఁ గృష్ణా ॥౯౪॥

పలుకులకుఁ దగిన పలుకులు। పలికినఁ దక్షణ మె
పలుకవా గా నపుడున్। బలుకక వెనుకను వగచు
ట। పలుగాకితనంబు మిగుల పందతనంబున్ ॥౯౫॥

శ్రీ సింహగిరి శతకములోని పద్యములు.

STANZAS FROM SRI SIMHAGIRI SATAKAMU.

శ్రీకరంబుగ ధాత్రిఁ జిత్రభూసుందరా-కా
రంబుగైకొని కాంతిదనర। వరశరణ్యాచార్యవ
నితగర్భంబున-సజ్జనులలరఁగ సంభవించి। రా
మానుజాచార్య నామంబుధరియించి-కరుణాల
వాలుఁడుచిరయశుండు। కందాళవంశాబ్ధికలిత
శశాంకుండు-సదమలవిద్యావిశారదుండు॥ పతి
త పావనుఁడని బుధుల్ బ్రస్తుతింపఁ। బ్రోలుపు
డనరారభక్తులఁబ్రోచితివు। సింహగిరిభూష ని
మణలాంచితమనీష। మధురసంభాష హార్యతు
మనుజవేష॥ ౧॥

కలితారిసుతతోష ఖండితాశ్రితదోష-సన
కాదికృతనిజస్తవనఘోష। నతసురవ్రజనుత వి
తతాసురద్వేష- యనిశచందన లేపనాభిలాష।
రచితపాధూన్మైపరంజితవ్రజఘోష- కమలావ
ధూమనఃకమలపూష। విహితార్యశుశ్రూష విల
సద్గుణవిశేష- ఘనహతాసురరాజకదనరోష॥
యాత్మశయనీ భవతోఁ మాలాంగ శేష। య

మిత కారుణ్య పరిపాలి తాంబరీష। సింహగిరి
భూప నిర్మలాంచితమనీష। మధుర సంభాష
హర్యక్షమనుజవేష॥౨॥

లక్ష్మీసతీస్వాంత రాజీవమిహిరకరా- నగరాజ
ధీర వినాశదూర। విమలకోవిద నేత్ర కుముదని
శాకరా- కంధి గంభీర లోకైకవీర। గురుతరా
శ్రితదోష గోత్ర పురందరా- వర శుభాకార
పావన విహార। పరవీర మాతంగ భంజన హరి
వరా- యతి మహోదార వేదార్థ సార॥
భూరిసౌరభ పాటీర సార లేప। రంజిత శరీర
ఘోర శాత్రవ విదార। సింహగిరిభూప నిర్మ
లాంచిత మనీష। మధుర సంభాష హర్యక్ష మ
నుజవేష॥౩॥

సూత్రవతీజాని సుగుణ వ్రజాస్థాని- సేనా
ని నతిభక్తిఁ జెంది కొల్చి। కలిత దాసోల్లాసుఁ
గంసారి సంవాసుఁ- బరమవిద్యాభ్యాసు వ్యా
సుఁ దలచి। యతిగమ్య గుణసాంద్రు నభినవశశి
చంద్రు- శ్రీనివాసబుధేంద్రుఁ జేరి మ్రొక్కి। న
వ్య పల్లవపాణి భవ్య మోహనవాణి- సకలేశ్వ
రునిరాణి సంస్మరించి॥ రసికజనముల మనము
లు రంజిలంగ। సీసశతకంబు చెప్పెద చిత్తగిం

చు। సింహగిరిభూప నిర్మలాంచితమనీష। మ
ధురసంభాష హర్యక్ష మనుజవేష॥ ౪॥

గరుడ విద్యాధర గంధర్వకిన్నర- సాధ్యులు
సిద్ధులు చారణులును। యక్షులు గుహ్యకాధ్య
క్షులు పన్నగుల్- నిఖిలాగమంబులు నిర్జరు
లును। శేషుండు భవుఁడును భాషాధవుండును-
సురలోక విభుఁడు నిర్జర గురుండు। తగు లీలఁ
దావకస్తవము సేయఁగలేరు- దాసికి శక్యమా
ధన్యచరిత॥ నేరము లెన్నక కృపఁజూడు నేర్చుకొ
లది। దురిత మెడలంగ నుతియింతుఁ దోచినట్లు।
సింహగిరిభూప నిర్మలాంచితమనీష। మధుర
సంభాష హర్యక్షమనుజ వేష॥ ౫॥

భక్తి చేనీపదపంకజయుగళంబు- భావించి సే
వించిప్రస్తుతింతు। నని నేరచింపఁబూనిన యట్టి
భవదీయ- కృతికతిసుందరాకృతియు మెఱుఁగు। న
వరసమాధుర్యసువిమలగాంభీర్య- మార్దవంబు
లును నమ్మదము నీను। ఘన వాగ్విజృంభణంబు
నునిమ్ము తపసుండు- భువనంబునఁదమంబు బోర
యకుండఁ॥ జేయువడువుననీకృతి నేరమెడలను।
తప్పులను జెందకుండఁగఁదనరఁ జేయు। సింహగి

రిభూవ నిర్మలాంచితమనీష। మధురసంభావ
హార్యత్వమనుజవేష॥౬॥

తనియఁ బండకయుండ మునుగోసి భక్షణ-
గావించఁగాఁ జవిగల్గకుండు। నుత్తమతరమైన వి
త్తనంబులకును- శత్తువదప్పునసదమలముగ। సు
రుచిర లీలను పరిపక్వమైయున్న- ఫలము ఫలంబి
చ్చుబంధురముగ। బీజముల్ ధాత్రిని బెంపార
హత్తింప- వృక్షంబులైసొంపు వెలయుచుండు-
కార్యసిద్ధిక్రమంబిది ఘనులకైన। కొన్నిరయము
నఁ గావింపఁ దిన్నఁబడవు। సింహగిరిభూవ ని
ర్మలాంచితమనీష। మధురసంభావ హార్యత్వమ
నుజ వేష॥౭॥

చక్కెరపాకంబుమిక్కిలిమృదువైన- జిగిబి
గిపోక శిథిలమౌను। పదునుదప్పకయున్న ప్రివి
మలంబలరార- నుతినొందివెలుఁగొందు నతిరస
ములు। నదియుఁగర్కశమైనఁ బదివేలవిధముల-
కొమరార నేచఁగానె కొదువలుడిగి। యువ్విధం
బుననుండు నేర్పాటుగాపాక- కార్యంబు తద్గతి
క్రమముమీఱ॥ నెఱిఁగివర్తింపసౌఖ్యముల్ నె
ఱవహింతు। తెలియకున్నఁబరిక్రమ దొలఁగఁజ

శమె। సింహగిరిభూషనిమ్నగాలాంచిత మనీష
మధురసంభాష హర్యక్ష మనుజవేష॥౮॥

అగ్నిహోత్రంబింటనంటిన యంతనే- చ
ల్లార్చఁదన్నను సమయబడును। బదులు దీర్చక
యున్న పాయిదామిక్కిలి- విస్తీర్ణమై కోశవి
కలమవును। కన్యకుఁబెండిలికాలంబుదప్పిన- మ
దిమినొందును దానిఁ గదియరెవరు। కావునఁ
గార్యముల్ గావించవలెఁగొన్ని- సత్వరంబ
లరార సముచితముగ॥ బహువిధంబులఁదత్కార్య
భావ మరసి। నిర్వహించఁగ వలయును నేర్పు
కొలది। సింహగిరిభూషనిమ్నగాలాంచిత మనీష।
మధురసంభాష హర్యక్షమనుజవేష॥౯॥

శ్రీరాఘవరామ శతకము.

SRI RAGHAVA RAMA SATAKAMU.

మేరునగధీర వీరా। సారాచారప్రచార సాధువిచారా। పారావార విహారా। రారా నను కరుణఁ బ్రోవ రాఘవరామా॥ ౧ ॥

వైశాఖపుర నివేశా। నాశకపాతక విదళన నరవరమేశా। యీశా క్లేశవినాశా। రా శంకరవినుతనామ రాఘవరామా॥ ౨ ॥

గోపాల బాలలోలా। భూపాలా భక్తపాల బుధజనపాలా। గోపాల కనకచేలా। రాపాతకనాశ యీశ రాఘవరామా॥ ౩ ॥

శ్రీ విష్వక్సేనుల మది। సేవించెద మత్కృతిత్వ సిద్ధికి భక్తిన్। శ్రీ వనితామణిఁ దలచెద। రావే నను కరుణఁ బ్రోవ రాఘవరామా॥ ౪ ॥

నామదిఁ బారాశర్యుని। నేమంబున సన్నుతించి నిర్మలముగ నీ। నామామృతంబు గోరెద। రామా సుగుణాభిరామ రాఘవరామా॥ ౫

చారుతరంబుగ కలితన। వారితముగ నాదు కవిత వర్ధిలవినయం। బారనుతియింతు బుధులను। రారా ద్రవిజారిభీమ రాఘవరామా॥ ౬ ॥

నీకుఁదగు నుతిఁజేయఁ జాలరు। నాకులు యక్షు
లును సిద్ధనాథులు సురగుల్। నాకు నినుబొగ
డఁ దరమే। కా కమలా కలిత శ్యామ రాఘవ
రామా॥ ౭॥

ధరణీశయ నీకుఁ దగుగతి। ఫణిపతియు బృ
హస్పతియును భాషాపతియుం। బ్రణుతింపఁజా
లరెన్నఁగ। రణధీరానాకువశమె రాఘవరామా॥

గంగను గడిగినఁ బంకము। రంగమరఁగఁదొ
లఁగుపగిది రఘువరనిన్నున్। పొంగుచు నుతిచేయు
నరించెద। రంగా దుష్కృతముఁదొలఁగు రాఘ
వ రామా॥౯॥

నానుడుల నెరసులున్నను। నీనుతి పావనతఁ
గూర్చు నిర్జరనదిలో। స్నానమును కల్మషమణఁ
చదె। నానావిధ భక్తవరద నరవరరామా॥౧౦

మతిహీనుఁడు త్వత్కథయని। హితమందక
తప్పులెన్న నేమికొదువయా। నతిఘనముగ బు
ధులెంచరె। ప్రతినత జన రత్న ధామ రాఘవ
రామా॥౧౧॥

పతితజనపావనుఁడవీ। పతిదురితంబును హరిం
చి త్వద్దాస్యంబున్। సతతముఁ గృపదనర శత
కృతివినుతా యొసఁగు వరద రాఘవరామా॥

మతిలో దివమును రాత్రియు। నుతియింపఁ
గఁ గరుణ సేయ నూర్జితగతిశ్రీ। పతినీపదములఁ
బట్టితి। వ్రతముగ నవకములదామ రాఘవరామా॥

కోరికలు గోరఁ జేసియు। సారెకునొప్పించఁ
దగునె సదయుఁడవనినన్। జేరితి నను రక్షింప
వే। ధారాధర నీలదేహ దశరథరామా॥౧౪॥

ఘోరములగు పాతకములు। నేరుపుతోఁ జే
సినాను నేరము లెన్నన్। పారము పట్టఁగఁ జాల
ను। సారసదళనేత్ర సకలజననుత రామా॥౧౫

మోసము దోసము దొలఁగఁగ। వాసిగ సం
తాపభరము వదలించు కృపన్। దాసిని కరుణ
కుఁ దగుదును। భాసుర సుగుణాభిరామ భవహ
ర రామా॥౧౬॥

అంతంబున యమకింకరు। లెంతయు భయ
మొదవఁ బట్టి యీడ్చెదరని నీ। చెంతకుఁ జేరి
తిఁ బ్రోవు డు। రంతము నా దురిత మెన్న రా
ఘువ రామా॥౧౭॥

కన్నడఁ జేసిన కతనఁబ్రి। సన్నుల గతిఁ గాన
లేక బడలితి కడునా। పన్నుల నెందఱిఁ బ్రోచి
తి। కన్నన రక్షోవిరామ రాఘవరామా॥౧౮

అల హార్య బ్రిహ్మేంద్రాదుల। నెలవులపైఁ

గాంచు లేదు నెమ్మదిలోనన్। వలనొప్పఁగ నిను
నమ్మితి। లలితంబుగనన్ను బ్రోవు రాఘవరామా॥

తావక పదవనజంబులు। భావంబున గుదురు
కొలిపి పరిపరిగతులన్। సేవింతు వరము నీయ
వె। సేవకజన దురితహరణ సీతారామా॥౭౦॥

చిల్లరదైవంబుల మును। తెల్లంబుగఁ గొలిచి
ముక్తి తెఱవెఱుఁగని నా। కల్లలును బూటకంబు
లు। పల్లదములు బాపియేలు రాఘవరామా॥

భవదీయ దాసజనులకుఁ। బ్రవిమలముగదా
సులైన భక్తుల నెల్లన్। సవినయముగఁ బూజిం
చెద। రవివంశ పయోధిసోమ రాఘవరామా॥

పలినవారలు విన్నప। మాలించక యున్న మా
కు నన్యులుగలరే। పాలించు భక్తవరదా। లా
లితవర రంగధామ రాఘవరామా॥౭౩॥

బంధులు భ్రాతలటంచును। నందంబుగ సుతు
లటంచు నాప్తులటంచుం। గొందలమగు సంసా
రా। క్రిందన మెడఁబాపు కరుణ రాఘవరామా॥

దేవేంద్ర పదవియందును। భావంబునవాం
ఛ లేదు పాతకమెడలన్। తావక దాస్యమె కో
రెద। రావణసంహారవీర రాఘవరామా॥౭౪॥

దైవము తల్లియుఁ దండ్రియు। భావింపఁగనో

దరులును బంధులు మిత్రుల్ । నీవనితలచెద ని
రతము। శ్రీవిలసిత కనక చేల సీతారామా ॥ ౨౬

పాపము పుణ్యమునీవని। మోపితి నీయందు
భరము ముదమలరఁగనే। నోపను జన్మాదులకిఁక।
శ్రీపరమపదేశ యీశ సీతారామా ॥ ౨౭ ॥

గర్భనరకమున కోడెద। దుర్భావముతోలఁ
గఁ ద్రోడరు దుర్దశలెడలన్। నిర్భరముగ దశ
రథ రుచి। రార్భక నను బ్రోవు కరుణ రాఘ
వ రామా ॥ ౨౮ ॥

వ్యాకులతరమగు సంసృతి। రాకలపోకలకునో
పరక్షింపఁదగున్। నీకారుణ్యమె కోరితి। శ్రీకా
మఫలప్రదాత సీతారామా ॥ ౨౯ ॥

పాపాత్ములఁ గృపఁగాచిన। భూపాలాయశ
ముగలుగుఁ బుణ్యాత్ములన్। గాపాడ నేమిగలు
గును। శ్రీపార్థివపూర్ణసోమ సీతారామా ॥

సంసారజలధిఁ గడపవె। కంసాంతక నీదుచ
రణకల్పమునశోక। ధ్వంస ముగఁ సకలపాప। భ్రం
శముగావింప వయ్య రాఘవరామా ॥ ౩౧ ॥

నీకంటెఁ సదయులెవ్వరు। నాకంటెను పతితు
లెవరు నాథ యనాథన్। ప్రాకటముగ ననుఁ
బ్రోవుము। శ్రీకలితయశోవిశాల సీతారామా॥

నీకుసరివచ్చుదైవము। నాకలలోనైన లేఁడు
నమ్మితినెమ్మిన్। నీకెంత నన్నుగాచుట। శ్రీకరరా
జీవనేత్ర సీతారామా॥ ౩౩॥

పరవాసుదేవ కేశవ। కరివరదా కామజనక
కమలారమణా। గిరిధర మురహర హరిని। ర్భ
రముగనను కరుణఁబ్రోవు రాఘవరామా॥ ౩౪॥

నావంటిదీనజనముల। సేవకులనుగాఁగ ది
ద్దిచింతలుదీరన్। యీవే తావకదాస్యము। నీవే
నావిహితగతివి నిజముగ రామా॥ ౩౫॥

కరుణాసాగరుఁడందురు। కరుణనెచట దాచి
నావుకరుగవుగా నా। దురిత భరముఁ బాపవుదు।
ర్భరభవమణఁగించి ప్రోవు రాఘవరామా॥

నావంటిపుణ్యహీనుల। నీవేరక్షింపవలయునీ
కన్ననొరుల్। గావసమర్థులుగలరే। రావణదు
ర్మదవిరామ రాఘవరామా॥ ౩౭॥

చింతింపరాని పాపము। కొంతైనను నీదుక
రుణకొనసాగినబో। సంతయురజమాసంసృతి।
భ్రాంతినిదొలఁగించు వరద రాఘవరామా॥

నేననఁగనెంతదానను। నా నేరంబనఁగ నెంత
నాధ యనాధన్। నీనెనరున కేఁదగుదును। శ్రీనా
గసుఖోపశయన సీతారామా॥ ౩౯॥

పాపముఁ జేసితినంటిని। తాపులకేనోర్వనంటి
రహిమీరఁగృపన్। చేపట్టి యేలుమంటిని। శ్రీప
రమనతాబ్ధిసోమ సీతారామా॥౪౦॥

నీవేనాగతియంటిని। నీవేననుగావుమంటి నీ
కంటెనొరున్। భావమునఁదలఁపనంటిని। శ్రీవ
నచరపద్మమిత్ర సీతారామా॥౪౧॥

యమునికిజడిసెదనంటిని। యమలోకముఁ
జూడనోపననియంటినినా। భ్రమలెల్లఁబాపుమం
టిని। క్రమమొప్పఁగనేలుమంటి రాఘవరామా॥

దీక్షవహించితిదీనులఁ। బాక్షికతం బోప్రవ
నీవు పామరురాలన్। నాక్షేమమరయకున్నను।
తక్షమజేయెవ్వరుగలరు రాఘవరామా॥౪౩॥

నామననిచిత్తగించవె। వేమారునువిన్నవింప
వేణఁగుగ నుండున్। నామదినీపైనుంచఁగ। రా
మాబ్రతిమాలుకుందు రాఘవరామా॥౪౪॥

కలుములు శాశ్వతమానే। పలుబాములనొం
దఁజాలఁబ్రస్తుతిచేతున్। చలమునకుఁ దగుదునే
శ్రీలలనేశా దురితనాశ రాఘవరామా॥౪౫॥

నేరుపుమదిలోనెఱుఁగక। కోరుటయేకానిని
న్నుగోరఁగనేలా। కారుణ్యపయోరాశివి। రా
రాకోరెదనుచూడ రాఘవరామా॥౪౬॥

రామారామా యనుచును। వేమారును బిలి
చిపిలిచి వేసారితి నీ। నామమునఁ బిలువఁబలు
కవు। రామా దయరాదె నీకు రాఘవరామా॥

కలియుగమందలి మనుజులఁ। గలియఁగ రాద
నుచు రావో కరుణయె లేవో। యలుకో పలుకేప
లుకవు। లలితసకలమునివినోద రాఘవరామా॥

పలుకవు పలుమఱుఁ బిలిచిన। నలుకకు నే నెంత
దాననలభక్తులలోఁ। గలిపినను ముక్తి యనిమోడి।
లలనామణిఁ గూర్పు కరుణ రాఘవరామా॥౪౯॥

తల్లియుఁ దండ్రియు నేటికి। యిల్లును బంధులు
నుసుతులు హితవరులేలా। కొల్లలుగ ధాన్యమొసఁ
గవె। ప్రల్లదములు వేయు నేల రాఘవరామా॥

తాపకపదవనజంబులు। భావంబున సంఘ
టించి ప్రస్తుతి సేయన్। కావవె దూర్వాసునిము
ను। శ్రీవిలసిత దేవ భామ సీతారామా॥౫౧॥

కరిమకరితోడఁ బోరుచు। గరువంబునఁ గొ
న్నియేండ్లు గడువఁగ నలసటన్। వెరవుగని నుదలఁచి
నదు। ర్భరదుఃఖముఁ బాపితీవు రాఘవరామా॥

ముక్కనయటుకులు పిడికెడు। మక్కువదన
రారనొసఁగ మాముఁగఁగొని పెం। పెక్కఁగ ను
చేలునకిచ్చితి। గ్రక్కునసంపదయు ముక్తి రా

ఘవ రామా॥౫౩॥

నారాయణుఁడను పుత్త్రుని। సారము చెడియ
మునిపురికిఁ జనియెడు వేళన్। చీరినఁ గాచితజామి
భు, శ్రీరాజితకీర్తిధామ సీతారామా॥౫౪॥

నీపాదరజము సోకినఁ। బాపము చెడి ము
న్నహల్యభామా మణియై। ప్రాపున గౌతముఁ
బొందదె। శ్రీపరమపవిత్రగాత్ర సీతారామా॥

కౌరవులు వలువలొలువఁగ। గారవమున ద్రు
పదరాజకన్యక వేఁడన్। చారుతర పటములొ
సఁగవె, శ్రీరాజిత భూషణాంగ సీతారామా॥

పగవానితమ్ముఁడనుచును। పగయెంతయు లే
క కరుణ భాసిల లీలన్। దెగక విభీషణు మున్న।
ఖగవాహన కాచితీవు రాఘవరామా॥౫౬॥

అసురులు సుధఁగోరి నిను గని। కసిదోలఁగిసు
ధాఘటంబు కరమున నిడ నీ। వసమాన సుధను
సురలకు। రసికత దనరంగ నీవె రాఘవరామా॥

సుందరముగ దశరథవర। నందనుఁ డనసంభ
వించినట్టి సౌలంగ్య। పొందుగ ననుజులఁ గలసి పు
రందరనుత వెలసితీవు రాఘవరామా॥౫౯॥

వాటముగాను సుబాహుని। తాటకను వధిం
చి గాధితనయుఁడు పొగడఁగ। మేటిగ జన్నముగా

చితి। రాట దోలఁగి మునులు చెలఁగ రాఘవ
రామా॥౭౦॥

పూతనను బొలియించెడి। ఘాతుక మొదవం
గఁజాలు గరళము నొసఁగన్। చైతన్యము డిపికా
చితి। శ్రీతామరసాక్ష వరద సీతారామా॥

శకటంబై యొక దనుజుఁడు। వికటంబుగఁ బైని
బడిన వేళ్ళాలకొఱకై। నికటమున దనరఁగ పదమునఁ
బ్రకటంబుగఁ గూల్చితీవె రాఘవరామా॥౭౨॥

వేలుపుల వగలు మాన్పఁగ। గాలైనుడి గొనె
డు దైత్యగర్వంబెల్లం। దూలమెడఁబిసికి చంపవె।
లాలిత భవపాశనాశ రాఘవరామా॥౭౩॥

నేరుపు దనరఁగ మెల్లన। కోరికని నుబట్టి రో
ట గోపికగట్టన్। గారవముగఁ గైకొనవే। శ్రీరా
జిత కీర్తిధామ సీతారామా॥౭౪॥

అసమానంబుగఁ గంసుని। కసిదనరిన దనుజ
తతిని ఖండించి వెసఁగ। పసమీఱఁగ నిర్జరుల
ను। రసికాగ్రణి మనిచినావు రాఘవరామా॥

మచ్ఛమవై సోమకుము। నచ్చంబుగ ద్రుం
చివైచి యమరగణంబుల్। మెచ్చం దెచ్చితి శ్రు
తులను। లచ్చిగలిగి సురలు వెలయ రాఘవరామా॥

మందర మంబుధిఁగ్రుంగిన। నందుకు సుర

లెల్లవెలవ నయ్యద్రికినీ। వండనుగఁ గూర్మమ
గుచు వు। రందకను తకుదురుగా వెరాఘవ రామా॥
 దానవుఁడు భూమిగొనిచనఁ। బూనినపగమీ
ర లోకపుంజము గలఁగన్। వానిని కిటివై ద్రుం
చితి। శ్రీనారదవినుతనామ సీతా రామా॥ ౬౮॥
 పాపపు హిరణ్యకశిపుఁడు। కోపముగొని ప
ట్టిఁ జట్టికొని దండింపన్। రూపణఁచితి నరహ
రివై। పాపుగఁ బ్రహ్లాదుఁ బ్రోవ రాఘవ
రామా॥ ౬౯ ॥
 ఖేదము సురలకుఁ దీరత్రి। పాదావని వేఁ
డి బలిని ఫణిలోకమునన్। బాదుకొనసిడిన వా
మన। శ్రీదశరథ రాజ పుత్రి సీతా రామా॥ ౭౦॥
 శ్రీపరశురాముఁడనఁగను। భూపతులను సం
హారించి భువి కశ్యపునిన్। బ్రాపింపఁజేసి తఖ
లను। పాపగుచు సురారిభీమ రాఘవ రామా॥
 దశరథ రాముఁడే వగుచును। దశకంధరుధ
రణిఁగూల్చి ధరణిజ సీతన్। దశదళు కొత్తఁగఁ
దెచ్చితి। రసికజనుల్ సంతసింప రాఘవ రామా॥
 ఖలుల హరించు తలంపునఁ బలరామాభిఖ్యఁ
దనరి పార్థివులలరన్। చలముగ దనుజులఁ ఖలు
వుర। లలితంబుగఁ దుంచితీవు రాఘవ రామా॥

బుద్ధతను వెత్తి దైత్యుల। నిద్ధరఁబడఁద్రుంచి
వైచి హితవలరారన్। సిద్ధముగ మునుల దివి
జుల। రద్దుదోలఁగఁబ్రోచితీవు రాఘవరామా॥

కలికివయి కలియుగంబున। వలనొప్పఁగదా
నవులను వధియించి వెసన్। గలితముగ యశము
నొందవే। లలిత రమా హృదయలోల రాఘవ
రామా॥ ౭౫॥

శ్రీమత్స్య కూర్మ నాథా। శ్రీమద్వరహావ
తార శ్రీనరసింహా। వామనరామా రామా। రా
మా శ్రీబౌద్ధ కలికి రాఘవరామా॥ ౭౬॥

కరుణా పయోధి వంచును। కరిఁగాఁచితివం
చు మిగుల ఘనుఁడవటంచున్। వెరవున నిను జే
రితి దు। ర్భర భవ బంధములఁ బాపు రాఘవ
రామా॥ ౭౭॥

నీ దాస్యంబొన గూరిచి। సాదరముగఁ జేరఁ
దీసి సంపదలను నా। కాదరణఁ గలుగఁ జేయఁగ।
రాదా రణరంగభీమ రాఘవరామా॥ ౭౮॥

భాగవతజనుల సేవకు। రాగము పుట్టించు
మెపుడు రాజితలీలన్। భోగములు గోరఁ జేయ
క।శ్రీగజవరవినుత హేరామ సీతారామా॥ ౭౯॥

రామానుజ దేశికులకు। నేమంబున భక్తిన

ఫణిశయను నెవ్విధంబునఁ। బ్రణుతింప వినధ
వధయంబు వాయు నటంచున్। వినుతించితి స
త్కవి జన। మణులారా ప్రాజ్ఞులార మాటికి
మిమ్మున్॥౯౫॥

చారు కవీంద్రుల వినయం। బారఁగఁ బ్రార్థ
న మొనర్తుఁ బహువిధములఁ నీ। శ్రీరామ శతక
మందున। తీరుగ వెరసులు హరింపదిద్దుఁడి కరుణన్॥

ఓరిమి లేని భార్యయును కోమల మించుక
లేని మాటయున్। సారము లేని వంటకము స
మ్మతి లేని సహోదరుండు నా। చాగము లేని
సద్వ్రతము సౌఖ్య మొనర్పఁగ లేని పుత్రుఁడున్।
ధారణిలో వృథా యభవ ధర్మ విదారణ ధ
ర్మరక్షకా॥౯౬॥

హితవరి గాని భృత్యుఁడును నిష్ఠము దప్పి
నవాని బ్రాపు స। త్కృతులకము లేని మానసము
కోరిన దీయఁగ లేని హస్తమున్। చతురత లేని
హాస్యము [illegible]ంతతి నొందఁగ లేని జన్మమున్। స
తతము నిరర్థకంబగుసుమా గరుడధ్వజ దైత్యనాశనా॥

10879